ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

★★★★★

గురువారము, 7 సెప్టెంబర్, 2000
వాల్యూం -VII నంబరు -2
శకసంవత్సరము - 1922, భాద్రం - 16

THURSDAY, THE 7th SEPTEMBER, 2000
VOL -VII, NO. - 2
16 - BHADRA, 1922 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి  బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి  వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి  ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( మూడవ సమావేశము ః ఇరవయ్యవ రోజు )
గురువారము, 7 సెప్టెంబర్, 2000
సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

<u>**విషయ సూచిక**</u>


1. సభాకార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు

3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు–వ్రాతపూర్వక సమాధానములు

4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. 2000-2001 సం. నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)
గ్రాంట్లకొరకు అభ్యర్థన

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు:

   1. గుంటూరు మరియు ప్రకాశం జిల్లాలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుచు విషయమై నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికపై ప్రభుత్వం తీసుకున్న చర్య గురించి
   2. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ గురించి

★★★

## సభాకార్యక్రమము

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ):- మేడమ్ స్పీకర్, తరతరాల నుంచి వెనుకబడిన ప్రాంతం మాది. గత 9వ, 10వ శాసనసభల్లో కూడా అనేక సందర్భాలలో వాగ్దానా లిచ్చారు. ఇంతవరకూ న్యాయం జరగలేదు. వేరే ఆప్షను లేక అడ్జర్నుమెంటు మోషనుతో మీ ముందుకొచ్చాం . Kindly admit our adjournment motion.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- కనీసం ఇప్పుడైనా అడ్జర్నుమెంటు మోషను అడ్మిట్ చేయండి.

MADAM SPEAKER: First Adjournment Motion given notice of by Sri D. Srinivas and others regarding continuous and deliberate negligence of backward areas with special reference to Telangana, second adjournment motion given notice of by Sri Asaduddin Owaisi and others regarding continuous and deliberate negligence of Telangana region resulting in its backwardness and third adjournment motion given notice of by Sri N. Narsimhaiah and others not taking immediate steps by

the Government for the development of backward areas in the state, have been disallowed. You all please come in another form, I will definitely allow you.

SRI T. JEEVAN REDDY(Jagityal): At least in the last IX and X Assembly Sessions, we were allowed to speak on the matter.

SRI K.R.SURESH REDDY: The issue warrants admission of motion.

SRI P.GOVARDHAN REDDY(Munugode) : If you admit it under Rule 304, there will not be a complete discussion. We want full discussion.

MADAM SPEAKER: Please come in another form.

శ్రీ టి. జీవన్‌రెడ్డి ః– ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేస్తోందో అందరికీ తెలియాలి.

శ్రీ ఎన్. నరసింహయ్య(నక్రెకల్) ః–బాగా వెనుకబడిన ప్రాంతాలు తెలంగాణా, రాయలసీమ. మీరు వేసే భారం అందరూ మోస్తున్నారు.

MADAM SPEAKER: If you come in another form, I will definitely allow you.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి ః– ఒక సజెషన్ మేడమ్.

SRI ASADUDDIN OWAISI: It is very important issue Madam.

SRI T. JEEVAN REDDY: You please verify the records of IX and X Assembly sessions, wherein we were allowed to speak.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట)ః– మేడమ్ స్పీకర్. దీని విషయంలో ఏ టైములో ఎలవ్ చేస్తారో చెప్పండి. డిస్‌కస్ చేయాలనే అభిప్రాయం అందరికీ ఉంది.

( శ్రీ ఇ. దయాకరరావు నుంచి అంతరాయం )

శ్రీ డి. నాగేందర్ ః– నీకు తెలంగాణా అక్కర్లేదా? సిగ్గులేదు.

MADAM SPEAKER: If you come in another form, తప్పకుండా ఎలవ్ చేస్తాను.

SRI T. JEEVAN REDDY: Please allow discussion.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి ః– వాయిదా తీర్మానం ఎలవ్ చేస్తే ఈ సభకు గౌరవం, లేకపోతే అపవాదు వస్తుంది.

మేడమ్ స్పీకర్ ః– ఇప్పుడు సమయం 8.35 అయింది. క్వశ్చనవరులోకి వెడదాం . I request you to please cooperate with the Chair in conducting the business of the House.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః– మేడమ్ స్పీకర్, బ్యాక్‌వర్డ్ ఏరియాస్ గురించి ప్రత్యక్షంగా ప్రభుత్వం డిస్‌కషన్ కొరకు ముందుకు వస్తే బాగుంటుంది. దాని వల్ల అడ్వాంటేజ్ ఉంటుంది. అందరినీ సంతృప్తి పరచినట్లవుతుంది.

శ్రీ డి. నాగేందర్ ః– వాయిదా వేస్తూ వేస్తూ టైమంతా గడచిపోతోంది.

MADAM SPEAKER: No, I am sorry, I will not allow anybody.

శ్రీ ఎమ్. నరసింహులు ః– ఇప్పుడే గుర్తుకొచ్చిందా తెలంగాణా గురించి?

మేడమ్ స్పీకర్ ః– దయచేసి కూర్చోండి.

(గౌ.సభ్యులు డా. పి. శంకరరావు, పి. గోవర్ధనరెడ్డి, కె. వెంకటరెడ్డి, ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి, వనమా వెంకటేశ్వరరావు, ఎస్. పాపారావు, ఎ. విఠల్‌రెడ్డి, ఎస్.రాజయ్య పోడియం వద్దకు వెళ్లారు.)

(అంతరాయం)

రేపు 304 క్రింద గాని, తర్వాత డిస్‌కషన్ గాని ఎలవ్ చేస్తాను. రెగ్యులర్ ఎజెండా జరగాలి. వినండి.

ఉ.8.40

వినండి . వినకపోతే ఎట్లా ? మీరు నేను చెప్పిది వినాలి .

**డా . పి . శంకర రావు** ః దయచేసి అర్థం చేసుకోండి మేడమ్ .

**మేడమ్ స్పీకర్:** మీరు చెప్పినదానిని డిసెలౌ చేస్తున్నాను . మీరంతా పోడియం వద్దకు రావడం ఈ విధంగా చేయడంబాగోలేదు, మీరు చెప్పేది చెబుతారు గానీ నేను చెప్పేది వినిపించుకోరు . ఇదేనా పరిస్థితి ? నేను చెప్పేది మీరు ఎక్కడ వింటున్నారు ? నేను ఎలౌ చేయనండీ .

**శ్రీ ఆర్ . వెంకటరెడ్డి (సుజాతానగర్)** ః అక్కడ సరైన రోడ్లు లేవు, ఇరిగేషన్ అవకాశాలు లేవు . మా ప్రాంతానికి చాలా అన్యాయం జరుగుతోంది మేడమ్ . దీనిమీద చర్చ జరగాలి .

**శ్రీ పి గోవర్ధన రెడ్డి** ః డిస్కషన్‌కు ఎలౌ చేయండి మేడమ్

**డా . పి . శంకరరావు(షాద్‌నగర్)** ః మా తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేయండి . మా ప్రాంతానికి న్యాయం జరగాలి మేము ఏ ప్రాంతానికి వ్యతిరేకం కాదు మా ప్రాంతాన్ని అభి వృద్ధి చేయాలని కోరుకొంటున్నాము .

**మేడమ్ స్పీకర్:** ఇది మీకు అలావాటు ఐపోయింది ఎవరిని మాట్లాడనివ్వరు పోడియం దగ్గరకు రావడం, గొడవచేయడం, మేము చెప్పేది వింటే కదా .

**శ్రీ ఆర్ వెంకట రెడ్డి** ః మా ప్రాంత సమస్యల గురించి మాట్లాడడానికి మీరు ఎలా చేయాలి మేడమ్

**శ్రీ పి. గోవర్థన రెడ్డి** ః ఎలా చేయండి మేడమ్, ప్రజలను రోడ్డు మీదకు రాకుండా చూడండి .

**మేడమ్ స్పీకర్:** వాయిదా తీర్మానం ఎలా చేయను . 304 క్రింద ఎలా చేస్తాను, వినండి ముందు, మీరు మీస్థానాలకు వెళ్లి కూర్చోండి .

**డా . పి . శంకర రావు** ః ప్రభుత్వానికి మీద్వారా చెప్పకపోతే ఎవరిద్వారా చెప్పాలి ? దయచేసి 4 గంటలయినా మాకు చర్చకు అవకాశం ఇవ్వండి .

**మేడమ్ స్పీకర్:** మీరు ఇక్కడ వుంటే ఎలా చెప్పాలి . ఇది పద్ధతి కాదు ఏమి చెబుతున్నా కూడా వినకపోతే ఎట్లా ? ఈ రోజు ఎలా చేయను . ఈ రోజు ఎజెండా తీసుకోవాలి మీకు కావాలంటే 304 ద్వారా ఎలా చేస్తాను .

**శ్రీ పి . గోవర్థన రెడ్డి** ః వన్ డే డిస్కషన్ కావాలి మేడమ్ .

**మేడమ్ స్పీకర్:** ఏమిటండీ, మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు క్వశ్చన్ అవర్‌ను కూ డా నడవనివ్వకుండా సభ్యులు ఈ విధంగా చేస్తుంటే నేను టైం ఎలా ఫిక్స్ చేయగలను ? మీరు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి, ఇప్పటికి 20 నిముషాలు ఐపోయింది . కావాలంటే 304 క్రింద డిస్కషన్‌కు ఎలా చే స్తాను . టైం, డేటు ఫిక్స్ చేస్తాను . మీరు వెళ్లి కూర్చోండి .

ఉ.8.50

( కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

మీరు ఇక్కడకు రావడం చాలా పొరపాటు. మీకు టైమ్ అండ్ డేట్ ఫిక్స్ చేసి చెబుతాను.

(తిరిగి అంతరాయం)

నేను చెబుతున్నాను కదా. మీరు మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. ఇదేనా పద్ధతి?

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు.)

శ్రీ టి.జీవన్ రెడ్డి : ఇదే పద్ధతి. ఏమి చేయాలో చెప్పండి. మేము పోడియం దగ్గరకు ఎందుకు వస్తాము?

మేడమ్ స్పీకర్ : మీకు టైమ్ ఇస్తానని చెప్పాను, డేట్ ఇస్తానని కూడా చెప్పాను. అయినా మీరు పోడియం వద్దకు వస్తే ఎట్లా? నేను చెప్పేది మీరు వింటే ఈ సమస్యే వుండదు.

శ్రీ టి.జీవన్ రెడ్డి : మీరు ముందే ఈ మాట చెబితే మేము అసలు పోడియం దగ్గరకు వచ్చే వాళ్లమే కాదు.

మేడమ్ స్పీకర్ : మీకు కావాలంటే 304 క్రింద ఇస్తాను, లేకపోతే మీకు డిస్కషన్‌కు టైమ్, డేట్ ఫిక్స్ చేసి, ఇన్‌ఫాం చేస్తాను.

DR.Y.S.RAJASEKHARA REDDY: This is a very important problem. కాబట్టి ఒక ఫుల్ డే డిస్కషన్‌కు అలౌ చేస్తే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్ : నేను ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడతాను.

డా. ఎం .వి.మైసూరా రెడ్డి (కమలాపురం) : రాయలసీమ గురించి కూడా పెట్టండి.

మేడమ్ స్పీకర్ : మీ ఫ్లోర్ లీడర్స్ వస్తారు కాబట్టి వారిని పిలిచి మాట్లాడతాను. నేను చెప్పడానికి సభ్యులు అవకాశం ఇస్తే కదా. పోడియం వద్దకు వచ్చి మాట్లాడుతున్నారు.

శ్రీ టి.జీవన్ రెడ్డి : మేము పోడియం వద్దకు ఎప్పుడు వచ్చామో చెప్పండి. మీరు డిజ్- అలౌ చేసిన తరువాత వచ్చాము. మేము ప్రత్యేకంగా తెలంగాణా గురించి ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

ప్రశ్న నెం . 111 (830)

విశ్వవిద్యాలయాలలో పరిశోధన కొరకు నిధులు

**సర్వశ్రీ డా. ఎం .పెదరత్తయ్య(ప్రత్తిపాడు), డి.నరేంద్ర కుమార్(పొన్నూరు), ఎం .అనంతవర్మ(బాపట్ల), పి.పుల్లారావు(చిలకలూరిపేట), వై.వి.ఆంజనేయులు(సత్తెనపల్లి):** గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) విశ్వవిద్యాలయాలలో పరిశోధన చేయడానికి నిధులను పొందడంలో అనుసరిస్తున్న కార్య విధానమేమిటి?

(బి) ఈ విశ్వవిద్యాలయాలు పరిశోధనల ద్వారా ఏవైనా గణనీయమైన ఫలితాలను సాధించాయా?

(సి) అయితే, వాటిలో ముఖ్యమైనవి ఏవి?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ కరణం రామచంద్ర రావు)

(ఎ) పరిశోధనా సదుపాయాలు వున్నట్టి విశ్వవిద్యాలయాలు, కళాశాలలలోని పిహెచ్.డి డిగ్రీ వున్న శాశ్వత ధ్యాపకులు, నిర్దిష్ట సబ్జక్టులలో ముమ్మరంగానూ, క్షుణ్ణంగానూ అధ్యయనాన్ని చేపట్టడానికి వీలుగా వారికి పెద్ద తరహా, చిన్న తరహా పరిశోధనా ప్రాజక్టుల కోసం యు.జి.సి. ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నది. పిహెచ్.డి. డిగ్రీ కలిగి వున్న శాశ్వత అధ్యాపకులు, విశ్వవిద్యాలయాల ద్వారా విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘానికి నిర్ణీత నమూనాలో పరిశోధనా ప్రాజక్టును సమర్పిస్తారు. దీనికి అదనంగా విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం పరిశోధనా కార్యాల నిమిత్తం, విశ్వవిద్యాలయాలలోని మౌలిక సదుపాయాలను పటిష్ట పరిచేందుకు ఆర్థిక మద్దతు కార్యక్రమాన్ని కూడా వర్తింపజేస్తున్నది.

(బి) అవునండి

(సి) అవునండి. వాటిలో ముఖ్యమైనవి ఈ క్రింది విధంగా వున్నాయి.

1. బలహీన కులాల వారికి తక్కువ ఖర్చుతో కూడిన గృహ టెక్నాలజీ.
2. శ్రీహరికోటలోని ఎస్.హెచ్.ఎ.ఆర్. కేంద్రం నుండి ఎ.ఎస్.ఎల్.వి మరియు పి.ఎస్.ఎల్వి.రాకెట్ లాంచర్ల కొరకు సమకూర్చిన మెటలర్జికల్ పారామీటర్లు అంటే విండ్, విండ్‌షేర్ మొదలైనవి.
3. పటాన్ చెరువు ప్రాంతంలో భూగర్భ జల నాణ్యతతో పరిసరాల ప్రభావ మదింపుపై డా. బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నిర్వహించిన పరిశోధనను కేంద్ర ప్రభుత్వం శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ ప్రశంసించింది. దీని నమూనాను ఇతర ప్రాంతాలలో కూడా ప్రతిబింబింపజేయడం జరిగింది.

డా. ఎం .పెద రత్తయ్య : అధ్యక్షా, గత సంవత్సరం ఏ విశ్వవిద్యాలయానికి ఏ ఏ సంస్థల నుంచి ఎంతెంత గ్రాంట్స్ పరిశోధన నిమిత్తం వచ్చాయి? తరువాత ఈ ప్రొఫెసర్లను నియమించడంలో కేవలం సీనియారిటీ తీసుకుంటారా లేకపోతే ఎకడమిక్ కెరీర్ కూడా కౌంట్ లోకి తీసుకుంటారా? తరువాత, చెప్పుకోదగ్గ రీసెర్చ్ చేసిన మన రాష్ట్రంలో వుండే విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్స్ పేర్లు ఏమైనా చెబుతారా?

శ్రీ కరణం రామచంద్ర రావు : అధ్యక్షా, రాష్ట్రంలోని 7 యూనివర్సిటీలలో 256 ప్రాజక్ట్‌లు యు.జి.సి.కి పంపిస్తే, 153 క్లియర్ అయ్యాయి. దానికి గాను రు.6.2 కోట్ల గ్రాంట్లు మనకు వచ్చాయి. దీంట్లో షార్ట్ టెరమ్, లాంగ్ టెరమ్ అని రెండు రకాల ప్రాజక్టులు వున్నాయి. ఆంధ్ర యూనివర్సిటీలో 71 ప్రాజక్టులు సమర్పిస్తే, 38 క్లియర్ అయ్యాయి. నాగార్జున విశ్వవిద్యాలయంలో 7 ప్రాజక్టులు సమర్పిస్తే, 1 క్లియర్ అయింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 62 ప్రాజక్టులు సమర్పిస్తే, 36 క్లియర్ అయ్యాయి. ఈ విధంగా అన్ని యూనివర్సిటీలకు కలిపి మొత్తం 6.2 కోట్లు వచ్చింది.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అగ్రికల్చర్ యూనివర్సిటీ గురించి కూడా చెప్పండి

శ్రీ కరణం రామచంద్ర రావు ః అగ్రికల్చర్ యూనివర్సిటీ ఈ ప్రశ్నకు సంబంధించింది కాదు, వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను. ఇక గౌరవ సభ్యులు అడిగిన రెండవ ప్రశ్నకు సంబంధించి సీనియారిటీతోపాటు వారు తీసుకున్న టాపిక్ మీద కూడా వెయిటేజ్ ఇస్తున్నారు. దాని యొక్క ప్రాధాన్యతా క్రమంలోనే ఈ సెలక్షన్లు జరుగుతున్నాయి. ఇక మూడవ ప్రశ్నకు సంబంధించి, ప్రొఫెసర్ల పేర్లను నేను వారికి తరువాత పంపిస్తాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః మేడమ్ స్పీకర్, రాష్ట్రంలోని మొత్తం ఎన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు పరిశోధనలు చేయడానికి మౌలిక సదుపాయాలను కలిగి వున్నాయి? యు.జి.సి., ప్రతి సంవత్సరం ఎంత గ్రాంట్ ఈ పరిశోధనల నిమిత్తం ఇస్తున్నారు? యూనివర్సిటీలలో వుండే రీసెర్చ్ స్కాలర్లనుంచి మనకు అనేక విమర్శలు వస్తున్నాయి. రీసెర్చ్ స్కాలర్ల భవిష్యత్తు ప్రాజక్ట్ గైడ్ల, ప్రొఫెసర్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి వుంది. రీసెర్చ్ స్కాలర్లు వారి పట్ల సక్రమంగా వుంటే, మంచి మార్కులు ఇచ్చి ప్రోత్సహించడం, లేని పరిస్థితులలో వారి పట్ల వివక్షత చూపిస్తున్న సందర్భాలు వున్నాయి. అట్లాగే స్కాలర్లు చేసిన పరిశోధనలను తమ పరిశోధనలుగా కూడా కొంతమంది ప్రొఫెసర్లు చెప్పుకుంటున్న సందర్భాలను మనం చూస్తున్నాము. అటువంటి వాటికి తావు లేకుండా ఒక ఖచ్చితమైన విధానం ఈ పరిశోధనలు చేయడానికి, ఉత్సాహవంతులైన విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన ఆలోచన ఏమైనా చేస్తుందా?

శ్రీ కరణం రామచంద్రరావు ః అధ్యక్షా, మనకు వున్న అన్ని యూనివర్సిటీలలో కూడా రీసెర్చ్ కు సంబంధించిన ఫెసిలిటీస్ వున్నాయి. అన్ని యూనివర్సిటీల నుంచి ప్రొఫెసర్లను, పిహెచ్.డి. సెలక్షన్లకు ప్రాజక్ట్స్ యు.జి.సి.కి పంపించుకుంటున్నారు. అటానమస్‌గా గుర్తించిన కాలేజీలలో కూడా పిహెచ్.డి.సౌకర్యాలున్నాయి. మొత్తం సంఖ్య అంటే చెప్పలేను కాని అన్ని యూనివర్సిటీలు, అటానమస్ కాలేజీల నుంచి పిహెచ్.డి. చదువుకునే వాళ్లు యు.జి.సి.కి ప్రాజక్ట్‌లు పంపించడానికి అవకాశం వుంది.
ఉ. 9.00

గత సంవత్సరం మనం పంపిన 256 ప్రాజక్టుల నుండి 153 ప్రాజక్టులు సెలక్ట్ అయ్యాయి. రూ.6.2లక్షలు వచ్చింది. దాదాపుగా ప్రతి సంవత్సరం రూ. 5 నుంచి 7కోట్ల రూపాయల వరకు డబ్బు మన రాష్ట్రానికి యు.జి.సి ద్వారా వస్తుంది. లాంగ్ టర్మ్ మరియు షార్ట్ టర్మ్ ప్రాజక్టులు ఉన్నాయి. లాంగ్ టర్మ్ ప్రాజక్టు కి 5 సంవత్సరాలకు 7 లక్షల రూపాయలు, షార్ట్ టర్మ్ ప్రాజక్టులకు మూడు నుంచి 5 లక్షల రూపాయల వరకు ఇస్తున్నారు. ప్రాజక్టుల సెలక్షన్ విషయంలోయు.జి.సి.కి పంపించిన తరువాత యు.జి.సి. కమిటీలో నిష్ణాతులైన వారు ఉండి వీరి ప్రాజక్టులను ఎంపిక చేయడం జరుగుతుంది. ఎంపికైన పిదప గ్రాంట్లు రావడం జరుగుతుంది. దీంట్లో క్లాసిఫికేషన్, పబ్లికేషన్, రిసెర్చ్‌కి, ఓరియంటేషన్‌కి ఎంతెంత ఇవ్వాలో ఇచ్చి ఆ ప్రాజక్టులను పూర్తి చేయడానికి నిర్ణీత సమయంలో కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతోంది. ఆ అప్రయిజల్ కమిటీ, యు.జి.సి పక్షాన వెరిఫై చేయడం జరుగుతుంది. సెలక్షన్ యూ.జి.సి. నిబంధనల ప్రకారంగా చేస్తారు. దీంట్లో ఎవరి ప్రమేయం ఉండదు. కొత్తగా పి.హచ్‌డి చేసిన వారు గానీ, ఈ ప్రాజక్టుని తీసుకోవాలనే ఇంట్రస్ట్ ఉన్న వారికి, యూనివర్శిటీ పరంగా సహాయం అందిస్తుంది. ఎక్కువ ప్రాజక్టులు మన వద్ద నుంచి వెళ్లే అవకాశం వస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, రిసెర్చ్ చేస్తున్న వారి పేపర్స్ ఏవైతే ఉంటాయో వాటిని దొంగిలించడం కొన్ని సందర్భాలలో జరుగుతుంటుంది. ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్‌ని కాపాడడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందా ? మేధా సంపత్తి హక్కుల గురించి ఆలోచిస్తోందా ? రిసెర్చ్ చేసిన అంశాలను కమర్షియల్ గా ఉపయోగించుకోడానికి , కమర్షియల్ అప్లికేషన్స్‌కి ఆ రకమైన సిస్టం తీసుకువచ్చి, యూనివర్శిటీ లు సెల్ఫ్‌సఫీషియన్సీగా కావడానికి ప్రయత్నం చేస్తున్నారా ? విద్యార్థులకు ఏవైతే థాట్స్‌వస్తున్నాయో వాటిని స్టోర్ చేయడానికి ఈ ***'థాట్‌బ్యాంక్'*** ని క్రియేట్ చేసే ఆలోచన ఉందా ?

శ్రీ కరణం రామచంద్రరావు :- అధ్యక్షా, పి.హెచ్‌డి. లో రిసెర్చ్‌ని చౌర్యం చేసే ఆలోచన విజ్ఞులకెరికీ ఉండదు. స్వశక్తితో రిసెర్చ్ చేసి దాని ఫలితాలను పొంది సర్టిఫికెట్లు తీసుకోవాలి. కాపీ చేస్తున్నారన్నది సరైనది కాదేమో. ఇటువంటివి ఉంటే వాటిని జరుగకుండా ప్రభుత్వ పరంగా చర్యలు తేసుకొంటాము. రిసెర్చ్‌ని వారంతర వారే చేస్తారు తప్ప, ఒకర్ని చూసి కాపీ కొడితే అది రిసెర్చ్ కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మంత్రిగారు నేను చెప్పింది క్లియర్‌గా అర్థము చేసుకోలేదు.

మేడమ్ స్పీకర్ :- మీరు ప్రశ్న క్లియర్‌గా అడగండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఒక రిసెర్చ్ స్కాలర్ ఒక పర్టిక్యులర్ విషయాన్ని కనుక్కోవాలంటే రెండు, మూడు సంవత్సరాలు పడుతుంటుంది. ఆ విషయాన్ని కనుక్కొన్న తరువాత దానికి సంబంధించిన పేపర్లను నేషనల్, ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో పబ్లిష్ చేయాలంటే అక్కడ ఉన్న గైడ్ అక్సెప్ట్ చేయాలి. చాలా సందర్భాలలో, ఆ గైడ్ ఇది బాగాలేదని ప్రక్కన పెట్టి హరాస్ చేస్తుంటారు. తరువాత ఆ పేపర్లను తన పేరున పైకి పంపించి జర్నల్స్‌లో వేయించుకొంటారు. మూడు నాలుగు సంవత్సరాలు శ్రమించి తయారుచేసిన పేపర్లను గైడ్ రిజక్ట్ చేయడం వల్ల రిసెర్చ్ స్టూడెంట్ ఫ్రస్టేషన్‌కి గురై, సూయిసైడ్ చేసుకొన్న సందర్భాలు ఉన్నాయి. ఇటువంటి విషయాల్లో రిసెర్చ్ స్టూడెంట్స్‌ని కాపాడడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కరణం రామచంద్రరావు :- అధ్యక్షా, ఒక్క గైడ్ పైనే ఆధారపడకుండా సెల్ఫ్‌సఫీషియంట్‌గా యు.జి.సి. వారు ఒక కమిటీని పెట్టారు. వారు డబ్బు రిలీజ్ చేసేప్పుడు ఎటువంటి రిసెర్చ్ జరుగుతోంది, రిసెర్చ్ సక్రమంగా జరుగుతోందా లేదా అన్న విషయాలు పరిశీలించడానికి అప్రయిజల్ కమిటి ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తుంది. అయినా, గౌరవ సభ్యులు చేసిన సూచనను పరిగణలోకి తీసుకొని అటువంటివి భవిష్యత్తులో జరుగకుండా చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, రిసెర్చ్ గురించి యు.జి.సి. ఫండ్స్ విషయంలో మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో షార్ట్ , లాంగ్ టర్మ్స్ గురించి చెప్పారు. లాంగ్ టర్మ్ వారికి యు.జి.సి వారు డిసైడ్ చేస్తారనీ, షార్ట్ టర్మ్ వారికి ఎవరెవరికి డబ్బులు ఇవ్వాలన్నది యూనివర్శిటీ వారు నిర్ణయం చేయాలి. దీనికి కమిటీ ఉంది. ఆ కమిటీలో ఎవరెవరు సభ్యులో చెప్పండి. రిసెర్చ్‌లో మన దగ్గర థియరీ ఎక్కువ, ప్రాక్టికల్స్ తక్కువ. జరుగుతున్న రిసెర్చ్‌ని ప్రాక్టికల్ యూజ్‌లోకి తీసుకురావడానికి అక్కడున్న ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఎంకరేజీ చేయడం లేదు. యూనివర్శిటీకి వెళితే అక్కడ 50% వరకు క్లాస్ రూమ్స్ ఖాళీగా ఉంటున్నాయి. దానికి కారణం ప్రొఫెసర్స్ చెప్పేది ఏ యూనివర్శిటిలో దొరుకుతుందని అంటున్నారు. ఎక్కడా లైబ్రరీలో దొరకదు. To create a better learning facility, ప్రొఫెసర్లు ఏదైతే రిసెర్చ్ చేశారో దానిని ప్రాక్టికల్‌గా యింప్లిమెంటేషన్ లోకి తీసుకురావడానికి మీరేమైనా చర్యలు తీసుకొంటారా ? That should be the spirit of research. ఈ కార్యక్రమాలతోబాటు రాష్ట్రములో పెరుగుతున్న విద్యాప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని యూనివర్శిటి రిసెర్చ్‌కి వరల్డ్ బ్యాంక్ నిధులను ఈ ప్రభుత్వం తెస్తుందా ?

శ్రీ వై.వి. ఆంజనేయులు :- విశ్వవిద్యాలయాలలొ పరిశోధనలే కాకుండా, ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు పి.హెచ్.డి. చేస్తూ థీసిస్ సబ్మిట్ చేయడం జరుగుతోంది. శాస్త్ర విజ్ఞానాభివృద్ధికి దోహదపడే వ్యాసాలు తదితరాలు సబ్మిట్ చేస్తున్నారు. ఇటువంటివి ఏమైనా ఉన్నాయా ? లో కాస్ట్ టెక్నాలజీ హౌసింగ్ విషయంలో రిసెర్చ్ ద్వారా ప్రగతి సాధించడం

జరిగిందని మంత్రిగారు చెప్పారు. దీనిని రాష్ట్రములో కానీ, దేశములకానీ ఎక్కడైనా అమలుపరుస్తున్నామా ? అని అడుగుతున్నాను.

శ్రీ పి. పుల్లారావు :- అధ్యక్షా, మంత్రిగారు చెపిన రిసెర్చ్ చేసిన అంశాలను పరిశీలిస్తే అవి ఎక్కువగా ఇంజనీరింగ్ శాఖ నుండి వచ్చినట్లు కనిపిస్తున్నది. ప్రాచీన యూనివర్శిటీలైన ఆంధ్రా, ఉస్మానియా యూనివర్శిటీల ద్వారా ప్రొఫెసర్లు , ఇతర సబ్జక్ట్స్ అయిన ఎక్స్‌పోర్ట్, ఎకనమిక్స్, లిటరేచర్, సోషల్ సైన్సెస్ తదితరాల్లో రిసెర్చ్ జరిపిస్తారా ?

శ్రీ ఎన్. నర్శింహయ్య :- అధ్యక్షా, ఈ పరిశోధనల నిమిత్తం యూనివర్శిటీకి సంబంధించిన రిసెర్చ్ స్కాలర్స్ అందరూ, కేంద్ర ప్రభుత్వ ఆధీనములో ఉన్న ఆర్. ఆర్. ల్యాబ్స్‌కి వెళుతున్నారు. మన రాష్ట్రం వైపు నుండి ఇటువంటివి ఏర్పాటు చేయడం వల్ల రిసెర్చ్ స్కాలర్స్ స్టడీచేసుకోడానికి ఉపయోగం ఉంటుంది కదా. ఈ విషయాన్ని ప్రభుత్వ పరిశీలిస్తుందా ? రిసెర్చ్ స్కాలర్స్‌కి సంబంధించిన మెస్ ఛార్జీలు రానందువల్ల మెస్‌లు మూసివేసే నిర్ణయం చేస్తున్నారు. ఉస్మానియా యూనివర్శిటిలో ప్రత్యేకించి తెలుగుని ప్రొహిబిట్ చేసి, తెలుగులో వ్రాయవద్దని అంటున్నారు. ఈ విషయమై మంత్రిగారు వివరంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు :- ముఖ్యంగా గౌరవ సభ్యులు చెప్పినట్లు మైనర్ ప్రాజక్టులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆలోచించడానికి యూనివరిటీ లెవల్లో రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కి ఒక కమిటీ ఉంది. కమిటీ వారు ఎప్పటికప్పుడు మానీటర్ చేస్తుంటారు. దీంట్లో ఉండే సభ్యుల పేర్లను అడిగారు. ప్రస్తుతం అవి నా దగ్గర లేవు. గౌరవ సభ్యులకి పంపించడం జరుగుతుంది. ఆ కమిటీ మైనర్ ప్రాజక్టుల రిసెర్చ్‌ని గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటుంది.

ఉ.9.10

ఇకపోతే ఈ రీసర్చ్‌ల వల్ల వాస్తవంగా ఉపయోగకరమైన విషయాలు ఏమైనా వస్తున్నాయా అని గౌరవ సభ్యులు అడిగారు. వీకర్ సెక్షన్స్ హౌసింగ్ ప్రోగ్రాములో ఈ రీసర్చ్ ఫలితంగా కాస్ట్ తగ్గి సమర్థవంతంగా సమాజానికి ఉపయోగపడే విధంగా బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది. అదేవిధంగా ఇప్పుడు అండర్ గ్రౌండ్ వాటర్ ప్యూరిఫికేషన్ కోసం జరిపిన ప్రాజెక్టు అంతర్జాతీయ ప్రశంసలను అందుకోవడం జరిగింది. అది ప్రయోగాత్మకంగా 'పటన్ చెరు ఇండస్ట్రియల్ బెల్ట్' లో సాగుతున్నది. దాని ఫలితాలు చాలా బాగా వస్తున్నాయి. అదేవిధంగా సైన్స్‌లో శ్రీహరికోటలో 'ర్యాకెట్స్ , లాంచర్స్ విషయాలలో 2, 3 రకాల కొత్త టెక్నాలజీలు కనుగొనడం జరిగింది. దానివల్ల ఖర్చు ఆదా అయి, సమాజానికి మరిన్ని ఫలితాలు వచ్చే అవకాశం వుంది. ఇంజనీరింగులో కాకుండా, ఇతరత్రా ప్రాజెక్టుల విషయాలను గూర్చి వారు అడిగారు. రూరల్ డెవలప్‌మెంట్‌లోనూ, సోషల్ థాట్‌లోను, లిటరేచర్‌లోను, హ్యూమన్ వాల్యూస్‌లోనూ ముఖ్యంగా ఎక్స్‌పోర్ట్స్ , మార్కెట్ ప్రమోషనుకు సంబంధించిన ఇష్యూలలో ఎన్నో థీసీస్ వచ్చాయి. వాటి ఫలితాలను కూడా మనం నిత్య జీవితంలో ఉపయోగించుకునే విధంగా, వీటిని ఇంటర్నేషనల్ జనరల్స్‌లో పబ్లిష్ చేయడం జరిగింది. ఆ ఫలితాలు అన్నీ ఒక్క ఇంజనీరింగు విభాగంలోనే కాకుండా ఇతర రంగాలలో కూడా ఏర్పాటు చేసుకొనడానికి కావలసిన ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది .

నరసింహయ్య గారు మెస్ చార్జీల విషయమై అడిగారు. పి.హెచ్.డి స్కాలర్స్‌కు మెస్ చార్జీల విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదు. వాళ్లకు సక్రమంగా స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరుగుతోంది . వారు చదువుకునే విద్యార్థులకు సంబంధించి అడిగితే

ఎలాగండీ? ఇక్కడ రీసర్చ్ చేసే వారు అధ్యాపకులే, కనుక వారికి జీతాలు వస్తూనే వుంటాయి. అయినా రీసర్చ్‌కి సంబంధించిన గ్రాంట్స్ యిస్తూనే వున్నారు. డబ్బు రీసర్చ్ ప్రోగ్రెస్‌ను బట్టి వస్తున్నది . కనుక వారికి డబ్బు యిబ్బంది లేదు. ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదని తెలియజేస్తున్నాను.

ఇకపోతే ఉస్మానియా యూనివర్శిటీలో తెలుగు వ్రాయడం గురించి వారు ప్రశ్నించారు. అన్ని యూనివర్శిటీలలోనూ తెలుగును ఉపయోగిస్తూనే వున్నారు. వారు చెప్పిన విషయాన్ని పరిశీలించి, అన్ని యూనివర్శిటీలలో జరిగే విధంగా యిక్కడా తెలుగును ఉపయోగించేందుకు తగు చర్యలు తీసుకునే విధంగా చూస్తాను.

## జంట నగరాలలో స్త్రీలపై వేధింపులు

ప్రశ్న 112 (1002)

సర్వశ్రీ కె. లక్ష్మణ్,(ముషీరాబాద్), ప్రేమ్ సింగ్ రాథోర్, (మహరాజ్‌గంజ్) ః గౌరవనీయులైన హోం శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ. నగరంలో ఈవ్ టీజింగ్ జరుగుతున్నట్లు గుర్తించిన ప్రదేశాలు ఎన్ని?
బి. ఈవ్ టీజింగును అరికట్టేందుకు ఏదైనా స్పెషల్ స్క్వాడ్ పని చేస్తున్నదా? లేనట్లయితే , ప్రభుత్వం స్పెషల్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేస్తుందా?
సి. ఈవ్ టీజర్ల పైన ఎన్ని కేసులు పెట్టారు? ఎంతమందిని శిక్షించారు?

**హోం శాఖా మంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్)ః**

ఎ. జంటనగరాలలో ఈవ్ టీజింగు జరుగుతున్నదని దృష్టికి వచ్చిన వెంటనే 144 ప్రదేశాలను గుర్తించడం జరిగింది.

బి. గుర్తించిన రద్దీ ప్రదేశాలన్నింటిలో మఫ్టీలో వుండే స్థానిక పోలీసులను నియమించడమయినది. ఈవ్ టీజింగ్ బెడదను అరికట్టేందుకు తరచుగా ప్రత్యేక దాడులను నిర్వహించడం జరుగుతున్నది.

సి. 1999 సంవత్సరంలో ఈవ్ టీజింగ్‌పై 4596 కేసులను నమోదు చేయడం జరిగింది. కోర్టులలో 4212 మందికి రూ.20/- నుండి రూ. 50 /- వరకు గల జరిమానాతో శిక్షించడమయింది. అదేవిధంగా ఈ సంవత్సరంలో అంటే 2000 లో ఈనాటి వరకు 3346 కేసులను పెట్టి 3058 మందిని శిక్షించడం జరిగింది.

డా. కె.లక్ష్మణ్‌:- అధ్యక్షా, ముఖ్యంగా జంటనగరాలలో ఈ కాలేజ్ గోయింగ్ గరల్స్ , టీనేజర్స్ మార్నింగ్ టైములో ఎంసెట్ కోచింగులకు వెడుతూ వుంటారు. ప్రధానంగా నారాయణగూడా, బర్కత్‌పురా, అశోక్ నగర్, తిలక్ నగర్, సంజీవరెడ్డి నగర్ ప్రాంతాలలో ఈ టీజింగ్ కామన్‌గా వుంటుంది. అయితే ఇది చాలా తీవ్ర రూపం కూడా దాలుస్తున్నది. అనేక సంఘటనలు ఈ మధ్య చోటు చేసుకుంటున్నాయి. దీనితోబాటు సాయంత్రాలు బస్ స్టాప్‌లలో ప్రత్యేకంగా ఉద్యోగస్తులైన మహిళలను కూడా టీజ్ చేసే సందర్భాలున్నాయి. కనుక అక్కడా చాలా ప్రాబ్లమేటిక్‌గా వుంది. మంత్రిగారు ఈ విషయమై అడిగితే కేసులు బుక్ చేస్తున్నామన్నారు. ఈ ఈవ్ టీజింగ్ కేసులు as far as my knowledge goes, 70 'సి' లో బుక్ చేస్తున్నారు. తిరిగి 10 నిమిషాలలో వారిని బయటకు పంపించడం జరుగుతోంది. కనుక ఈ 70 'సి' లో కాకుండా నాన్ బెయిలబుల్ కేసు క్రింద బుక్ చేసే విధంగా ఏదైనా చట్టం చేసే అవకాశం వుందా? ఆ ఆలోచన వుందా అని అడుగుతున్నాను. గతంలో సిటీలో ఈ విషయమై స్పెషల్ టాస్క్ ఫోర్స్ వుండేది. ప్రధానంగా మహిళా కాలేజీలు వున్న ప్రాంతాలలో మఫ్టీలో వున్న పోలీసులను వుంచినట్లయితే ఈ వేధింపులు కొంత తగ్గడానికి అవకాశం వుంది. మోపెడ్స్‌పై ఇద్దరు ముగ్గురుగా వచ్చి టీజ్ చేసే వారిని గుర్తించడం సులభం అవుతుందని మనవి చేస్తున్నాను. అలాగే బస్సులలో కూడా వీరిని నియమించి వేధింపులను నివారించాలనీ, అందుకుగాను ఈ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌ను నియమించాలని , అందుకు తగు ప్రయత్నాలను చేయవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌:- అధ్యక్షా, డాక్టర్ లక్ష్మణ్ గారు చెప్పినది, ముఖ్యంగా హైదరాబాదులో వున్న ప్రధానమైన సమస్య. ఈ సంవత్సరం 3,345 కేసులు రాష్ట్ర వ్యాప్తంగా వస్తే, అందులో 2,249 కేసులు హైదరాబాదుకు చెందినవే వున్నాయి. ఈ కేసులను సిటీ పోలీసు యాక్టు 70 క్రింద నమోదు చేస్తున్నారు. అందువల్ల వారు వెంటనే కొంత జరిమానా చెల్లించ వలసి వస్తున్నది. తరువాత వదలి వేయబడతారు. Depending upon the gravity of the case, ఐ.పి.సి., సెక్షన్ 509 క్రింద కేసు బుక్ చేయాలని నేను చెప్పడం జరిగింది. దాని వల్ల చెల్లించవలసిన జరిమానా ఎక్కువగా వుంటుంది. శిక్ష కూడా ఎక్కువే వుంటుంది. కనుక ఆ విధంగా చేయాలని చెప్పడం జరిగింది. అదే విధంగా వారు చెప్పినట్లు, స్పెషల్ పోలీసు ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని చెప్పాము. మఫ్టీలో లేడీ కానిస్టేబుల్స్‌ని ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ సమస్య చాలా ఎక్కువగా వుంది. ఈనాటి సినిమాలు, టి.వి. ల ప్రభావం ఈ సంఘటనలకు కారణం అవుతోంది. కనుక చాలా ఫర్మ్‌గా వుండి , తగు విధంగా ఇంట్రెస్టు తీసుకుని కేసులను డీల్ చేయవలసిందిగా సి.పి గారికి చెప్పాము. టీజింగ్ కార్నర్స్‌ను గుర్తించమని కూడా తెలిపాము. తగు విధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

SRI PREMSINGH RATHODE: It has become a fashion with the college students to resort to ragging while standing near the bus stands. This is not at all good for the students. Government should take some corrective steps in this regard immediately.

డా. ఆర్.రవీంద్రనాధ రెడ్డి(అలంపూర్‌):- అధ్యక్షా, మంత్రిగారు ఈ సంవత్సరం రెండువేల పైచిలుకు కేసులను రిజిష్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. అందులో ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన కేసు వుందా లేదా అని అడుగుతున్నాను.

ఇప్పుడు ఈ ఎడ్యుకేటెడ్ బ్రూట్స్, అంటే మృగాలు, they are in vogue. మహిళల మీద అఘాయిత్యాలు, అత్యాచారాలు చేస్తున్నారు. వారందరికీ ఈ ఇండియన్ పీనల్ కోడ్ వర్తించదు. వాళ్ల ఇష్టా రాజ్యంగా నడుస్తున్నది. ఉస్మానియా యూనివర్శిటీలో మొన్న మార్చి 30 నాడు ఒక సంఘటన జరిగింది. ఒక సీనియర్ లెక్చరర్ వద్దకు అతని విద్యార్థి ఎటెస్టేషను కోసం వెళితే , అతను ఆ అమ్మాయిని మాలెస్టేషన్ చేయడం జరిగింది. దానిని వెంటనే పోలీసులకు రిపోర్టు చేసి కేసు రిజిస్టర్ చేయడానికి బదులు యూనివర్శిటీ వి.సి మరో ఇద్దరు సభ్యులతో ఒక త్రీ మెన్ కమిటీని వేశారు. It is not the internal affair of the Osmania University. It is a Criminal case against a particular Reader. It is the duty of the University authorities to report the matter to police. But they have not reported. ఇండియన్ పీనల్ కోడ్ వారికి వర్తించదా? కేసు హుష్ చేయడం జరిగింది. కాచిగూడా ఎ.సి.పి. ఈ విషయమై చెప్పారు. The victim was admitted into the hospital. Therefore, she could not report. కనుక యూనివర్శిటీ వాళ్లు స్వయంగా రిపోర్టు చేసే బదులు ఈ త్రీ మెన్ కమిటీ వేసి ఎంక్వయిరీ చేశారు తప్ప, పోలీసు ఇన్వెస్టిగేషనుకు యివ్వలేదు. అటువంటి రిపోర్టు కాని కేసులు ఎన్ని వున్నాయి?

ఉ.9.20

వీటి అన్నిటి విషయంలో ఇండియన్ పీనల్ కోడ్ క్రింద క్యాండిడేట్ మీద చర్య తీసుకోవడం జరిగిందా? ఆయన మీద కేసు రిజిస్టర్ చేయడం జరిగిందా?భవిషత్తులో యూనివర్శిటీ లోపల ఇటువంటివి జరగకుండా ఏమి చర్యలు తీసుకోబోతున్నారు?

డా .ఎం .వి .మైసూరారెడ్డి : అధ్యక్షా, హోం మంత్రిగారు ఈవ్ టీజింగ్ పట్టుకొనే దానికి ప్రత్యేకంగా స్క్వాడ్‌ను పెట్టామన్నారు. ఈ స్క్వాడ్‌లో ఉన్న మహిళా పోలీసులతో ఈవ్‌టీజింగ్‌లో ఎవరైనా ప్రేమించుకొని పెళ్లి చేసుకొన్న ఉదంతం మంత్రిగారి దృష్టికి వచ్చిందా?

శ్రీ ఎన్ రఘువీరారెడ్డి: అధ్యక్షా, అమ్మాయిల మీద వేదింపులు, అత్యాచారాలు రోజు రోజుకు విపరీతంగా పెరుగుతున్నాయి . మొన్న పార్లమెంటులో కూడా హోం మంత్రి గారు అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. చర్య తీసుకోవలసిన పోలీసులే, పోలీస్ స్టేషన్‌లోనే అమ్మాయిల మీద అత్యాచారాలు చాలా ఎక్కువగా చేస్తున్నారు. నిన్నటి రోజున హన్మకొండ నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ. ,4గురు కానిస్టేబుల్సు కలసి 16 సంవత్సరాల అమ్మాయి మీద అత్యాచారం చేయడమే కాకుండా చిత్ర హింసలకు గురి చేశారు. ఈ విధంగా పోలీసు స్టేషన్‌లోనే జరుగుతూవుంటే ఇత ర ప్రాంతాలలో కంట్రోల్ చేసేటటువంటి నైతిక బలం వారికి ఎక్కడ వుంది అని నేను అడుగుతున్నాను. ఈ విధమైన సంఘటనలు జరిగినప్పుడు నిర్దాక్షిణ్యంగా కఠినాతకఠినమైన చర్యలు తీసుకోకుంటే , పోలీస్ స్టేషన్‌లో అయినా భద్రత వుంది అనే భావన ప్రభుత్వం తీసుకురాలేకుండా పోతే ఇంత సువిశాలమైన ప్రాంతాలలో కంట్రోల్ చేయడం సాధ్యం కాదు. ప్రస్తుతం పోలీసులలో పరివర్తన తీసుకురావలసిన అవసరం వుంది. ఆ విధంగా మార్పు తీసుకొస్తారా అని చెప్పాల్సింది మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, ఇది మా వరంగల్ జిల్లా సమస్య , రేప్ చేసింది వాస్తవం కాదు. కాని చిత్ర హింసలు పెట్టినది అయితే వాస్తవం అని తెలుస్తుంది. నాకు తెలిసిన సమాచారం సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

(అంతరాయం)

చిన్న దొంగతనం మీద మహిళను పోలీసు వాళ్ల దెబ్బలుకొట్టి లాకప్‌లో పెట్టడం విచారించ తగ్గ విషయం . దాని మీద ఎంక్వైరీ చేయించి యాక్షన్ తీసుకోమని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి బి .శోభానాగిరెడ్డి: అధ్యక్షా, ఈ రోజు జంటనగరాలలో ఎన్ని ఉమన్ ప్రొటక్షన్ సెల్స్ ఉన్నాయి? ఏ విధంగా పనిచేస్తున్నాయి? జంట నగరాలలో ఈవ్‌టీజింగ్ చాలా ఎక్కువగా వుంది. కేసులు బుక్ చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకొన్నారా? లేదా? చాలా పోలీస్ స్టేషన్‌లో రక్షకులే భక్షకులైనట్టుగా మహిళల మీద అత్యాచారాలు జరుగుతునట్టు పత్రికల్లో చూస్తున్నాము. ఈ రోజు వరంగల్ జిల్లాలో ఒక దళిత మహిళ మీద అత్యాచారం జరిగినట్టు పత్రికల్లో వచ్చింది. పోలీసుల వల్ల ఎంతో మంది మహిళలు అత్యాచారానికి గురి అవుతున్నారు వారి మీద ఏమి చర్యలు తీసుకొన్నారు అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. జంటనగరాలలోనే కాదు, రూరల్ పోలీస్ స్టేషన్సులో మహిళా పోలీసులు లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. రూరల్ పోలీస్ స్టేషన్సులో మహిళా పోలీసులను పెట్టే ఆలోచన ఏమైనా ఉన్నదా? టూరిజం ప్లేసెస్‌లో మహిళల మీద అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అటువంటి చోట్ల పోలీస్ అవుట్‌పోస్టులు ఏమైనా పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ఈ ఈవ్‌టీజ్‌ంగ్‌కు సంబంధించిన ప్రాంతాలను నిర్దేశించినారా? లేదా? పోలీసులు ఈవ్‌టీజింగ్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నారు , 509 క్రింద కేసు బుక్ చేశామని అంటున్నారు. దీని వల్ల కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయి కాని తగ్గడం లేదు . ఏరకమైన సమర్ధవంతమైన చర్యలు తీసుకొన్నారో చెప్పమని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం .ధర్మారావు :అధ్యక్షా, ఈ మధ్య కాలంలో పోలీస్ స్టేషన్సులో మానభంగాలు, హత్యల సంఖ్య ఎక్కువగా నమోదు అవుతుంది. మొన్న ఒకటవ తారీఖున నా హనుమకొండ నియోజక వర్గంలో మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎపిఎస్‌పి క్యాంప్‌లో చిన్న దొంగతనం జరిగింది. ఎపిఎస్‌పి ఆఫీసులోనే అటెండరుగా పనిచేస్తున్న వెంకటమ్మ , ఒక అభాగ్యురాలు యొక్క అల్లుడిని పోలీస్ స్టేషన్‌లో పెట్టి థర్డు గ్రేడ్ మెదడ్స్‌లో ట్రీట్‌మెంటు ఇచ్చారు . అల్లునికి ఆహారం తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళితే లాకప్‌లో పెట్టి విపరీతంగా కొట్టారు, కూతురు వస్తే కూతుర్ని కూడా లాకప్‌లో పెట్టి కొట్టారు . తరువాత అత్యాచారం కేసు బుక్ చేయడం జరిగింది. నిన్నటి వరకు ఏరకమైనా చర్యలు తీసుకోలేదు. ఆ సమయంలో తాను లేనని ఎస్ ఐ . పత్రికా ప్రకటన ఇవ్వడం చాలా విచారించతగ్గ విషయం . తక్షణమే ఆ పోలీస్ స్టేషన్ యొక్క ఎస్.ఐ. మీద చర్య తీసుకోవాలని, ఈ సంఘటన మీద న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను. అమ్మాయి మీద అత్యాచారం జరిగినట్టు నిరూపణ అయినట్లయితే ఆ అమ్మాయికి 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అరెస్టు అయిన తల్లి, కూతురు, అల్లుడికి తగు రక్షణ కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోడానికి ముందుకు రావలసిందిగా నేను డిమాండు చేస్తు న్నాను.

శ్రీ బి .జనార్ధన్:అధ్యక్షా, ఈ నాడు సమాజంలో 50 శాతం మహిళలు జీవిస్తున్నారు. కాని పోలీస్ స్టేషన్సులో మహిళా పోలీసుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నది దీనిని దృష్టిలో పెట్టుకొని మహిళలను వేదించకుండా చూడాలంటే ప్రభుత్వం పెద్ద ఎత్తున మహిళా పోలీసులను రిక్రూట్‌మెంటు చేసుకోవలసిన అవసరం ఉన్నది. దానివలనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుందని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

ఉ.9.30

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, గౌరవసభ్యులు రాథోడ్‌గారు మాట్లాడుతూ ర్యాగింగ్‌గురించి అడిగారు. దీనిపై ప్రభుత్వం చాలా ఫర్మ్‌గా ఉంది. రవీంద్రనాథ్‌రెడ్డిగారు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన స్పెసిఫిక్ కేసుగురించి చెప్పారు. దానిపై ఇప్పుడు నావద్ద సమాచారంలేదు. తప్పనిసరిగా ఆ సమాచారం తెప్పిస్తాను. వారు చెప్పినట్లు చదువుకున్నవారికి ఒక రకంగా చదువురానివారికి ఒకరకంగా జరగదు. చట్టం దృష్టిలో అందరూ సమానులే. ఎవరికైనా సమానంగానే ఉంటుంది తప్ప ఒక్కొక్కరికి ఒక్కొక్కవిధంగా ఉండదు. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ పోలీసులగురించి అడిగారు. వారడిగిన సమాచారం ప్రస్తుతం నావద్ద లేదు. రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న అత్యాచారాలగురించి చెప్పారు. వీటిపైనే కాకుండా లాకప్ డెత్స్ విషయంపై కూడా మొన్ననే ఒక మీటింగ్ పెట్టాను. భవిష్యత్తులో చాలా ఫర్మ్‌గా ఉండమని చెప్పాను. ఎక్కడైనా ఇలాంటి కేసులు దృష్టిలోకి వస్తే , వారెవరైనా వారిపై ఫర్మ్‌గా యాక్షన్ తీసుకోమని చెప్పాను. ఆవిధంగా యాక్షన్ తీసుకోవటం జరుగుతుంది. గౌరవ శాసనసభ్యులు చాలామంది ఈమధ్య వరంగల్‌లో జరిగిన కేసు గురించి ప్రస్తావించారు. ధర్మారావుగారు, దయాకరరావుగారు, శోభా నాగిరెడ్డిగారు దీని గురించి మెన్షన్ చేశారు. ప్రొద్దున్నే ఈ వార్త చూడగానే నేను జిల్లా ఎస్.పి.తో మాట్లాడాను. ఎస్.పి.గారిని దీన్ని ప్రత్యేకంగా విచారణచేసి మధ్యాహ్నానికల్లా రిపోర్ట్ పంపమని చెప్పాను. వారు ఫ్యాక్స్‌లో రిపోర్ట్ పంపిస్తామని చెప్పారు. ఎవరు తప్పుచేసినప్పటికీ వారిపై తప్పనిసరిగా కఠిన చర్య తీసుకుంటాము. దీంట్లో ఎవరు ఇన్‌వాల్వ్ అయినా, ఏ అధికారి ఉన్నా దీనిపై చాలా గట్టి యాక్షన్ తీసుకుంటామని తెలియచేస్తున్నాను. శోభా నాగిరెడ్డిగారు మాట్లాడుతూ హైదరాబాదులో ఉమెన్ కొరకు ఎన్ని పోలీస్ స్టేషన్లు ఉన్నాయన్నారు, హైదరాబాదు సిటీలో మూడు అటువంటి పోలీస్ స్టేషన్లు ఉన్నాయి.

నరసింహయ్యగారు మాట్లాడుతూ ఇటువంటి నేరాలు పెరుగుతున్నాయని, ఇంకాస్త ఫర్మ్‌గా ఉండాలన్నారు. జనార్ధన్‌గారు, శోభా నాగిరెడ్డిగారు చెప్పినట్లు ఉమెన్ పోలీసుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. వీరి రిక్రూట్‌మెంట్‌ను నేను కూడా పరిశీలించాను. నేడు డ్వాక్రా గ్రూపులవల్లనైతే ఏమి, మిగిలిన వాటివల్లనైతే ఏమి గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో కూడా చైతన్యం వచ్చింది. వారు చాలా స్వేచ్ఛగా బయటకు రావటం, సాంఘిక , ఆర్థిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవటం జరుగుతోంది. వీరిలో ఓవరాల్ ఎవేర్‌నెస్ వచ్చింది, అయితే ఇంకా రావలసిన అవసరం ఉన్నది. దీని మూలంగా వీరిపై కేసుల సంఖ్య కూడా పెరుగుతుంది. ఉమెన్‌పై ఎట్రాసిటీస్ సంఖ్య పెరుగుతోంది. నేను ఒక మీటింగ్ ఏర్పాటుచేశాను. పోలీస్ కానిస్టేబుల్స్ స్థాయిలో, ఎస్.ఐ. మరియు సి.ఐ. వంటి ఆఫీసర్ స్థాయిలలో వీరి సంఖ్య చాలా తక్కువగా ఉంది వీరి సంఖ్యను పెంచవలసిన అవసరం ఉంది. ఆయా కేడర్లలో వీరిని రిక్రూట్‌చేసుకుంటామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ధర్మారావు(హనుమకొండ): ఈ సంఘటన 3వ తేదీ నాడు మామునూరు పోలీస్ స్టేషన్లో జరిగింది. నిన్న ఉదయం నుండి నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ ఇంతవరకు ఆ అమ్మాయిని మెడికల్ ఎగ్జామినేషన్‌కు పంపలేదు. ఇప్పుడు కూడా నేను మాట్లాడటం జరిగింది. ఈ క్షణం వరకు మెడికల్ ఎగ్జామినేషన్‌కు పంపకపోవటానికి కారణం ఏమిటి? కేసును తొక్కిపెడుతున్నారా, లేక మసిపూయటానికి ప్రయత్నం చేస్తున్నారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ సంఘటనలో ఇరుపక్షాలూ పోలీసులే. ఎ.పి.ఎస్.పి. క్యాంప్‌లో పనిచేసే ఒక అధికారి భార్య ఆమె. ఆమెకు భర్త లేడు. భర్త పోలీస్ ఎంప్లాయ్‌గా ఉన్నప్పుడు మరణించాడని భార్యకు ఉద్యోగం ఇచ్చారు. ఆమె ఇప్పుడు పనిమనిషిగా ఇళ్లల్లో పనిచేస్తూ తన ఇద్దరు బిడ్డలను సాకుతోంది. కాబట్టి తక్షణమే వారికి న్యాయంచేస్తారా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ డి. నాగేందర్: మెహిదీపట్నంలో సెయింటాన్స్ కాలేజ్ ఉంది. ఆ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎన్నోసార్లు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు కంప్లైంట్స్ పంపించారు. నాకు కూడా ఒక కాపీ వచ్చింది. నేను కూడా ఒక కవరింగ్ లెటర్‌పెట్టి పంపించాను. అక్కడ ఎంతోమంది అమ్మాయిలను కిడ్నాప్ చేసిన సంఘటనలు ఉన్నాయి. మత్తుపదార్థాలు కూడా ఇవ్వటం జరుగుతోందని కంప్లైంట్‌లో పేర్కొనటం జరిగింది. జంటనగరాల్లో ఉన్న అనేక కాలేజ్‌లలో గన్‌ఫౌండ్రీవద్దగల మహబూబియా కాలేజ్, బేగంపేట ఉమెన్స్ కాలేజ్ మొదలగు కాలేజ్‌లలో ఇటువంటి సంఘటనలు అనేకం జరుగుతున్నాయి. నాంపల్లి జూనియర్ కాలేజ్‌లో కూడా ఇటువంటి సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. మఫ్టీలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందినవారిని పెట్టమని మేము అనేకసార్లు కోరటం జరిగింది. ఉమెన్స్ కాలేజ్‌లవద్ద ఉమెన్ పోలీసులతోపాటు మఫ్టీలో వేరే పోలీసువాళ్లను కూడా పెట్టండి. ఒకవేళ మీరు గతంలోనే అలా పోలీసులను పెట్టి ఉంటే ఎంతమందిని ఈ నేరారోపణలపై అరెస్ట్ చేశారు?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ధర్మారావుగారు వరంగల్ కేసు గురించి ప్రస్తావించారు. ఎస్.పి.గారితో ఉదయం మాట్లాడానని ఇంతకుమునుపే చెప్పాను. వారు మెడికల్ ఎగ్జామినేషన్‌కు పంపామని చెప్పారు, మీరు పంపలేదని అంటున్నారు. నేను ఏ విషయం కనుక్కుంటాను. వారు కూడా ఒక సీనియర్ ఆఫీసర్, వారు తప్పకుండా మెడికల్ టెస్ట్‌కు పంపించి ఉంటారు, నేను కనుక్కుంటాను. విచారణచేసి మధ్యాహ్నానికి ఫ్యాక్స్ చేస్తామన్నారు. అదిరాగానే తప్పనిసరిగా చర్య తీసుకుంటాము. నాగేందర్‌గారు మాట్లాడుతూ మెహిదీపట్నం సెయింటాన్స్ కాలేజ్‌వద్ద జరుగుతున్న సంఘటనలు గురించి చెప్పారు. ప్రత్యేకంగా దీనిపై ఎటువంటి చర్యలు తీసుకున్నదీ కనుక్కుంటాను. వారి నోటీస్‌కు వచ్చిన తరువాత ఎటువంటి చర్యలు తీసుకున్నారో వెరిఫై చేస్తాను. ఏమైనా ఉంటే తప్పనిసరిగా చర్య తీసుకుంటాను. ఇటువంటి సంఘటనలు జరుగుతున్న ప్రాంతాలు 141 గుర్తించామని చెప్పారు. ఈ ప్రాంతాల్లో మఫ్టీలో పోలీసులను పెడుతున్నామని చెప్పారు. దానికనుగుణంగా 2200 కేసులు డిటెక్ట్ అయ్యాయి.

శ్రీ డి. నాగేందర్: గత సంవత్సర కాలంనుండి 50 కంటే ఎక్కువ కిడ్నాపింగ్ కేసులు అక్కడ జరిగాయి. వారు నావద్దకు వచ్చి చెబితే నేను డిపార్ట్‌మెంట్‌వారికి లెటర్ పంపాను. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ కాబట్టి మీరు దీనిపై కఠిన చర్యలు తీసుకుని ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలి. ఈ విషయంలో కాంప్రమైజ్ కాకూడదు. మీరు దీనిని సీరియస్‌గా తీసుకుని అక్కడ సిన్సియారిటీ ఉన్న ఆఫీసర్స్‌ను పోస్ట్ చేయండి. సిన్సియర్‌గా ఉన్న ఆఫీసర్స్‌ను పెడితే తప్పకుండా జస్టిస్ జరుగుతుంది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: తప్పనిసరిగా వీటిపై నేను ప్రత్యేకంగా ఒక మీటింగ్ ఏర్పాటుచేస్తాను. ఏవిధంగా చేస్తున్నారో రెవ్యూ చేస్తాను. తప్పులు ఏమైనా దొర్లుతుంటే కరెక్ట్‌చేస్తాను.

MADAM SPEAKER: Hereafter single supplementaries. Question Number 733, Minister for Minor Irrigation.

## కడపజిల్లాలోని గోవిందంపల్లి ఎత్తిపోతల పథకం

ప్రశ్న నెం.113 (733-ఎల్)

సర్వశ్రీ ఎన్. ఆంజనేయులు,(ఎల్లారెడ్డి), పి. బ్రహ్మయ్య,(రాజంపేట), ఎస్. పాలకొండరాయుడు,(రాయచోటి) కాగిత వెంకటరావు,(మల్లేశ్వరం): గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటిశాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) కడప జిల్లా పనగలూరు మండలంలో ''గోవిందపల్లి ఎత్తిపోతల సాగునీట పథకం'' మంజూరు చేస్తూ జి.ఓ.ను జారీచేసిన మాట వాస్తవమేనా?

(బి) అయితే, సదరు పథకం ప్రస్తుతం ఏ దశలో ఉంది?

(సి) సదరు పథకానికి నిధులను మంజూరుచేయడం జరిగిందా?

(డి) పదరు పథకాన్ని ఎప్పుడు ప్రారంభించి పూర్తిచేస్తారు?

**చిన్నతరహా సాగునీటిశాఖా మంత్రి శ్రీ కె.ఇ. ప్రభాకర్**

(ఎ) అవునండీ. దర్యాప్తు, డిజైను, అంచనాలను చేపట్టడానికి మొదటి దశ క్లియరెన్స్ కోసం ఉత్తర్వులు జారీచేయడమైనది.

(బి) గోవిందపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకం కోసం రూ.320 లక్షల మొత్తానికి అంచనాలు తయారుచేయటం జరిగింది. ఈ పథకాన్ని నాబార్డుయొక్క ఆర్.ఐ.డి.ఎఫ్.-5 క్రింద ప్రతిపాదించడమైనది. క్షేత్ర తనిఖీ చేసిన తరువాత ఈ పథకం సాంకేతికపరంగా సాధ్యం కాదని నాబార్డు తెలియచేసింది.

(సి) లేదండి. ఇప్పటివరకు గోవిందపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకానికి నిధులు మంజూరుచేయలేదు.

(డి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. బ్రహ్మయ్య: మేడమ్, కడపజిల్లాలోని పనగలూరు మండలంలో గోవిందపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమధానం చెప్పారు. పనగలూరు మండలంలో ఉన్న అప్పర్‌ల్యాండ్‌లో దానికి శాఖాపరంగా ఎక్కడైతే సోర్స్ సెలెక్ట్‌చేశారో అక్కడకు ఆరోజు 10 గ్రామపంచాయితీలనుండి 36 గ్రామప్రజలు వచ్చారు. వారు సెలెక్షన్ చేసిన స్పాట్ అత్తిరాళ్లమడుగువద్ద 3 కిలోమీటర్ల పొడవు, ఒక కిలోమీటర్ వెడల్పుతో ఉన్న జలాశయాన్ని ఆనాడు సెలెక్ట్‌చేశారు. కాని సాంకేతిక ఇంజనీరు వేరే స్పాట్‌ను ఎస్టిమేట్స్‌లో పెట్టినందువల్ల కొంతవరకు తప్పుడు సమాచారం పైవారికి అందిందని భావిస్తున్నాను.
ఉ. 9.40

ఈ సోర్సెస్‌ను సెలెక్ట్ చేయడంలో పొరపాటు జరిగిందని గ్రామ ప్రజలు కూడా చెబుతున్నారు కాబట్టి ఈవిషయంపై రీఇన్వెస్టిగేషన్ చేయడానికి హైదరాబాదు నుంచి ఉన్నత సాంకేతిక ఇంజినీర్లను పంపించి రిపోర్టును తెప్పించుకొని తగు చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మరొక విషయమేమంటే, రాయలసీమలో కడప డ్రౌట్ ఏరియా. పనగలూరు మండలంలో 32 గ్రామాలకు మంచినీటిని అందించేందుకుగాను ట్రాన్స్‌పోర్టేషన్‌కోసం జిల్లా కలెక్టర్‌గారు మొన్న రూ.80వేలు, తర్వాత మరొక రూ .60 వేలు ఖర్చు చేయడం జరిగింది. ఆరేడు వందల అడుగుల లోతు త్రవ్వినా మంచినీరు లభించడం లేదు. సేద్యపునీరు, త్రాగునీటి కొరతలను తీర్చడానికి 1997లో ఈ గోవిందంపల్లి ఎల్.ఐ .స్కీమును ప్రపోజ్ చేయడం జరిగింది. సాంకేతికపరమైన ఇంజినీర్లు ఆరోజు ఒక అయిదు నిమిషాలు కూడా సోర్సెస్‌ను చూడలేదు. కావున మరొకసారి రీఇన్వెస్టిగేషన్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ వున్న అత్తిరాళ్ల మడుగు ఎండిపోయే సమస్యే లేదు, అయిదు వందల సంవత్సరాల నుంచి జీవనాధారంగా వున్న పెద్ద సరస్సు అది, నాలుగు వందల స్క్వేర్ కిలోమీటర్లు వుంటుంది, మాకు కావలసింది

కేవలం 10 క్యూసెక్కు ల నీరు కాబట్టి ప్రతి గ్రామ పంచాయితీకి సేద్యంనీరు, త్రాగునీటి సమస్య తగ్గుతుంది. ఎకరానికి రూ.25 వేల నుంచి 30 వేలు కూడా పడదు. ఇన్వెస్టిగేషన్‌లో లోపం వుంది కాబట్టి మళ్లీ రీఇన్వెస్టిగేషన్ చేసి రిపోర్టు తెప్పించుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

రాయలసీమలో చాలావరకు వరి లాంటి పంటలు పండడం లేదు, కనీసం డ్రై క్రాప్‌కన్నా నీరు వదిలితే చాలు. దాదాపు 2500 ఎకరాలు పది గ్రామ పంచాయితీల్లో నీళ్లు లేక పంటలు పండకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పనగలూరు అప్పర్ ల్యాండ్ కు సంబంధించి చాలా దారుణమైన పరిస్థితులున్నాయి. మంత్రిగారు కూడా దీన్ని పరి శీలించడం జరిగింది. ఇప్పటికే రాయలసీమ వెనకబడి వున్న ప్రాంతం . 10 గ్రామ పంచాయితీల్లో 32 గ్రామాలున్నాయి, వారికి కనీసం నిమ్మ, గ్రౌండ్‌నట్ లాంటి డ్రై క్రాప్స్ వేసుకోవడానికైనా నీటి వసతి కల్పిస్తే బాగుంటుంది. కలెక్టర్‌గారు ఎనిమిది బోర్లు వేయించారు, ఆరు వందల అడుగులు వేసినా నీరు రాలేదు, పొగ వస్తోంది, జియాలజిస్టులు చాలా కట్టుదిట్టమైన పరిస్థితుల్లో వేసినా నీళ్లు రాలేదు. కావున ఈ సమస్య తీవ్రతను గుర్తించి, ఇంతకుముందు జరిపిన ఇన్వెస్టిగేషన్‌లో లోపం వుంది కాబట్టి మళ్లీ రీఇన్వెస్టిగేషన్ చేయించి ఈ స్కీమును మంజూరు చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్:- మేడమ్ స్పీకర్, నాబార్డు వారు ఈ స్కీమును స్వయంగా 1999లో నవంబర్ నెలలో 4, 5 తారీఖుల్లో పరిశీలించడం జరిగింది. రెండు రోజులు ఆ ప్రాంతంలో పర్యటించారు. వారి సమగ్ర నివేదిక ప్రకారం, ఇది వయబుల్ కాదని చెప్పి వారు నిరాకరించారు. వారు నిరాకరించడానికి కొన్ని కారణాలు తెలిపారు. నాబార్డువారు ఈ ప్రాంతాన్ని సందర్శించి, చెయ్యేరు నదిలో నవంబర్‌లో కూడా నీరు ఉండడం లేదు, కావలసిన 32 క్యూసెక్కుల నీళ్లు నదిలో లేవని చెప్పడం జరిగింది . 16 ఊట బావుల మధ్య 200 మీటర్స్ దూరం వుండాలి కాబట్టి, పైగా 8 కి .మీ . పివిసి పైపు లైన్ వేయవలసి వుంటుందని, అధిక వ్యయంతో కూడుకుని వుంటుందని వారు కాలువ ఎనిమిది కిలోమీటర్లు పోవలసివుంటుంది, ఈ విధంగా దూరం వుండడం వల్ల నీరు ఆవిరి కావడం, భూగర్భంలో కూడా నీరు ఇంకిపోవడానికి అవకాశం వున్నందున ఇది సాధ్యం కాదని నాబార్డు వారు సమగ్ర రిపోర్టు ఇవ్వడం జరిగింది.

శ్రీ పి .బ్రహ్మయ్య:- అధ్యక్షా, నాబార్డు ఇంజినీర్లు ఆరోజు అక్కడికి వచ్చినపుడు ప్రజలనుగాని, రైతులనుగాని సంప్రదించలేదు. పైపు లైనుకు సంబంధించి టెక్నికల్‌గా తప్పుడు సమాచారం యిచ్చారు. మెయిన్ పైపు లైన్ ఒకటిన్నర కిలోమీటరు నుంచి రెండు కిలోమీటర్లు మాత్రమే వుంటుంది, మిగతా ఆరు కిలోమీటర్లు ఓపెన్ కెనాల్. బావుల నుంచి మోటార్ వరకున్న డిస్టెన్స్‌ను తీసుకుని కాలిక్యులేషన్ చేశారు, నాబార్డు వారు చేసిన ఇన్వెస్టిగేషన్ పొరపాటుగా వుంది కాబట్టి దీనిపై రీఇన్వెస్టిగేషన్ చేసి స్కీమును మంజూరు చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె .ఇ.ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఈ 16 ఊట బావులు అవసరం లేదు, అదేవిధంగా 8 కి.మీ. పైపులైన్ కూడా అవసరం లేదని అంటున్నారు కాబట్టి ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరొకసారి రీఎక్జామిన్ చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

## ఆస్థిపన్ను స్వయం నిర్ధారణ

**క్వశ్చన్ నెం .114(422)**

సర్వశ్రీ డా .వై.ఎస్ .రాజశేఖర్ రెడ్డి, పి .జగన్‌మోహన్‌రావు(బొబ్బిలి), కె.ఆర్ .సురేష్‌రెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు), ఎన్ .వరదరాజుల రెడ్డి(ప్రొద్దుటూరు), టి .జీవన్‌రెడ్డి, డి.ఎస్.రెడ్యానాయక్(డోర్నకల్),
ఎ .విఠల్‌రెడ్డి(రామాయంపేట), బి .సారయ్య(వరంగల్), ఎన్.ఇంద్రసేనారెడ్డి.

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ ఎటువంటి తదుపరి విస్తరణలు లేకుండా యాభై సంవత్సరాల క్రింద నిర్మించిన ఇళ్లకు కూడా ఆస్తి పన్ను స్వయం నిర్ధారణ పేరుతో హైదరాబాదు నగర ప్రజలను బాధిస్తున్న మాట వాస్తవమేనా?

బి) యజమాని నివశిస్తున్న ఇళ్ల విషయంలో, స్వయం నిర్ధారణ పత్రాలు గురించి పట్టుబట్టకుండా, ప్రస్తుత రేట్ల చొప్పున ఇంటి పన్నును వసూలు చేయవలసిందిగా ప్రభుత్వం హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌కు ఆదేశాలను ఇచ్చిందా?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి(శ్రీ ఎన్.ఎండి.ఫరూక్)

ఎ) లేదండీ

బి) 1955, హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ చట్టం, 212 విభాగం క్రింద, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ ఆస్తి పన్నును నిర్ధారిస్తారు. హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ అనుసరించిన ఇంటి పన్ను స్వయం నిర్ధారణ పథకం స్వచ్ఛంద స్వభావమైనది. ఈ పథకం ద్వారా హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ కమీషనరు, ఆస్తి వివరాల గురించి తగిన సమాచారం దాఖలు చేయవలసిందిగా ఇంటిలో నివశిస్తున్న యజమానిని లేదా ఆక్రమణదారుని కోరారు. సమాచారాన్ని సమకూర్చేటపుడు ఆస్తిపన్ను స్వయం నిర్ధారణ చేయడానికి ఇళ్ల యజమాని/ ఆక్రమణదారునికి ఒక అవకాశం ఇవ్వడమైనది. ఇంటి యజమాని లేదా ఆక్రమణదారుని నుంచి సమాచారాన్ని కోరడానికి హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ చట్టం, 213 విభాగం క్రింద కమీషనరుకు అధికారం వుంది.

శ్రీ ఎ .విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ స్కీము ప్రవేశ పెట్టిన తర్వాత ట్యాక్స్ చెల్లింపుదారులు సుమారు 5.35 లక్షలు వున్నట్లు చెప్పారు, అందులో 16500 మంది సెల్ఫ్ అసెస్‌మెంట్ డిక్లరేషన్ చేశారు. మిగతా వారి గురించి ఏమి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలి . మిగతా వారు ట్యాక్స్ చెల్లించడానికి పోతే మీరు సెల్ఫ్ అసెస్‌మెంట్ డిక్లరేషన్స్ ఇవ్వలేదు కాబట్టి ట్యాక్స్ తీసుకోమని మున్సిపల్ అధికారులు అంటున్నారు. ఈ సెల్ఫ్ అసెస్‌మెంట్ పత్రాలు దాఖలు చేసిన వారి దగ్గరకు పోయి మీరు దాఖలు చేశారా? లేదా? అని వేధిస్తున్నారు అధికారులు . ఎప్పుడో కట్టిన పాత ఇళ్ల గురించి కూడా సెల్ఫ్ అసెస్‌మెంటు అడుగుతున్నారు. పాత ఇళ్లు కాబట్టి ఇంతకుముందు వున్న పద్ధతుల్లోనే ట్యాక్స్ తీసుకుంటారా? ఆక్రమణదారులు కూడా సెల్ఫ్ అసెస్‌మెంట్ చేయడానికి మీరు అవకాశం ఇచ్చారు, దీని వల్ల ఫలితాలు రావు, యజమానులైతేనే సరైన సెల్ఫ్ అసెస్‌మెంట్

యిస్తారు, ఆక్రమణదారులకు ఈ అవకాశం ఇస్తే వేరే చెడు పరిణామాలు వుంటాయని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇంతవరకు దీని వల్ల సత్ఫలితాలు వచ్చాయా? మినిష్టర్‌గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్ .ఎండి.ఫరూక్:- మేడమ్ స్పీకర్, ఈ చట్టాన్ని 1992-93లో గౌరవనీయులైన విజయభాస్కర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ప్రవేశపెడుతూ ఈ స్లాబు సిస్టమ్‌ను పెట్టారు. ఓల్డ్ సిటీలో అయితే స్కేర్ ఫీట్‌కు మూడు రూపాయల నుంచి నాలుగు రూపాయల వరకు, బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్ ఏరియాలకైతే పది నుంచి పన్నెండు రూపాయలు పెట్టడం జరిగింది. ఈవిధంగా పెట్టినపుడు ఇది కొన్ని వేల రూపాయలు చెల్లించవలసి వస్తుందని చెప్పి ట్రెజరీ బెంచెస్‌లో వున్నవారు, రెసిడెన్షియల్ ఏరియాల వాళ్లు గగ్గోలు పెట్టారు. ఆతర్వాత రెసిడెన్షియల్ ఏరియాల వాళ్లు ఈవిషయంపై హైకోర్టుకు వెళ్లారు. ప్రభుత్వం ప్రొసిజర్ ఫాలో కావడం లేదని, ఇందులో ప్రభుత్వం జోక్యం కల్పించుకుని కలెక్టర్ ద్వారా ఈ అసెస్‌మెంట్ ను చేయించడం మంచి పద్ధతి కాదని, మున్సిపల్ యాక్ట్ ప్రకారం కమీషనర్‌కు హక్కు వుందని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళితే , స్టే వెకేట్ కాకపోవడం వల్ల ఆ కేసు 1998 వరకు నడిచింది. గౌరవ ముఖ్యమంత్రిగారు చంద్రబాబునాయుడు గారు వచ్చిన తర్వాత ఇది మంచి పద్ధతి కాదని చెప్పి, కమర్షియల్ గాని, నాన్ కమర్షియల్ గాని, ఎంత ప్లింత్ ఏరియా వుంది, ఆర్‌సిసి స్లాబ్ వుందా? మొదలైన వివరాలను తెలుపుతూ సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసుకోవాలని నగర ప్రజలను కోరడం జరిగింది, దీనిగురించి ఎటువంటి కాంప్లెయింట్ రాలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి .నాగేందర్:- ఇది చాలా ముఖ్యమైన విషయం, సమగ్రంగా చర్చించాలి, దయచేసి ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి.

MADAM SPEAKER: Question No.114 (422) is ***postponed*** at the request of the Members concerned.

## జర్నలిస్టులకు సదుపాయాలు

## క్వశ్చన్ నెం .115(551)

**సర్వశ్రీ ఎ.వి .సూర్యనారాయణ రాజు, గద్దె బాబూరావు (చీపురుపల్లి), శీతంసెట్టి వెంకటేశ్వరరావు, కె.కోటేశ్వరరావు :** గౌరవనీయులైన సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) విలేఖరులకు బస్సు రాయితీలు, ఇళ్ల స్థలాల మంజూరు, హడ్కో ద్వారా ఇళ్ల నిర్మాణం కోసం రుణాలను పునరుద్ధరించడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా వుందా?

బి) అయితే, ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో వుంది?

సి) ఈ పథకానికి సంబంధించిన వివరాలను శాసనసభలో వుంచుతారా?

**సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి( శ్రీ ఎస్ .శివప్రసాద్);** అధ్యక్షా, జర్నలిస్టులకు బస్సుల్లో రాయితీలు, ఇళ్ల స్థలాల మంజూరు, హడ్కో నుంచి గృహనిర్మాణ రుణాల మంజూరుకు సంబంధించి ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఏమైనా వున్నాయా? అని అడిగారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అక్రిడిషన్ కలిగిన జర్నలిస్టులకు,ప్రెస్ ఫోటోగ్రాఫర్స్‌కు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆయా పట్టణాలు, నగరాలలో ఉచితంగా రాష్ట్రమంతటా 2/3 వంతు రాయితీలు, మండల స్థాయిలో జర్నలిస్టులకు జిల్లా అంతా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఎపిఎస్ఆర్‌టిసి కల్పిస్తోంది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో, కలెక్టర్‌గారు అర్హత, లభ్యత తదితర నిబం ధనల మేరకు కేటాయించడం జరుగుతుంది. రాష్ట్ర రాజధాని నగరంలో మొదటి దశలో 1.5 ఎకరాలు, రెండవ దశలో 25 ఎకరాలు, మూడవ దశలో రంగారెడ్డి జిల్లాలో 60 ఎకరాలు, ప్రెస్ ఫోటోగ్రాఫర్స్‌కు రెండు ఎకరాలు కేటాయించారు. జిల్లాల్లో అర్హత, లభ్యతనుబట్టి ఆయా సంవత్సరాల్లో భూమిని కేటాయించడం జరుగుతుంది. ఈమేరకు రెవెన్యూ శాఖవారు మెమో నెం .7175127/ఎఎస్ఎన్, 1/1/92/4 జారీ చేయడం జరిగింది. హడ్కో నుంచి రుణాలు కల్పించే ప్రతిపాదనలు ఏవీ లేవు . కాని సమాజానికి దశ, దిశ నిర్దేశకులైన పత్రికల వాళ్లకోసం ఏ సహాయం చేయడానికైనా ప్రభుత్వం ముందు ఉన్నదని తెలియజేస్తున్నాను.

ఉ. 9-50

శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు:-అధ్యక్షా, ఈ ప్రశ్నలో జర్నలిస్టులకు బస్సులలో రాయితీ పునరుద్ధరణ, ఇళ్ల స్థలాల మంజూరు, హడ్కో ద్వారా గృహ నిర్మాణానికి రుణ మంజూరు ప్రతిపాదనలు లేవని మంత్రిగారు అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి గృహాలను నిర్మించాలని కోరుతున్నాను. అలాగే చిన్న పత్రికల జర్నలిస్టుల విషయంలో కూడా జిల్లాల్లో డి.పి.ఆర్.ఓ.లు కూడా చిన్నచూపు చూడడం జరుగుతున్నది. అందుచేత వాళ్లు కూడా జర్నలిస్టులే కాబట్టి వారికి కూడా ఇవన్నీ వర్తింప చేయాలని కోరుతున్నాను. అలాగే జిల్లా స్థాయిలో వున్న జర్నలిస్టులే గాకుండా మండల్ స్థాయిలో వున్న వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు, ఇళ్ల నిర్మాణం కూడా ఇందులో చేర్చాలని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. జంట నగరాలలోను, జిల్లా స్థాయిలోను ఇంతవరకు ఎంత మంది జర్నలిస్టులకు ఈ సౌకర్యాలు వర్తింప చేశారు? ఇంకా ఎంత మందికి ఏ అర్హత ప్రాతిపదికగా మంజూరు చేస్తారు?

శ్రీ ఎస్. శివప్రసాద్:- అధ్యక్షా, ప్రశ్న ఇంకో రూపంలో వస్తే వారికి తగిన సమాచారం ఇవ్వడానికి నేను సిద్ధంగా వున్నాను.

సర్వశ్రీ ఎం.వి. మైసూరారెడ్డి, జె.సి. దివాకర్‌రెడ్డి(తాడిపత్రి), శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి)

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ ) కడప జిల్లా, చిట్వేల్ మండలంలోని నగరిపాడు వద్ద గుంజన నదిపై, పంచాయతీరాజ్‌కు సంబంధించిన ఆర్. ఆర్.ఎం గ్రాంటు క్రింద రూ. 15 లక్షల వ్యయంతో కాజ్‌వే నిర్మించుటకు టెండర్లను పిలిచి, ఆ పనిని ఒక కాంట్రాక్టరుకు కేటాయించిన మాట వాస్తవమేనా?

బి) పై టెండర్లను రద్దు చేసి, రాజంపేట డివిజన్, నాబార్డు ఆర్.ఐ.డి.ఐ. క్రింద అంచనా వ్యయానికి మించి 18.90 అధిక ఖర్చు చొప్పున మరో కాంట్రాక్టరుకు కేటాయించిన మాట కూడా వాస్తవమేనా?

సి) సదరు కాజ్‌వే నిర్మాణం పూర్తి అయినదా?

ముఖ్యమంత్రి తరపున సమాచార శాఖా మంత్రి ( శ్రీ ఎన్. శివప్రసాద్)
ఎ) అవునండీ.
బి) అవునండీ.
సి) అవునండీ.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు మూడు ప్రశ్నలకు సమాధానం అవునండీ అన్నారు. అది ఎలా వున్నదంటే ' అందరు శ్రీ వైష్ణవులే, గంపలోని రొయ్యలు ఎక్కడ పోయాయి ' అన్నట్లు వున్నది. గుంజన నది మీద రెండు కాజ్‌వేల నిర్మాణానికి ఒకే సమయంలో రు. 15 లక్షలు మంజూరు అయ్యాయి. ఒక కాజ్‌వే ఆర్.ఆర్.ఎం. గ్రాంటు క్రింద మంజూరు అయిన కాజ్‌వేను కాంట్రాక్టరుకు అప్పగించిన తరువాత కాన్సిల్ చేసి నాబార్డు నిధుల క్రింద దాదాపు ర్లు 53 లక్షలకు అంచనాలు వేసి మరల 18.90 శాతం అధికంగా ఇచ్చి దగ్గర, దగ్గర ర్లు 70 లక్షలకు ఈ పని చేయించినారు అంటే రు. 40 లక్షల రూపాయలకు పైన ప్రభుత్వ ధనం దుర్వినియోగమైన దానిపైన ఏమి చర్యలు తీసుకుంటారు? కావాలంటే అధికార పత్రాలను స్పీకర్‌గారికి సంపిస్తాను. ఇంకా ఎక్కడెక్కడ ఇలాంటి అవకతవకలు జరిగాయి? వాటిని పరిశీలించే దానికి హౌస్ కమిటీని వేస్తారా? పూర్తి సాక్ష్యాదారాలను స్పీకర్ ద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను. ఆర్.ఆర్.ఎం. గ్రాంటు క్రిందత యారైన అంచనా, ఆర్.ఐ.డి.ఐ. క్రింద తయారైన అంచనా గవర్నమెరట్ ఆర్డరు పంపిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పేపర్స్ పంపించడం జరిగింది)

శ్రీ ఎన్. శివప్రసాద్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు వాగు మీద నిర్మించబడిన కాజ్‌వేల గురించి చెబుతూ ఒ క కాజ్‌వే రు. 15 లక్షలతో పూర్తి చేయబడి, రెండవ కాజ్‌వేను రు. 15 లక్షలతో అంచనా వేసి దానిని తిరిగి నాబార్డు క్రింద ఎందుకు మంజూరు తీసుకున్నారని అన్నారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు చాలా కన్‌ఫ్యూజన్‌గా వున్నారు. చిట్వేల్ మండలంలోని నగరిపాడు వద్ద గుంజన నది మీద ఆర్.ఆర్.ఎం. గ్రాంటు క్రింద రు. 15 లక్షల అంచనాతో ఒక కాజ్‌వేకు టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్‌కు కూడా అప్పగించడం జరిగింది. కాంట్రాక్టర్ పని చేయకుండా, అగ్రి□మెంట్ ఎంటర్ గాకుండా దానిని రద్దు చేయించుకున్నారు. రద్దు చేయించుకున్న తరువాత ఆదే కాజ్‌వే అంచనాను ఎస్కలేట్ చేసి నాబార్డు నిధుల క్రింద రు. 53 లక్షలకు శాంక్షన్ చేసి మరల టెండర్లు పిలిచినప్పుడు 18.90 శాతం అధికంగా వేశారు. అంటే దగ్గర, దగ్గర రు. 40 లక్షలు ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిపోయింది. రు. 15 లక్షలతో పూర్తి కావలసిన కాజ్‌వేను రు. 30 లక్షలకు చేస్తున్నారు. అది తెలుగుదేశం కార్యకర్తలు బినామీ పేర్లతో చేసుకున్నారు. దీని వలన తెచ్చిన అప్పు దుర్వినియోగం అయిపోయింది. హౌస్ కమిటీ వేసి ఏదయినా చర్య తీసుకుంటారా? అన్ని ప్రశ్నలకు మంత్రిగారు అవునండీ అని ఒప్పుకున్నారు.

శ్రీ ఎన్. శివప్రసాద్:- అధ్యక్షా, ఈ కాజ్‌వేలో ఎలాంటి అవకతవకలుజరగలేదు. ఇది పారదర్శకంగానే టెండర్లు పిలిచారు. ఎవరికి నామినేషన్ బేసిస్ మీద చేయలేదు. రు. 15 లక్షలతో మంజూరు చేయబడిన కాజ్‌వే ఆ నాడు డబ్బు సరిపోనందున ఆ కాజ్‌వే కట్టే చోట పొట్టిమానువాగు, ముస్తేరువాగు, కండలేరు వాగు ఈ మూడు వాగులు కలుస్తున్న చోట బ్రిడ్జ్ కట్టే ప్రదేశంలో బ్రిడ్జ్ విడ్త్ 60 మీటర్లకంటే ఎక్కువ వుండడం వలన మొదట మంజూరు చేయబడ్డ రు. 15 లక్షలు కేవలం మూడు మీటర్ల విడ్త్‌లో 18 వెంట్స్‌కు అంచనా తయారు చేశారు. పార్షియల్‌గా అబెట్‌మెంట్‌కు, పియర్స్‌కు, పౌండేషన్‌కు మాత్రమే సరిపోతుందని అంచనా వేయడం వలన ఆ విడ్త్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పియర్స్ అక్కడున్న వాగు ఫ్లో కనీసం 2.3 మీటర్ల కంటే విడ్త్ వుండాలి కాబట్టి ఈ రు. 15 లక్షలు ఆ విడ్త్‌కు , ఆ హైట్‌కు, ఆ ఫ్లోకు సరిపోనందున టెండర్స్ పిలిచినప్పటికి కూడా రద్దు చేసి తిరిగి నాబార్డు నుంచి దానికి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ రు. 10 లక్షలకు తీసుకున్న తరువాత టెక్నికల్ ఎస్టిమేషన్ తయారు చేసి 4-3-98 నాడు రు. 58 లక్షలకు టెక్నికల్ శాంక్షన్ ఇచ్చారు. అదే విధంగా టెండర్స్ కూడా పిలిచారు. 11-3-98న టెండర్స్ రిసీవ్ చేసుకోవడం జరిగింది. టెండర్స్‌లోమూడు పార్టీలు పాల్గొన్నాయి. మూడు పార్టీలు వారి, వరి ఇష్టంగా టెండర్స్ కోట్ చేశాయి. చివరకు లెస్ కోట్ చేసిన విశ్వనాథరెడ్డి కి 18.9 శాతానికి 18-4-98 నాడు ఆమోదించడం జరిగింది. ఆ పని 11-6-98 నాడు 60 మీటర్ల కాజ్‌వే దాపు 4.63 మీటర్ల ఎత్తుతో 5.3 మీటర్లు ఒక్కొక్క వెంట్ విడ్త్‌తో 10 వెంట్లు నిర్మించడానికి రు. 58 లక్షల అంచనాతో వారికి ఇచ్చారు. 11-6-98 నాడు వారికి పని అప్పగించడం జరిగింది. అగ్రిమెంట్ ప్రకారం ఒక్క సంవత్సరంలో పూర్తి చేయవలసిన పని 10-6-99 నాటికి పూర్తి చేయడం జరిగింది. అయితే ఇందులో గౌరవసభ్యులు రు. 58 లక్షల అంచనా రు. 78 లక్షలకు పెరిగిందని చెప్పారు. ఆ రు. 78 లక్షలు పెరగడానికి ఒరిజనల్ అంచనా రు. 58 లక్షలు అయినప్పుడు 18.9 శాతం ఎక్సెస్‌తో టెండర్ ప్రీమియం వల్ల మాత్రమే రు. 10,50,000లు పెరిగింది. దాని తరువాత కొంత క్వాలిటీస్ పెరగడం వలన రు. 8,50,000 కాంక్రీట్ క్వాలిటీస్ పెరగడం వలన రు. 1.00.000లకు అక్కడ ఎర్త్ వర్క్, ఎస్కలేషన్ వలన దాదాపు రు. 20 లక్షలు ఈ విధంగా ఎక్సెస్ ఎమౌంట్ కావడం జరిగిందని తెలియజేస్తున్నాను. నామినేషన్ ఇవ్వడంలో ఎలాంటి అవకతవకలు కానీ, ఎలాంటి ఫేవరిజం కానీజరగలేదు. టెండర్స్ పద్ధతి ప్రకారంగానే పని వారికి ఎంట్రెస్ట్ చేస్తే నాణ్యత గల వర్క్‌తో పూర్తి చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- రు. 78 లక్షలకు పెరిగిందని మంత్రిగారు క్లియర్‌గా చెబుతున్నారు. సాంకేతిక నిపుణులు ఏ విధంగా రు. 15 లక్షలకే అంచనా ఇచ్చారు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- రు. 40 లక్షలు దుర్వినియోగం అయింది కాబట్టి ఈ ప్రశ్నను వాయిదా వేయండి.

మేడమ్ స్పీకర్:- ఆయన సిగ్నిటరీ కాబట్టి వాయిదా వేయమని ఆయన చెప్పాలి. మీరు ఎలా చెబుతున్నారు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- మా ప్రాంతానికి సంబంధించినది కాబట్టి అడుగుతున్నాను.

మేడమ్ స్పీకర్:- అలాగే. మెంబరు అభ్యర్థన మేరకు వాయిదా వేస్తున్నాను.

ప్రశ్న నెం.118 (239)

## బుద్ధపూర్ణిమ ప్రాజెక్టుకు స్వయంపాలక సంస్థ

సర్వశ్రీ గద్దె బాబురావు, ఎన్. ఆంజనేయులు, సి. ముత్యంరెడ్డి, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, డి. ఉమామహేశ్వరరావు, ఎ.వి. సూర్యనారాయణరాజు, పి. రఘునాథరెడ్డి, శ్రీమతి పి. వరలక్ష్మి,

గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) ప్రభుత్వం, హుస్సేన్‌సాగరు చెరువును సమగ్రంగా అభివృద్ధి పరచేందుకు బుద్ధపూర్ణిమ ప్రాజెక్టుకోసం స్వయం ప్రతిపత్తి సంస్థనొక దానిని ఏర్పాటు చేయాలని సంకల్పిస్తున్న విషయం వాస్తవమేనా?

బి) అయితే, సదరు పథకం వివరాలను సభాసమక్షంలో ఉంచుతారా?

**పర్యాటక మరియు చక్కెర శాఖ మంత్రి (శ్రీ ఇ. పెద్దిరెడ్డి)**

ఎ) అవునండీ.

బి) అవునండీ. బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ప్రాంతంలో ప్రతిపాదించిన పథకాలను తెలిపే వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది. [ అనుబంధము - 1 ]

శ్రీ గద్దె బాబురావు:- అధ్యక్షా, జంటనగరాలకు వారధిలాగా దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రకృతితో సిద్ధమైన సరస్సు హైదరాబాదులో వున్నదా, అంటే అవునండీ అని మంత్రిగారు సమాధానం ఇచ్చారు. హుస్సేన్‌సాగర్‌లో బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు కోసం ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన అథారిటీని ఏర్పాటు చేస్తామన్నారు. దానికి వున్న అధికారాలు ఏమిటి? దేశంలో కానీ, విదేశాలలో కానీ ఇలాంటి టూరిజం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన స్వయం ప్రతిపత్తి కలిగిన అథారిటీ ఏర్పాటు చేసినవి ఏమైనా వున్నాయా?

ఎలా పని చేస్తున్నాయి? దాని వివరాలు చెప్పాలి. ఈ హుస్సేన్‌సాగర్‌లో కోటి రూపాయల వ్యయంతో కదిలే కళావేదికను ఏర్పాటు చేస్తామనే ప్రతిపాదన ఎంతవరకు వచ్చింది? ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు?
ఉ.10.10

రెండవది – ఈ హుస్సేన్ సాగర్ ఇంటర్నేషనల్ పరిమాణాలకు సరిపడిన సరస్సు. ఇక్కడ వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయడం కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఏమైనా నెలకొల్పుతారా? లేదూ అంటే ప్రతి సంవత్సరం కానీ, రెండు సంవత్సరాలకు ఒకసారి ఇక్కడ మన రాష్ట్రంలో కేరళ లో మాదిరిగా వాటర్ స్పోర్ట్స్ పెట్టే అవకాశం ఉందా? ఉంటే ఎప్పటి నుంచి స్పోర్ట్స్ ప్రారంభిస్తారు?

శ్రీ ఇ. పెద్ది రెడ్డి:- మేడమ్ స్పీకర్, హైదరాబాదు నగరానికి మంచినీరు అందించడానికి నిర్దేశించిన గండిపేట, ఉస్మాన్‌సాగర్, హుస్సేన్ సాగర్, మీరాలం ట్యాంక్ ఈ విధంగా ఉన్నటువంటి ప్రముఖ జలాశయాలలో హుస్సేన్ సాగర్ ఒకటి. దురదృష్టవశాత్తు అంత పవిత్రమైన మంచినీరును మనం ఉపయోగించుకోకుండా లేక్‌ను నిర్లక్ష్యం చేయడం వల్ల చాలా పొల్యూట్ అయ్యి చుట్టుపక్కల ప్రాంతం అంతా దుర్గంధం అయిన పరిస్థితి ఏర్పడిన సందర్భంలో ఈ హుస్సేన్ సాగర్ లేక్‌ను, దాని పరిసర ప్రాంతాలను ఇంకా ఫర్దర్‌గా ఎన్‌క్రోచ్‌మెంట్ కాకుండా పూర్తి స్థాయిలో ప్రొటెక్ట్ చేయాలని చుట్టుపక్కల వీలయినంత వరకు పర్యాటకులను ఆకర్షించే విధంగా, ఎన్విరాన్‌మెంట్ కాలుష్యం లేకుండా, మంచి వాతావరణం ఉండే విధంగా ఈ ప్రాజెక్టును నెలకొల్పాలనే ఆలోచనా విధానంతో వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ ఎడా కన్సల్టన్సీ ద్వారా వారు ఇచ్చిన రిపోర్టుల మేరకు అక్కడ ఉన్న పొటెన్షియాలిటీని దృష్టిలో పెట్టుకుని ఒక ప్రముఖ కన్సల్టెంట్ చార్లెస్ కొరియను అపాయింట్ చేయడం జరిగింది. వారి ఆధ్వర్యంలో అనేకమైన ప్రాజెక్టులను వారు ప్రతిపాదించడం జరిగింది. దీనిని మానిటర్ చేయడం కోసం ఒక అథారిటీ ఉంటే బాగుంటుందని – ఎందుకంటే అక్కడ ఇరిగేషన్ డిపార్టుమంట్, మునిసిపల్ డిపార్టుమెంట్, హుడా, టూరిజం ఈ విధంగా రకరకాల డిపార్టుమెంటులుఉన్నాయి కనుక అన్ని డిపార్టుమెంటులను కో ఆర్డినేట్ చేస్తే ఈ మెగా ప్రాజెక్టు సూపర్‌వైజ్ చేయడం కోసం ఒక కంట్రోలింగ్ అథారిటీ ఉంటే బాగుంటుందని ఆ ఆలోచనా విధానంతో 1998 లో సి.ఎస్ అధ్యక్షతన బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ అథారిటీకి పూర్తి అధికారాలు ఇవ్వాలి అన్నప్పుడు ఈ పవర్స్ అన్నీ సంక్రమింప చేయాలి అనుకున్నప్పుడు మనకు ఎ.పి అర్బన్ డెవలప్‌మెంట్ యాక్ట్ 1975 అడ్డు ఉంది కనుక దానిని ఎమెండ్‌మెంట్ చేసుకుని ప్రత్యేకమైన శాంక్టిటీ ఇచ్చి ఈ పవర్స్ అన్నీ కూడా ఈ అథారిటీకి హేండోవర్ చేయడానికి ప్రతిపాదన ఈనాడు ఎమ్.ఎ అండ్ యు.డి సెక్రటేరియట్‌లో ఆ వర్క్ జరుగుతోందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నా ను. ప్రశ్న వరకూ సమాధానం అయితే ఎగ్జాక్ట్‌గా ఇదే. కానీ అడిషినల్‌గా కొంత సమాచారం బాబూరావు గారు అడిగారు. ఆ రకంగా అనేకమైన ప్రాజెక్టులు ఇప్పటికే టేకప్ చేయడానికి 19 ప్రాజెక్టులు ఐడెంటిఫై చేసుకుని వాటి అన్నిటి కాన్షస్‌నెస్ కొరకు ఓపెన్ అడ్వర్టయిజ్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అందుకు గానూ 187 అప్లికెంట్సు వారియొక్క ఇంటరెస్ట్ చూపెడుతూ అప్లయ్ చేసుకోవడం జరిగింది. వాటిని అన్నిటినీ స్క్రుటినైజ్ చేసుకుని, టెక్నికల్ బిడ్స్ కానీ, కమర్షియల్ బిడ్స్ కానీ వాటి కొరకు ఇవ్వాళ ప్రీ క్వాలిఫికేషన్ ప్రాసెస్‌లో అర్హత కలిగిన వారికి కన్సల్టెంట్ ద్వారా మానిటర్ చేస్తున్నాము. స్క్రుటినైజ్ చేస్తున్నాము. రెండు, మూడు నెలలలో చాలావరకు ఈ ప్రాజెక్టులు గ్రౌండింగ్ కావడానికి అవకాశం ఉంది. వాటర్ స్పోర్ట్స్ కూడా కండక్ట్ చేయాలని అదే విధంగా పొల్యూటెడ్ వాటర్ కూడా ప్యూరిఫై చేయడం కోసం అవసరం అయితే బయో టెక్నాలజీ ద్వారా వాటర్‌ను ప్యూరిఫై చేసే ప్రయత్నాలు ప్రభుత్వ పరంగా చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## కృష్ణాజిల్లాలోని తారకరామ ఎత్తిపోతల పథకం

ప్రశ్న నెం .119(947)

శ్రీ డి.వి. బాలవర్థనరావు(గన్నవరం): గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా?

(ఎ) విజయవాడ ధర్మల్ విధ్యుత్ కేంద్రంలో వినియోగించిన నీటితో కృష్ణా జిల్లా ఇబ్రాహింపట్నం, మైలవరం, విజయవాడ గ్రామీణ, టంగుటూరు, నిజపులపాడు, ఆగిరిపల్లి, గన్నవరం మండలాలలోని 64 గ్రామాలలో ఉన్న సుమారు 36 వేల ఎకరాలకు సాగున్నీటి సౌకర్యం కల్పించేందుకు తారకరా ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని ప్రతిపాదించిన విషయం నిజమేనా?

(బి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

(సి) వివరాలను సభా సమక్షంలో ఉంచుతారా?

**భారీపరిశ్రమల శాఖామంత్రి (శ్రీ కె. విద్యాదర రావు)**

(ఎ) అవునండి, కృష్ణా జిల్లాలోని 64 గ్రామాలకు సంబంధించిన 56,000 ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు తారక రామ ఎత్తి పోతల సాగునీటి పథకాన్ని ప్రతిపాదించడమయింది.

(బి) లబ్దిదారులు వారి వాటా మొత్తంగా ఎకరా ఒక్కింటికి రూ.3500/- లు చెల్లించాలన్న షరతుకు లోబడి ఈ పథకానికి 30-7-1996 తేదీ గల సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి (సాగునీరు-2) శాఖ ఎంఎస్.నెం .104 జి.ఓ.లో రూ.55.88 కోట్లకు పరిపాలనా ఆమోదాన్ని ఇవ్వడమైంది. విరాళాలు అందనందున ఈ పథకాన్ని ప్రారంభించడంలో జాప్యం జరుగుతున్నది. లబ్దిదారలు నుండి వచ్చే విరాళాల కోసం వేచి ఉండకుండా ప్రధాన పనులు, 6.25 కి.మీ. వరకు కుడి ప్రధాన కాలువ త్రవ్వకం పనులతో రూ.500 లక్షల వ్యయం అయ్యే 1వ దశ పనిని చేపట్టేందుకు 2-6-1999 తేదీగల సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి (సాగునీరు-2) శాఖ ఎంఎస్.నెం .102 జి.ఓ. లో అనుమతిని ఇవ్వడమయింది.

(సి) పథకం వివరాలుః

1. ఆయకట్టుః 56,000 ఎకరాలు
   (నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద మొదట్లో ప్రతిపాదించిన 44,349 ఎకరాల ఆయకట్టు చిట్ట చివరి ఆయకట్టు ప్రస్తుతం వున్న చెరువుల క్రింద 11,651 ఎకరాలు)
2. లబ్ధిపొందిన జిల్లా కృష్ణా.
3. లబ్ధిపొందిన మండలాలు/గ్రామాలు

| మండలం పేరు | గ్రామాల సంఖ్య |
|---|---|
| 1. ఇబ్రాహీంపట్నం | 2 |
| 2. జి.కాండూరు | 22 |
| 3. విజయవాడ గ్రామీణ | 12 |

4. గన్నవరం 14
5. టంగుటూరు 4
6. బాపులపాడు 6
7. అగిరిపల్లి 3
8. మైలవరం 1

-----------

మొత్తం గ్రామాలు 64

------------

4. వినియోగం కోసం ప్రతిపాదించిన పరిమాణం 3 టి.ఎం .సీ. లు

5. వనరు : విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వచ్చే నీరు.

మొత్తం హార్స్ పవర్ : 11395 హార్స్ పవర్ అవసరం .

6. <u>ఎడమ కాలువ</u>:

పొడవు : 52.50 కి.మీ.

ఎత్తిపాత : 21.50 ఎంటి/5 దశలు

ఆయకట్టు : 42,600 ఎకరాలు.

7. <u>కుడికాలువ</u>:

పొడవు : 25.74 కి.మీ.

ఎత్తిపోత : 31.20 ఎంటి/ 5 దశలు

ఆయకట్టు : 13,400 ఎకరాలు.

<u>పని ప్రస్తుత దశ</u>:

1. కుడి ప్రధాన కాలువ:
   0.0 నుండి 1.6 కి.మీ. వరకు త్రవ్వకం జరుగుతున్నది.
2. ప్రధాన రెగ్యులేటర్ నిర్మాణంలో ఉంది.
3. 1వ నెంబరు బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్నది.

ప్రాజెక్టును పూర్తి చేయడానికి నిర్ణయించిన కాల పరిమితి : మూడు (3) సంవత్సరాలు

శ్రీ డి.వి. బాలవర్థన రావు:- అధ్యక్షా, మొట్టమొదట ఈ చట్ట సభలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కృష్ణా జిల్లా మెట్ట ప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు చుట్టుపక్కల భూములకు సాగునీరు అందించడానికి అలాగే చెరువుల క్రింద సాగు అయ్యే భూములను స్టెబిలైజ్ చేయడానికి అని చెప్పి తారకరామ ఎత్తిపోతల పథకం మొదలు పెట్టడం జరిగింది. వి.టి.పి.ఎస్ రిటర్న్డ్ వాటర్ ఉపయోగించుకోవడానికి 1996 లో అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ జరిగింది.

ఆరోజు దాదాపు రు.5.00 కోట్లు ఇచ్చి కుడి కాలువకు 6 కి. మీ వరకు పని చేయడం జరిగింది. ఈరోజు లెఫ్ట్ మెయిన్ కెనాల్ క్రింద దాదాపు 43 వేల ఎకరాలు ఆయకట్ ఉంది. 45 గ్రామాలు అలాగే 7 మండలాల్లో ఉన్న రైతులు అందరూ కూడా ఈ ఎడమ కాలువ క్రింద సాగు చేయడానికి నీరు కోసం ఎదురు చూడడం జరుగుతోంది. గన్నవరం నియోజక వర్గంలో 23గ్రామాలు ఉన్నాయి. వీటిని తారకరామ ఎత్తిపోతల పథకం క్రింద ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. ఇతరత్రా సాగు చేసుకునే అవకాశం లేదు. వారికి వర్షాధారం మీద సాగు కావలసిందే. మొన్న రాష్ట్రం అంతా అధిక వర్షాలు ఉన్నా కానీ గన్నవరం ప్రాంతంలో నీళ్ల లేక ఈ రోజుకూ సరయిన నాట్లు పడని పరిస్థితి ఉంది. అక్కడ బోర్స్ వేయడానికి అవకాశం లేదు. ఈ జీరో బేస్డ్ బడ్జెటులో కొంత ఎమౌంట్ కేటాయించి సాధ్యమైనంత త్వరలో గన్నవరం ప్రాంతానికి రెండవ ఫేజ్‌లో దాదాపు 23 కి. మీ లెఫ్ట్ మెయిన్ కెనాల్ తవ్వితే కూడా గన్నవరం నియోజక వర్గంలో మెయిన్ కెనాల్‌కు నీరు వచ్చే అవకాశం లేదు. రైతులు అందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ సాగు నీరు, త్రాగు నీరు సమస్య ఉంది. తారకరామ ఎత్తిపోతల పథకం క్రింద ఈ నియోజక వర్గంలో వచ్చినట్లయితే అక్కడ ఉన్న ప్రాజెక్టులకు సాగునీరు త్రాగు నీరు అందించడానికి అవకాశం ఉంది. మీ ద్వారా మంత్రి గారిని కోరేది సాధ్యమైనంత త్వరలో ఈ నియోజక వర్గ గ్రామాల్లో సాగు నీరు, తాగు నీరు అందించడానికి కృషి చేయవలసిందిగా కోరుతున్నాను. రేపు వచ్చే జీరో బేస్డ్ బడ్జెటులో దీని కోసం ఎంత ఎమౌంట్ కేటాయించడం జరుగుతుందో తెలియజేయ వలసినదిగా కోరుతున్నాను.

ఉ.10. 20

శ్రీ యం . వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినదాన్ని బట్టి విషయం పట్ల పూర్తి అవగాహన కలిగింది. ప్రభుత్వం ఆల్‌రెడీ ఈ కార్యక్రమం తీసుకోవడానికి ముందుకు వచ్చింది. రైతులు ముందుకు వచ్చి తమ వాటాగా రు. 3,500 కంట్రిబ్యూషన్ యిస్తామని చెప్పారు. ప్రభుత్వం ముందుగా ఖర్చు చేయడం జరిగింది. గౌరవసభ్యులు సహకరించి వారిని మోటివేట్ చేసి కంట్రిబ్యూషన్ యిప్పిస్తే తప్పకుండా ఈ సంవత్సరం బడ్జెట్‌తోబాటు మిగతా కార్యక్రమం కంప్లీట్ చేస్తాము.

ప్రశ్న నం .120( 910 )

## బంజరు భూముల అభివృద్ధి ప్రాజెక్టు

శ్రీమతి ఎన్ రాజ్యలక్ష్మి, శ్రీ జె. సి. దివాకరరెడ్డి, డా. ఎం . వి. మైసూరారెడ్డి: గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) కేంద్రప్రభుత్వం నుండి 100 శాతం గ్రాంటు ద్వారా , పెద్ద ఎత్తున సమగ్ర బంజరుభూమి అభివృద్ధి ప్రాజెక్టును చేపట్టిన విషయం వాస్తవమేనా?

(బి ) అయితే 1988-89, 1999 - 2000 సంవత్సరంలో అందుకోసం చేసిన కేటాయింపులు, వ్యయం ఎంత?

**ముఖ్యమంత్రి తరపున గనులు, భూగర్భ వనరుల శాఖామంత్రి (శ్రీ పి. శ్రీనివాసరెడ్డి)**

(ఎ) అవునండి .

100 శాతం కేంద్ర సహాయంతో 1991-92 నుండి , ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర బంజరు భూమి అభివృద్ధి కార్యక్రమాన్ని అమలుపరచడం జరుగుతున్నది. 31 బంజరు భూమివ అభివృద్ధి ప్రాజెక్టులు నిర్వహణలో వున్నాయి. ఈ ప్రాజెక్టుల క్రింద వర్తింపజేసే మొత్తం విస్తీర్ణం 2,75,792 హెక్టార్లు .

(బి) 1998-99, 1999-2000 సంవత్సరాలకు కేటాయింపు, వ్యయం ఈ క్రింది విధంగా వున్నాయి .

| సంవత్సరం | కేటాయింపు రు. లక్షలలో | వ్యయం రు. లక్షలలో |
|---|---|---|
| 1998-99 | 2097.51 | 1315.85 |
| 1999-2000 | 2372.09 | 1286.43 |

- - -

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, గౌరవమంత్రిగారు దీనికి సమాధానం యివ్వడం జరిగింది. బంజరు భూముల అభివృద్ధి ప్రాజెక్టు క్రింద కేంద్రప్రభుత్వం పూర్తిగా గ్రాంట్ యిస్తోంది. ఇది సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ అనే విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ పథకం క్రింద రాష్ట్రానికి వచ్చిన గ్రాంట్ ఎంత? దీని క్రింద అభివృద్ధిపరచిన బంజరు భూముల విస్తీర్ణం ఎంత? ఏయే జిల్లాలలో ఎంత భూమి వుంది? మంత్రిగారు యిచ్చిన ఫిగర్స్ ప్రకారం యిచ్చిన గ్రాంట్‌కు ఖర్చు చేసిన ఎమవుంట్‌కు వ్యత్యాసం వుంది. ఇప్పటివరకు రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ ఆఫీసుకు ఎన్ని అప్లికేషన్స్ అందాయి? అందులో ఎన్ని పరిష్కరించగా ఎన్ని పెండింగ్‌లో వున్నాయి? ఇంకా ఎన్నో అప్లికేషన్స్ పెండింగ్‌లో వున్నట్లుగా నా దృష్టికి వచ్చింది. డబ్బు మిగిలి వున్నా యిన్ని సంవత్సరాలుగా ఎందుకు పెండింగ్‌లో వున్నాయి? సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చే నిధులను రాష్ట్రాభివృద్ధికి ఎందుకు ఖర్చు చేయలేకపోతున్నారు? అప్లికేషన్స్ పెట్టిన ఎన్ని రోజులలో పర్మిషన్ యిస్తారు? అలాంటివి ఎన్నివున్నాయి? కేంద్రం యిచ్చిన నిధులను పూర్తిగా ఖర్చు చేయని విషయం మంత్రిగారు యిచ్చిన సమాధానంలోనే వుంది. ఇది ప్రభుత్వ వైఫల్యమా లేక నిధులు దుర్వినియోగం అవుతున్నాయనేది వాస్తవమా? ధనవంతులు, భూస్వాములు ఎక్కువ ఆదాయం పొందడం కోసం తమ భూముల్లో టేకు , చింత మొదలగు ఆదాయవనరులు ఎక్కువగా వచ్చే చెట్లను సాగు చేస్తున్నట్లుగా మా దృష్టికి వచ్చింది. ధనవంతులకు మాత్రమే ఉపయోగపడే విధంగా వుంది వేస్ట్ ల్యాండ్స్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ . ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే ప్రభుత్వ వైఫల్యమా లేక దీనిలో వుండే లొసుగులు ఏమిటో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ 1991-92 సంవత్సరంలో ప్రారంభించాము. మన రాష్ట్రంలో 31 ప్రాజెక్టులు ప్రారంభించడం జరిగింది. వాటి వివరాలు జిల్లాలవారీగా కావాలని అడిగారు. నెల్లూరు జిల్లాలో 4, చిత్తూరు జిల్లాలో 3, కడప జిల్లాలో 2, మహబూబ్‌నగర్ జిల్లాలో 2, ప్రకాశం జిల్లాలో 2, నిజామాబాద్ జిల్లాలో 2, మెదక్ జిల్లాలో 2, ఖమ్మం జిల్లాలో 2, రంగారెడ్డి జిల్లాలో 2, నల్గొండ జిల్లాలో 2, విజయనగరం జిల్లాలో 2, కరీంనగర్ జిల్లాలో 1, వరంగల్ జిల్లాలో 1, కర్నూల్ జిల్లాలో వ1, విశాఖపట్నం జిల్లాలో 1, శ్రీకాకుళం జిల్లాలో 1, ఈస్ట్ గోదావరి 1, మొత్తం 31 ప్రాజెక్టులు శాంక్షన్ చేశాము. ఈ ప్రాజెక్టు క్రింద టోటల్ ఏరియా 2 లక్షల 75 వేల 792 హెక్టార్లు . టోటల్ ఫైనాన్షియల్ ఔట్‌లే రు. 125 కోట్ల 46 లక్షలు . ఈ ప్రోగ్రామ్‌కు కేంద్రం రు. 62 కోట్ల 87 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. అందులో రు. 599 లక్షలు ఖర్చయింది. ఈ సంవత్సరానికి గాను ఫైనల్ ఎలకేషన్ రు. 16కోట్ల 87 లక్షలు . గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి

రిలీజ్‌అయింది రు. 4 కోట్ల 58 లక్షలు కాగా రు. 3 కోట్ల 23 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఈ పథకం క్రింద యాక్టివిటీస్ చేపట్టడం జరిగింది. ఒక్కొక్క ప్రాజెక్టు విస్తీర్ణం 500 హెక్టార్లు నుండి 12,500 హెక్టార్ల వరకు నార్మ్స్ ప్రకారం వుంటుంది. ఎంత విస్తీర్ణం కవర్ అయిందని గౌరవసభ్యురాలు అడిగారు. 1998-99 సంవత్సరంలో 19168 హెక్టార్లు కవర్ అయింది. వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ చాలా మంచి స్కీమ్. ఆయా ప్రాంతాలలోని బంజరు భూములను సాగులోకి తేవడానికి, గ్రౌండ్ వాటర్ యింప్రూవ్ చేయడం కోసం చాలా బాగా ఉపయోగపడుతుంది. రంగారెడ్డి జిల్లాలో ఈ స్కీమ్ టార్గెట్ 4574 ఎకరాలు. కేటాయించిన ఫైనాన్స్ ఔట్‌లే రు. 4 కోట్ల 85 లక్షలు . రు. 3 కోట్ల 49 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. అక్కడ కూడా కార్యక్రమం చాలా స్పీడ్‌గా జరుగుతోంది. భూస్వాములకు, ధనవంతులకు ఉపయోగపడే కార్యక్రమం కాదు. బంజరు భూములకు, పేదలకు ఉపయోగ పడే కార్యక్రమం అది. దీనిక్రింద రాష్ట్రంలో వాటర్ షెడ్ కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. వాటర్ షెడ్ ప్రోగ్రామ్ క్రింద 100 లక్షల ఎకరాల బంజరు భూములలో భూగర్భ జలాలను పెంచడానికి 11 జిల్లాలలో డిపిఎపి, డిడిపి ప్రోగ్రామ్ జరుగుతోంది. ఇప్పటికి దాని క్రింద రు. 587 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 30 లక్షల హెక్టార్స్ కవర్ కావలసి వుండగా ఆ టార్గెట్ పూర్తి చేశాము. దీని క్రింద 5260 వాటర్ షెడ్స్ ఏర్పాటు చేసుకున్నాము. ఇది పది సంవత్సరాల ప్రోగ్రామ్. సంవత్సరానికి రెండు వేల హెక్టార్లను కవర్ చేస్తూ కార్యక్రమం జరుగుతోంది. ఈ రకంగా వాటర్ షెడ్ పథకం క్రింద ఫలితాలు బ్రహ్మాండంగా వున్నాయి. బంజరు భూముల అభివృద్ధి కార్యక్రమం, వాటర్ షెడ్ కార్యక్రమాల క్రింద ఫలితాలు చాలా బాగున్నాయి. ఇప్పటివరకు 2014 వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ క్రింద మంచి ఫలితాలు పొందడం జరిగింది. ఆయా ప్రాంతాలలో శాశ్వతంగా కరువు రాకుండా చేయడానికి భూగర్భ జలాలను పెంచడానికి కార్యక్రమాలు చేశాము. వాటర్ షెడ్ పథకాల వల్ల 873 వాటర్ షెడ్స్ క్రింద వున్న ప్రాంతాలలో వాటర్ లెవెల్ ఒక మీటరు వరకు పెరిగింది. ఈ విధంగా వాటర్ షెడ్, బంజరు భూముల అభివృద్ధి ప్రోగ్రామ్స్ క్రింద చెక్ డ్యామ్స్ కొరకు నిధులు కేటాయించాము. వారు చెప్పినట్లు ఎక్కడా భూస్వాములకు నిధులు కేటాయించలేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఉ.10.30

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, మంత్రిగారు నేను అడిగిన ప్రశ్నలకు చాల సావధానంగా సమాధానం చెప్పినందుకు చాల సంతోషం . జిల్లాల వారీగా ఎన్నెన్ని శాంక్షన్ చేసిందీ , ఏయే స్కీమ్‌లు ఇచ్చిందీ చెప్పారు అయితే జిల్లాల వారీగా ఎవరెవరికి శాంక్షన్ చేసిందీ చెప్పగలరా? ఆయన దగ్గర రికార్డు ఉంది కదా, దాని ప్రకారం ఆ పేర్లు చెప్పగల్గుతారా? అదే విధంగా ఈ స్కీమ్ క్రింద శాంక్షన్ చేసే దానికి ప్రభుత్వం తీసుకుంటున్న నార్మ్స్ ఏమిటి? ఇది పూర్తిగా సెంట్రల్ గవర్నమెంట్ స్పాన్సర్డ్ స్కీమ్. కేంద్రం అధిక మొత్తంలో నిధులు ఇస్తున్నది,దానిని సక్రమంగా ఖర్చుపెట్టి, తద్వారా దాని నుండి ఫలితాలు తీసుకొనిరావడానికి ఎందుకు వెనకాడుతున్నారు? నిధులు ఎందుకు మిగిలిపోతున్నాయి? వీటికి సమాధానం కావాలి అధ్యక్షా .

శ్రీ పి. శ్రీనివాస్‌రెడ్డి: అధ్యక్షా, ఈ స్కీమ్‌ను ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క ఏరియాను బట్టి శాంక్షన్ చేయడం జరుగుతుంది. అయితే ఈ స్కీమ్ కింద వస్తున్న డబ్బును ఒకే సంవత్సరంలో ఖర్చు పెట్టే పరిస్థితి లేదు . కంటిన్యూగా 3, 4 సంవత్సరాల ప్రాసెస్ చేసిన తరువాతనే ఫలితాలు సాధించడం జరుగుతుంది.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: శాంక్షన్ చేయబడిన వారి పేర్లు చెప్పండి.

శ్రీ పి.శ్రీనివాస్‌రెడ్డి: ఇండివిద్యుయల్‌గా శాంక్షన్ చేయడం జరగదు. మొత్తం 31 ప్రాజెక్ట్స్ శాంక్షన్ చేశాం .

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మీ: మీరు ఎవరికి శాంక్షన్ చేసినా మీ దగ్గర లిస్ట్ ఉంటుంది కదా, అ లిస్ట్‌ను మీరు బయట పెట్టండి. ఇంతవరకు ఎవరికి శాంక్షన్ చేశారో చెప్పారు. ఆ లిస్టేనే అడుగుతున్నాం . బెనిఫిషీరిస్‌గా గుర్తించేందుకు మీరు తీసుకు న్న నార్మ్స్ ఏమిటి? ఇది చాల ఇంపార్టెంట్ ప్రశ్న అధ్యక్షా . నిధులన్నీ కూడ కేంద్రం నుండి వస్తాయి.

మేడమ్ స్పీకర్: మీ దగ్గర ఉంటే చెప్పండి, లేకపోతే తరువాత పంపండి.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: ఈ స్కీమ్ క్రింద వ్యక్తిగతంగా శాంక్షన్ చేయడం జరగదు.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మీ: జిల్లాల పేర్లు చెప్పడం జరిగింది. ప్రాజెక్టు పేర్లు చెప్పడం జరిగింది . బెనిఫిషరీ పేర్లు మీ దగ్గర ఉంటాయి కాబట్టి 11 జిల్లాల వారీగా ఏ యే నార్మ్స్ క్రింద ఎవరెవరికి అలాట్ చేశారో ఆ వివరాలన్నీ ప్రతి ఒక్క సభ్యునికి మీరు పంపించాలి.

శ్రీ పి.శ్రీనివాస్‌రెడ్డి: గౌరవసభ్యురాలు చెప్పినట్లుగా, ఈ స్కీమ్ క్రింద ఇండివిడ్యుయల్ పేర్లతో మంజూరు చేయడం జరగదు. గ్రూప్ ఆఫ్ విలేజ్స్ తీసుకుని, ప్రాజెక్టులు మంజూరు చేయడం జరుగుతుంది .

శ్రీ డి.నాగేందర్: ఆమె చాల స్పెసిఫిక్‌గా అడుగుతున్నది. ఎన్ని గ్రూప్స్‌కు ఇచ్చింది వాటి పేర్లు చెప్పమంటున్నారు.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మీ: గ్రూప్ ఆఫ్ విలేజ్స్‌లో బెనిఫిషర్స్ పేర్లు మీరు సర్క్యులేట్ చేయండి .

శ్రీ ఎ.రామనారాయణరెడ్డి(రాపూరు) : మినిస్టర్‌గారు సంస్థలకే ఇస్తామంటున్నారు. ఆ సంస్థల్లో ఉండే మెంబర్స్ ఎవరో తెలియాలి కదా.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మీ : కేంద్రం నుండి వచ్చే నిధులన్నీ కూడ దుర్వినియోగం అవుతున్నట్లు మీ దృష్టికి వచ్చింది, కాబట్టి, దీనిని విచారించేందుకు ఒక సభా సంఘాన్ని వేయమని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాస్‌రెడ్డి: 11 జిల్లాల్లో 31 ప్రాజెక్టులు శాంక్షన్ చేయడం జరిగిందని చెప్పాను. వ్యక్తుల పేర్లతో ఉండదు. గ్రూప్ ఆఫ్ విలేజెస్‌ను తయారుచేసి శాంక్షన్ చేస్తాం . అయితే ఏయే గ్రామాలకు వాటి పేర్లు, బెనఫిషరీస్ పేర్లు చెప్పమన్నారు. దాని గురించి వేరే ప్రశ్న వేసినట్లయితే నేను దానికి సమాధానం చెపుతాను.

శ్రీ డి.నాగేందర్: సభా సంఘాన్ని వేయమని ఆమె కోరుతున్నారు. దానికి మంత్రిగారు సిద్ధంగా ఉన్నారా, లేదా చెప్పమనండి.

శ్రీ పి.గోవర్ధన్‌రెడ్డి: లేకపోతే ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి మేడమ్.

శ్రీ పి.శ్రీనివాస్‌రెడ్డి: సభా సంఘం అవసరం లేదు . ఏయే గ్రామాల్లో ఏయే గ్రూప్‌లకు ఇచ్చింది, ఆ వివరాలు మీకు అందచేస్తాను.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఆ వివరాలు మీకు పంపిస్తార్లేండి. కూర్చోండి.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
## (అనుబంధము – 2)

## జీరో అవర్

శ్రీ డి.నాగేందర్: అధ్యక్షా, గత నెల 28వ తేదీన పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించాలంటూ 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని కాంగ్రెస్, వామ పక్ష పార్టీలు నిర్వహించిన సంఘటనలో ఆ రోజున పోలీసుల యొక్క దమనకాండ, దమననీతి , వారు ప్రవర్తించిన తీరు గురించి మా సి.ఎల్.పి. నాయకుడు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయడం జరిగింది. మానవ హక్కుల సంఘం వారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటనపై సమగ్ర సమాచారాన్ని అందచేయవలసిందిగా కోరడం జరిగింది. అధ్యక్షా, తమరి ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. మానవ హక్కుల సంఘం ఏ సమాచారాన్ని అయితే కోరిందో, దానిని పూర్తిగా మార్చివేస్తూ, ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా చిత్రీకరించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అధ్యక్షా, తేజ టివి లైవ్ టెలికాస్ట్ ద్వారా చూపించిన సమాచారాన్ని అంతా యాజ్ ఇట్ ఈజ్‌గా మానవ హక్కుల సంఘానికి పంపించవలసిందిగా తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మాకు వచ్చిన సమాచారం ఏమిటంటే, ఒక ప్రముఖ సినీ దర్శకుడితో .పేరు చెప్పమంటే చెపుతాను...ఈ సంఘటనకు సంబంధించిన క్యాసెట్ అంతా ఎడిటింగ్ చేయిస్తున్నారని. ఏ విధంగా అయితే సినిమాలను తీసేటప్పుడు వెనకది ముందు, ముందుది తరువాత తీసి, సెన్సార్‌బోర్డుకు పంపించి, ఎడిటింగ్ చేయిస్తారో, ఆ విధంగా దీనిని చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, ఒకసారి ఆ రోజు సంఘటనను చూసినట్లయితే ప్రజాప్రతినిధులతోపాటు, కాంగ్రెస్ కార్యకర్తలను, వామపక్ష

కార్యకర్తలను గొడ్డును కొట్టినట్లు కొట్టారు. మేము ఇది ఎందుకు చెపుతున్నామంటే, ఈ ప్రభుత్వానికి మానవ హక్కుల సంఘం మీద నమ్మకం ఉందో లేదో నాకు తెలియదు కాని కాంగ్రెస్ కార్యకర్తలు రాస్తా రోకో చేసినా 307 సెక్షన్ కింద కేసులుపెడుతున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొనిరావాలని ఎక్కడా ఏ చిన్న ధర్నా చేసినా, వేరే కార్యక్రమాలు ఏది చేసినా దాని మీద కేసులు పెడుతున్నారు. ఒక చిన్న ఎగ్జాంపుల్ చెపుతాను. ఒక కార్మిక నాయకుడు అయిన మేకల సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి, తన ప్రాణానికి ముప్పు ఉంది, పోలీసులు నన్ను హింసిస్తున్నారు , నా మీద రౌడీ షీట్ ఓపెన్ చేసి హర్రాస్ చేస్తున్నారని చెపుతూ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశాడు.ఈ ప్రభుత్వానికి చెప్పి చెప్పి చివరికి విసిగి మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశాడు.. ఆ సంఘటనకు సంబంధించి మా సి.ఎల్.పి.నాయకుడు డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు కూడ డి.జి.పి.కి.

మేడమ్ స్పీకర్: మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫేర్స్

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, జీరో అవర్‌లో ఉండేటటువంటి ఫెసిలిటీ ఏమిటంటే, వేరే రూల్స్ క్రింద ఏదైన ఒక సబ్జెక్టును మెన్షన్ చేయడానికి అవకాశం లేకపోయినట్లయితే, దానిని జస్ట్ మెన్షన్ చేయడానికి వీలుకల్పిస్తుంది. అది ఒకటి. ఇక రెండవది, దీని మీద స్పీచ్‌లు ఇవ్వడానికి అవకాశం ఉండదు. మూడవది, జీరో అవర్‌లో ఒకే సబ్జెక్టు మీద మెన్షన్ చేయడానికి అవకాశం ఉంది కాని, రెండు, మూడు సబ్జెక్టులను మిక్స్ అప్ చేయడం సాంప్రదాయం కాదు. అంచేత, గౌరవ సభ్యులు ఒక సబ్జెక్టుకే కన్‌ఫైన్ అయితే మంచిది. జీరో అవర్‌లో మిగతా సభ్యులు కూడా మాట్లాడవలసి ఉంది . ఈ రోజు చాల ఏజెండా ఉంది. వాటిని కంప్లీట్ చేయవలసిన అవసరం ఉంది. వారు మెన్షన్ చేశారు కాబట్టి, జీరో అవర్ రూల్స్ ప్రకారం సంబంధిత మంత్రి స్పందిస్తారు.

శ్రీ డి.నాగేందర్: మేడమ్ స్పీకర్, నేను ఎందుకు చెపుతున్నాను అంటే, రాష్ట్ర ప్రభుత్వానికి మానవ హక్కుల సంఘం మీద నమ్మకం, విశ్వాసం లేదని చెప్పడానికే ఈ చిన్న ఎగ్జాంపుల్ చెపుతున్నాను. 14.8.2000 న డి.జిపి దొరకు విన్నవించడం జరిగింది, కాంగ్రెస్ కార్యకర్తల మీద కక్ష సాధింపు చర్యలు తీసుకొంటున్నారు, కాంగ్రెస్ కార్యకర్తలు చిన్న చిన్న ర్యాలీలు తీసినా, ధర్నాలు చేసినా, మీరు అమానుషంగా ప్రవర్తిస్తున్నారని చెప్పడం జరిగింది.

ఉ.10.40

మీరు ఉక్కుపాదంతో కాంగ్రెస్ కార్యకర్తలను అణచివేయాలని చూస్తున్నారా? ఈ రోజు పరిస్థితి చూస్తే, దొంగతనం చేసేవాళ్లని కాల్చి పారేసినా కేసులండవని చెబుతున్నారు. నేను కోరేది, సమగ్రమైన సమాచారాన్ని మానవహక్కుల సంఘానికి పంపించాలి. పూర్తి ఇన్ఫర్మేషన్ ప్రభుత్వం వద్ద ఉంది. మీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెలికి తీసుకురావలసిన అవసరం ఉంది. దీని మీద హోం మినిస్టరు గారు జవాబు చెప్పాలి.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, I want to bring to the notice of this august House that as per the bulletine dated 15th November, 1998, certain guidelines were issued for Zero Hour mentions. According to them, a mention should not befor more than three minutes. According to item 5 of the bulletine, no allegation or defamatory and incriminatory nature shall be permitted during Zero Hour either with or without prior notice.

(శ్రీ డి. నాగేందర్ నుంచి అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- ఆయన మీ పేరు మెన్షన్ చేశారా?

SRI P. ASHOKGAJAPATHI RAJU: Are we following these guidelines or are there any separate guidelines?

శ్రీ డి. నాగేందర్ ః- కాంగ్రెస్ కార్యకర్తలపై అరాచకం సృష్టిస్తున్నారు.

మేడమ్ స్పీకర్ ః- కూర్చోండి.  ఆయన మీ పేరు మెన్షన్ చేశారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ ః- గౌరవ శాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఇన్‌ఫర్‌మేషను తెప్పించుకుంటాను.

శ్రీ డి. నాగేందర్ ః- అధికారంలో ఉన్నామని మురిసిపోకండి, ముందుంది ముసళ్ల పండగ.

శ్రీ ఎమ్.అయ్యాజి వేమ(నగరం) ః-  అధ్యక్షా,ఇది రైతులకు సంబంధించినది.  గత సంవత్సరం  ఖరీఫ్ సీజనులో కరీంనగరు, అనంతపురం జిల్లాలలో సుమారు రూ.61 కోట్లు వరి, వేరుసెనగ పంట నష్టపోయారు.  ఆ నష్టానికి సంబంధించి, ఇన్సూరెన్సు క్లెయిము విషయంలో కేంద్రప్రభుత్వం 3 వంతుల వాటా  3 నెలల క్రితం జనరల్ ఇన్సూరెన్సు కార్పోరేషనులో జమ చేశారు.  రాష్ట్రప్రభుత్వానికి సంబంధించి, రూ.20 కోట్లు ఈ రోజు వరకూ ప్రభుత్వం జమ చేయలేదు.  ఈ సంవత్సరానికి సంబంధించి, ఖరీఫ్ సీజను కూడా కావస్తోంది.  ఎన్ని రోజులలో రైతులకు రావలసిన నష్టపరిహారాన్ని ఇస్తారు?  దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు ః- నోట్ చేసుకున్నాను అధ్యక్షా.  తగిన చర్యలు తీసుకుంటాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ ః- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఎడ్మినిస్ట్రేషనుకు సంబంధించింది  ఏదైనా ఉంటే సమాచారం  తెప్పించుకుని, తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, రోజురోజుకూ దళితుల మీద, అణగారిన ప్రజల మీద పోలీసులు చేస్తున్న దుశ్శాసన చర్యలు మితిమీరిపోతున్నాయి. అందులో భాగంగా వరంగల్లులో పోలీసు లాకప్‌లో దుశ్శాసన పర్వం జరిగింది. ఇందులో ఎస్.ఐ.తో బాటు నలుగురు పోలీసులు కూడా పాల్గొని, అత్యాచారం చేశారు. ఈరోజు ఎ.ఎస్.పి. గారు విచారణ జరుపుతున్నారు. ఆ జరుపుతున్న తీరు, ఆ ఇన్‌వెస్టిగేటింగ్ ఆఫీసర్సు పద్ధతి చూస్తే తలవంపులు తెచ్చే విధంగా వారు ప్రవర్తిస్తున్నారు. ' విక్టిమ్' ఎవరైతే ఉన్నారో వారిని కనీసం హాస్పటల్‌కు కూడా పంపించకుండా చేస్తున్నారు. 'She was not harassed' అని conclusionకు వస్తున్నారు. దవాఖానాకు పంపకుండా వారే నిర్ణయానికి రావడం దుర్మార్గమైన చర్య. రోజురోజుకూ వీరి అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. పోలీసులు ప్రజల్ని ప్రజలుగా చూడటం లేదు. దళితులను గౌరవిస్తున్న పరిస్థితి లేదు. రానురాను ప్రభుత్వ చర్యలు భస్మాసుర హస్తంగా తయారవుతున్నా యన్నది గమనించాలి. నిన్న వరంగల్‌లో జరిగిన చర్య దళితుల నెంతో కలవరపరుస్తోంది. మంత్రి గారు దీనిని వివరించి, తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, ఇప్పుడే దీనిపైన క్వశ్చనులో చాలా స్పష్టంగా చెప్పాను. అయినా రిపోర్టు వస్తుంది, వచ్చేక తగిన యాక్షను తీసుకుంటాను.

శ్రీ కె. మోహనరావు(పాతపట్నం) :- మేడమ్ స్పీకర్, ఇది గౌరవ ముఖ్యమంత్రి గారికి సంబంధించింది, వారు సభలో లేరు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో 'మహేంద్రతనయ' నది ప్రవహిస్తోంది. ప్రక్కనే పర్లాకిమిడి ఉంది. పర్లాకిమిడి నుంచి డ్రైనేజి వాటరును ఈ మహేంద్రతనయ నదిలో విడిచిపెడుతున్నారు. పాతపట్నం పరిసర ప్రాంతాల గ్రామాలలోని కలుషితమైన నీరు కూడా నదిలోకి వస్తోంది. దీని వల్ల నదిలో స్నానం చేయడానికి గాని, మంచినీరు త్రాగడానికి గాని ఉపయోగపడటం లేదు. ఈ నీరు వాడటం వలన జబ్బులు కూడా వస్తున్నాయి. స్నానం చేస్తే శరీరం మీద బొబ్బలు వస్తున్నాయి. ఒరిస్సా ప్రభుత్వంతో మన ముఖ్యమంత్రి గారు సంప్రదించి, తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :-గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. అవసరమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి ఎ. శారదాంబ(కల్యాణదుర్గం) :- అధ్యక్షా, మాది అనంతపురం జిల్లా. ఇంతకుముందు ఖరీఫ్ విషయమై మాట్లాడేను. దానికి ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వమూ స్పందించి కావలసిన పంట నష్ట పరిహారం ఇచ్చారు. తర్వాత సబ్సిడీపైన రైతులకు దాదాపు 3 వేల మెట్రిక్ టన్నుల వేరుసెనగను అందించారు. తర్వాత వర్షాలు వచ్చాయి కనుక రైతులు చక్కగా పంటలు పెట్టుకున్నారు. ఎటు చూసినా పచ్చటి పైర్లతో బాగా ఉంది. ఈ ఖరీఫ్ సీజను నుంచి నిలదొక్కుకోగలమనే ఆశ రైతులలో ఉంది. ఈ విధంగా సహకరించినందుకు ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి, మంత్రి గారికి ప్రత్యేకమైన వందనాలు తెలియజేసుకుంటున్నాను.

ఉ 10 .50

రాయలసీమను రత్నాల సీమగా మన కవులు వర్ణిస్తూవుంటారు . అందుకు స్పందించి మాకు దగ్గరగా వున్న విజయనగర సామ్రాజ్యాన్ని మీకందరికీ చూపించడం జరిగింది మా ప్రాంతంలో వజ్రాలు కనిపిస్తున్నాయి . మాకు దగ్గరగా వున్న పిల్లల కొలేరు, ముప్పల కుంట గ్రామాలలో అక్కడక్కడ వజ్రాలు కనిపిస్తున్నాయి . మీరు కూడా ముప్పల కుంటను సందర్శించారు అప్పుడు మీకు ఈ విషయం చెప్పడానికి అవకాశం లేకపోయింది . అక్కడ కొంతమంది భూగర్భ శాస్త్రజ్ఞులు పరిశోధన చేసి డ్రిల్లింగ్ చేసి లారీల ద్వారా మట్టిని వజ్రకరూరు డైమండ్ ప్రాసెసింగ్ ప్లాంటుకు తరలించారు . ఆ మట్టిని పరిశీలించగా అందులో వజ్రాలు వున్నట్లుగా మేము పత్రికల ద్వారా తెలుసుకోవడం జరిగింది

.    ఈ విషయాం మన భూగర్భ ఖనిజ శాఖ మంత్రిగారికి తెలిసివుంటే  దానిపై తగుచర్య తీసుకొని  వజ్రకరూరులో వున్న ప్లాంటువంటిది మాప్రాం తంలో కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను .

మా ప్రాంతంలో చాలామంది పేదలకు ఇది జీవనోపాధిగా ఉండేదానికి అవకాశం ఉన్నందున తగుచర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను . మరొక విషయం మీ దృష్టికి తెస్తున్నాను అధ్యక్షా, మా ప్రాంతంలో చాలామంది పేదప్రజలు కంబళ్లు నేయడాన్ని వృత్తిగా తీసుకొని జీవనోపాధి సాగిస్తున్నారు . పోయిన నెల వారు చిత్రదుర్గ నుండి ముడి సరుకులు, సామానులు తీసుకొని ఒక 50 మంది లారీలో వస్తుండగా ఆ లారీ మూడు పల్టీలు కొట్టి అక్కడికక్కడే 9 మంది చనిపోవడం, చాలామంది గాయపడడం జరిగింది .

మేడమ్ స్పీకర్: ఒక్క సభ్యులు ఒక్క విషయమే ప్రస్తావించవలసి ఉంటుంది .

శ్రీ జె . సి . దివాకర రెడ్డి : కొత్త సభ్యురాలు, మొట్టమొదటగా మాట్లాడుతున్నారు . మీరు అడ్డం పోవడం ఏమిటి అధ్యక్షా, అవకాశం ఇవ్వండి .

శ్రీమతి ఎ . శారదాంబ : అధ్యక్షా, మేము స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది . రక్తం మడుగులో వున్న ఆ వస్తువులను చూచి మాకు చాలా బాధ కలిగింది  వెంటనే చిత్రదుర్గ వెళ్లి అక్కడ హాస్పిటల్లో 30 మంది గాయపడిన వారిని చూశాను  వారికి సరైన వైద్య సౌకర్యం కలగడం లేదు  వెంటనే ఆ విషయం డిపార్ట్‌మెంట్‌కు తెలియజేసి వారిపై శ్రద్ధ వహించాలని కోరడం జరిగింది అక్కడ నలుగురు శాసనసభ్యులున్నారు, ఒక మంత్రి వున్నారు . వారి దృష్టికి ఈ విషయం నష్టపరిహారమై ప్రస్తావించగా, మీ తెలుగుదేశం ప్రభుత్వం వద్ద వున్న నిధులు మా వద్ద లేవు . మేము ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేమని చెప్పడం జరిగింది . కనీసం వారికి వైద్య సదుపాయమయినా సక్రమంగా జరిగేవిధంగా తగుచర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు కల్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మసముద్రం మండలంలోని పిల్లలపల్లి, ముప్పలగుంట గ్రామాలలో వజ్రాల గురించి చెప్పారు  ఈ విషయం నోట్ చేసుకొన్నాను తగుచర్యలు తీసుకోవడం జరుగుతుంది .

డా. వై ఎస్ . రాజశేఖర రెడ్డి : స్పీకర్ గారూ, I have to bring to your notice the subject concerning the Chair. Please check up and verify.  ఇంతకు ముందు 11.2.2000 కు సంబంధించి చినగంజాంలో పోలీసుఫైరింగ్ జరిగినపుడు ఇద్దరు రైతుల చనిపోగా చాలామంది గాయపడిన దాని గురించి 304 నిబంధన ద్వారా ఈ సభలో డిస్కషన్ జరిగింది  అప్పుడు 9 యూజ్డు బుల్లెట్ షెల్స్ మీకు ఇచ్చి హోంమంత్రి గారి ద్వారా కమీషన్‌కు పంపమని కోరడం జరిగింది  హౌస్‌లో తమద్వారా పంపాము . ఆ ఎంప్టీ బుల్లెట్ షెల్స్ కమీషన్‌కు చేరలేదని మాదృష్టికి వచ్చింది . దయచేసి ఈ విధంగా ఎందుకు చేరలేదనే విషయం వైరిఫై చేయించి చెక్ చేయాలని కోరుతున్నాను .

MADAM SPEAKER : There were ony eight bullets.

డా. వై ఎస్ రాజశేఖర రెడ్డి : అవి కమీషన్‌కు చేరాల్సిన అవసరం ఉంది. దీనికి సంబంధించి చిన్న విషయం హోంమంత్రిగారి దృష్టికి తేవాలి. దీనికంతటికీ పృధ్వీనారాయణ అనే ఒక సి ఐ కారణం అనే విషయం హౌస్‌లో కూడా చెప్పడం జరిగింది ఎంక్వయిరీ కూడా ఎక్కువగా ఆయనపైనే వుంది. ప్రస్తుతం ఎంక్వయిరీ ఒంగోలుగా జరుగుతోంది ఈ పృధ్వీ నారాయణను ఇంకొల్లు నుండి తెచ్చి స్పెషల్‌బ్రాంచి, ఒంగోలులో వేశారు ఆయన కమీషన్‌కు సంబంధించిన విట్‌నెస్‌లు పూర్తిగా నిర్వీర్యం, తారుమారు చేస్తున్నారు,. మేనేజ్ చేస్తున్నారు. ఒక పర్టిక్యులర్ కులానికి సంబంధించిన రవి అనే కానిస్టేటుల్‌ను ప్రెషరైజ్ చేసి అతనే కాల్చాడని ఒప్పుకోమని బలవంతం చేస్తే అతను ఒప్పుకోనందుకు పై ఆఫీసర్‌తో చెప్పి అతనిని సస్పెండ్ చేయించడం జరిగింది. ఈ పృధ్వీనారాయణ అక్కడ వుండడం వలన ఎంక్వయిరీకి చాలా అన్యాయం జరుగుతుంది. దయచేసి వెంటనే ఆ సి ఐ ని సస్పెండ్ చేసి షెడ్యూల్డు కూలానికి చెందిన రవి అనే కానిస్టేబుల్‌ను రీ ఇన్‌స్టేట్ చేయించాలని కోరుతున్నాను అదేవిధంగా బుల్లెట్లను కూడా వెంటనే కమీషన్‌కు పంపే ఏర్పాటు చేయించాలని సవినయంగా కోరుతున్నాను.

శ్రీ టి దేవేందర్ గౌడ్ : మేడమ్, నిన్న తమరు అడిగారు దానిపై వెరిఫై చేశాను బుల్లెట్లు ఎస్‌పి దగ్గర వున్నాయి. ఇమీడియట్‌గా పంపమని చెబుతాను బుల్లెట్లపై స్పెసిఫిక్‌గా డైరెక్షన్ ఇవ్వలేదు సంబంధింత శాఖకు పంపాను వారు ఎస్‌పికి పంపారు తమరు చెప్పారు కనుక మేము తప్పకుండా పాసాన్ చేస్తాము. సి ఐ మీద గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా కనుక్కొంటాను.

## <u>అర్జీల సమర్పణ</u>

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఇది ప్రభుత్వం చేస్తున్న చీటింగ్‌కు సంబంధించినది. నా నియోజకవర్గంలోని చందగచర్ల గ్రామంలో 25 ఇండ్లు వున్న బిసి కాలనీ వుంది. వారి వద్దకు నెలరోజుల క్రితం ఎంఆర్‌వో, ఎండివో వెళ్లి గ్రామసభ పెట్టి కాలనీని ఎలక్ట్రిఫై చేస్తామని డిపాజిట్ కట్టించుకున్నారు. గత 7,8 సంవత్సరాలుగా ఆ కాలనీకి కరంటు లేదు. తరువాత ఇప్పుడు ఆ 25 మందికి ఒక్కొక్కరికీ రు 124 చొప్పున పవర్ ఇవ్వకుండానే కరంటు బిల్లులు పంపడం జరిగింది. కాబట్టి వీరిపై వెంటనే ఐపిసి 420 క్రింద కేసులు పెట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ 25 మందికి న్యాయం చేయించాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు )

డా. జి. కుతూహలమ్మ (వేపంజేరి) : మేడమ్ స్పీకర్, ఈ సంవత్సరం ఏప్రిల్ మాసంలో ప్రకృతి వైపరీత్యాల వలన అనుకోకుండా వేపంజేరి కానిస్టిట్యుయెన్సీ గుడిపాల మండలంలో పెనుగాలులు వీచి, వడగళ్ల వాన కురిసి నూరు మంది రైతుల అరటితోటలు పూర్తిగా నాశనం అయ్యాయి. సుమారు 1 కోటి రూపాయలు నష్టం వచ్చింది. ముఖ్యమంత్రిగారు స్పందించి ఈ నష్టాన్ని అంచనా వేయించి వారికి నష్ట పరిహారం చెల్లించాలని కోరుతున్నాను ఇంతవరకు కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు గాబట్టి వారికి తగు సహాయం చేయాలని వారంతా ఇచ్చిన పిటీషన్‌ను తమద్వారా ప్రభుత్వానికి అందజేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు )

శ్రీ ఎన్ . నర్సింహయ్య : అధ్యక్షా, నల్గొండ జిల్లాలో అనియత విద్యా బోధనకు సంబంధించిన మెటిరియల్ కొనుగోలులో సుమారు రు 20 లక్షలు గోల్‌మాల్ అయింది అది మెటీరియల్ వైజ్ వివరాలు అందజేస్తు వీరారెడ్డి అనే ఫిర్యాదుదారు ఇచ్చారు ప్రభుత్వం ఆ వివరాలు సేకరించి, దుర్వినియోగం జరగకుండా ఆపి బాధ్యులైన వ్యక్తులపై చర్య తీసుకోవాలని ఈ పిటీషన్‌ను అందజేస్తున్నాను .

( పిటీషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

ఉ.11.00

డా. జి.చిన్నా రెడ్డి(వనపర్తి) : అధ్యక్షా, ఇది పాఠశాల విద్యాశాఖా మంత్రిగారికి సంబంధించింది. మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న వృత్తి విద్యా ఉద్యోగస్థులకు గత 14 సంవత్సరాలుగా రెగ్యులర్ పే స్కేల్స్ ఇవ్వడంలేదు. కేవలం నెలకు రు.1000/- ఇస్తున్నారు. ఆ మొత్తంతో వారు తమ కుటుంబాలను పోషించుకునే పరిస్థితి లేదు. వారు తమను స్కేల్స్‌ను రెగ్యులరైజ్ చేయమని కోరుతూ పెట్టుకున్న పిటిషన్‌ను తమకు పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎస్.రాజయ్య : అధ్యక్షా, రాష్ట్ర అటవీశాఖలో సామాజిక విలేజ్ వర్కర్స్ 1987 నుంచి 1997 వరకు, 991 మంది పనిచేస్తున్నారు. వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయమని గతంలో ప్రభుత్వానికి విన్నవించినా కూడా, ప్రభుత్వం తన హామీని అమలు చేయలేదు. ఇప్పుడైనా ఆ 991 మంది ఫారెస్ట్ విలేజ్ వర్కర్ల సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ వారు ఇచ్చిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

## 2000 -2001 సం. నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

MADAM SPEAKER : Now, we shall take up the Demands for Grants. I request the concerned Ministers to move the Demands for Grants.

SRI KARANAM RAMACHANDRA RAO: Madam Speaker, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.935,09,70,000/-

under Demand No.XXVIII - Higher Education."

SRI T.SEETHARAM: Madam Speaker, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.138,47,74,000/- under Demand No.LIV - Sports, Art and Culture."

SRI KADIAM SRIHARI: Madam Speaker, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2970,35,80,000/- under Demand No.XVIII - School Education."

SRI A.RAJENDRA PRASAD: Madam Speaker, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.113,31,67,000/- under Demand No.XIX - Technical Education."

MADAM SPEAKER: Demands moved. Cut Motion Nos.176 to 205 are deemed to have been moved.

MADAM SPEAKER : Let us take up the matters posted under Rule 304.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

**1. గుంటూరు మరియు ప్రకాశం జిల్లాలలో డ్రైనీజీ వ్యవస్థను మెరుగు పరుచు విషయమై నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికపై ప్రభుత్వం తీసుకున్న చర్య గురించి**

శ్రీ పి.రామారావు(చీరాల) : అధ్యక్షా, ప్రకాశం జిల్లాలోని చీరాల, పర్చూరు నియోజక వర్గాలు, మరియు గుంటూరు జిల్లాలోని బాపట్ల, పొన్నూరు నియోజక వర్గాలలో అనేక సంవత్సరాల నుంచి దాదాపుగా ప్రతి సంవత్సరం కూడా డ్రైనేజ్ సౌకర్యం లేక దాదాపుగా 50,000 నుంచి 1.00 లక్ష ఎకరాల పంట పొలాలు నిరర్ధకంగా మిగిలిపోతున్నాయి. ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి నల్లమడ, పర్చూరు వాగులలో వరదలు వచ్చి దాదాపుగా లక్ష నుంచి 2 లక్షల ఎకరాల పంట భూములలో పంట నష్టం జరిగి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతోందని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

మా చీరాల నియోజక వర్గం మొత్తం సముద్ర తీరానికి 8 కిలో మీటర్ల లోపే వుంటుంది. మాకు ప్రతి సంవత్సరం, సముద్ర తీర ప్రాంతంలో వున్న కారణంగా హెవీ రెయిన్స్ రావడం వల్ల అక్కడ వున్న పంటలు నష్టపోవడం, రోడ్లు అన్నీ ధ్వంసం అవడం, మా నియోజక వర్గంలో అధిక సంఖ్యాకులైన చేనేత కార్మికులకు మగ్గాల గుంటలలోకి నీరు వచ్చి మగ్గాలు దెబ్బ తిని, వారి పని ఆగిపోవడం -- ఈ విధంగా ప్రతి వర్షాకాలంలో ఇబ్బంది రావడం జరుగుతోంది. మా ప్రాంతంలో వర్షాలు పడక పోయినాకూడా, ప్రకాశం, గుంటూరు, జిల్లాలలోని ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు పడ్డపుడు, ఆ వరద నీరు మొత్తం మా నియోజక వర్గంలోని రొంపేరు రైట్ ఆర్మ్, లెఫ్ట్ ఆర్మ్, ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్, వేటపాలెం స్ట్రెయిట్ కట్ నుండి, గుంటూరు జిల్లాలోని నల్లమడ డ్రెయిన్ లనుంచి సముద్రంలోకి వెళ్లవలసిన అవసరం వుంది.

ఇదే సమయంలో నాగార్జునసాగర్ రైట్ కెనాల్ ఆయకట్ట నుంచి వచ్చే మురుగు నీరు కృష్ణా డెల్టాకు సంబంధించిన మురుగునీరు మొత్తం ఈ డ్రెయిన్స్‌నుంచి సముద్రం లోకి వెళ్లవలసిన అవసరం వుంది. ఒక్కో సంవత్సరం, పర్చూరు వాగు క్యాచ్‌మెంట్ ఏరియాలో భారీ వర్షాలు పడ్డప్పుడు, మోర్ దేన్ నార్మల్ రెయిన్ ఫాల్ పడ్డపుడు, రొంపేరు రైట్ ఆర్మ్, లెఫ్ట్ ఆర్మ్‌ల యొక్క కెపాసిటీ చాలక బ్రీచెస్ అయ్యి, మా ప్రాంతం మొత్తం ముంపుకు గురవుతున్నది. మొన్న పడ్డ వర్షాలకు నల్లమడ క్యాచ్‌మెంట్ ఏరియాలో ఎక్కువ రెయిన్‌ఫాల్ వుండడంవల్ల, వరద ఎక్కువ వచ్చి, నల్లమడ కెపాసిటీ సరిపోక బ్రీచ్ అవడం జరిగింది. ఈ విధంగా 2 మేజర్ డ్రెయిన్స్‌కు సంబంధించిన క్యాచ్‌మెంట్ ఏరియాలలో ఒకేసారి హెవీ రెయిన్‌ఫాల్స్ వుంటే, ఇప్పుడు వుండే ఎగ్జిస్టింగ్ కెపాసిటీ సరిపోదు.

రెండు సంవత్సరాల క్రితం 1996-97లో మన ప్రభుత్వం రొంపేరు డ్రెయినేజ్ సిస్టమ్‌ను ఇంప్రూవ్ చేయడం కోసం రు.6.16 కోట్లు శాంక్షన్ చేసింది. ఇందులో భాగంగా దాదాపు రు.3.00 కోట్ల విలువైన పనులను మనం చేసుకోగలిగాము. వాటివల్ల ఈ సంవత్సరం కొంచం ఉపయోగపడింది. ఆ విధంగా రు.6.00 కోట్లు శాంక్షన్ చేసి పనులు చేయిస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హెవీ రెయిన్ ఫాల్ వల్ల ఎగ్జిస్టింగ్ డ్రెయిన్స్ కెపాసిటీ సరిపోక బ్రీచెస్ అవుతున్నాయి. కాబట్టి 1997 లో ఫ్లడ్స్ వచ్చినపుడు ఇదే అసెంబ్లీలో చర్చ జరిగింది. జరిగినపుడు ఆ నాటి మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ తుమ్మల నాగేశ్వర రావుగారు గుంటూరు, ప్రకాశం జిల్లాలలో వున్న డ్రైనేజ్ సిస్టమ్‌ను స్టడీ చేయడానికి ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని నియమించారు. ఆ కమిటీ రిటైర్డ్ ఇంజనీర్-ఇన్-చీఫ్ రాధాకృష్ణమూర్తి గారి నేతృత్వంలో స్టడీ చేసింది. మొత్తం నల్లమడ ప్రాంతం కాని, రొంపేరు ప్రాంతం కాని గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించిన డ్రెయిన్స్‌ను స్టడీ చేసి, అక్కడ వున్న రైతాంగం, ప్రజా ప్రతినిధులందరితో సమావేశం ఏర్పాటు చేసి, వారి అభిప్రాయాలను తీసుకున్న మీదట కొన్ని రికమండేషన్స్ చేసింది.

అందులో ప్రధానంగా రొంపేరుకు రైట్ ఆర్మ్‌కు జంద్రపేట గ్రామం దగ్గర స్వర్ణ ఎఫ్లుయంట్‌కు మధ్యన రొంపేరును సముద్రంలోకి డైవర్ట్ చేయాలని రికమండ్ చేయడం జరిగింది. రొంపేరు రైట్ ఆర్మ్‌లోకి స్వర్ణ ఎఫ్లుయంట్ ఆలేరు దగ్గర వచ్చి, అప్ ల్యాండ్స్ నుంచి వచ్చే వరద ప్రవాహం కలవడంవల్ల ఫ్లో ఆగిపోతోంది కాబట్టి అక్కడ వున్న డ్రెయిన్స్ మొత్తం నిండిపోయి, పొలాలలో నీరు నిండిపోతోంది. పైన వున్న స్టాగ్‌నేషన్ వల్ల బ్రీచెస్ అవుతున్నాయి. అందుచేత రైట్ ఆర్మ్‌ను స్వర్ణ అఫ్లుయంట్ దగ్గర కలిసే చోట సముద్రంలోకి డైవర్ట్ చేయమని కూడా రికమండ్ చేయడం జరిగింది.

అదే విధంగా పెరాలి డ్రెయిన్ లోకి నల్లమడ డ్రెయిన్ వచ్చి సముద్రానికి దగ్గరలో ఒక కిలో మీటర్ ఇవతలే కలుస్తోంది. దానివల్ల స్టాగ్‌నేషన్ వస్తోంది కాబట్టి మరప్పాయ పాలెం దగ్గర ఒక స్ట్రెయిట్ కట్ కావాలని పెరాలి దగ్గర స్టాగ్‌నేషన్ వస్తోంది కాబట్టి దానికి కూడా ఆ విలేజ్ దగ్గర ఒక స్ట్రెయిట్ కట్ కావాలని, రాధాకృష్ణమూర్తి గారు రికమండ్ చేయడం జరిగింది.

ఉ. 11.10

ఆ రికమండేషన్స్ ప్రకారంగా రొంపేరు, మురుగుంటపాడు మేజర్ డ్రెయిన్, సాగి ఎఫ్లూయెంట్ మేజరు డ్రెయిన్, స్వర్ణా ఎఫ్లూయెంట్ మేజరు డ్రెయిన్, కప్పల వాగు మేజరు డ్రెయిన్, పర్చూరు వాగు నుండి వచ్చే వాటరే కాకుండా మొత్తం ఫ్లడ్ వాటర్‌ని సముద్రములోకి తీసుకుపోడానికి దాని కెపాసిటీ చాలడం లేదు. కాబట్టి అదనంగా రెండు స్ట్రెయిట్ కట్‌ల అవసరం ఉంది. శాశ్వతంగా ఈ రొంపేరు ప్రాంతములో ఈ డ్రైనేజీ సమస్యను నివారించడానికి తప్పనిసరిగా ఆ కమిటీ రికమండేషన్స్‌ని ప్రభుత్వం ఆక్సెప్ట్ చేయాలని కోరుతున్నాను. క్రొత్త కాలువలకు స్ట్రెయిట్ కట్‌లు త్రవ్వించాలని కోరుతున్నాను. 1997లోనూ, మొన్న వచ్చిన వరదల వల్ల, ప్రతిసారీ చీరాల పట్టణంలోని 9 వార్డులు మునిగిపోతున్నాయి. ఇన్‌ఛార్జీ మంత్రులు, జిల్లా మంత్రులు వరద నీటిలోనే వచ్చి పరామర్శించి రిలీఫ్ ఆపరేషన్స్ చేపట్టారని తెలియజేస్తున్నాను. రాధాకృష్ణమూర్తి ఎక్సపర్ట్స్ కమిటీ రికమండేషన్ చేసినట్లు, రొంపేరుకి అడీషనల్ స్ట్రెయిట్ కట్స్ ఇచ్చినా, ప్రధానమైన సమస్య అయిన నల్లమడ ఎప్పుడూ మిగిలిపోతోందని తెలియజేస్తున్నాను. నల్లమడ డ్రెయిన్ ఆ ప్రాంతములో ఉన్న డ్రైన్స్‌లో పెద్దది. దీని కెపాసిటీ, క్యాచ్‌మెంట్ ఏరియా చాలా ఎక్కువ. ఆ డ్రైన్ లో వచ్చే నీటిని కొమ్మమూరు కెనాల్ దగ్గర యు.టి లోంచి బయటకు వచ్చేప్పుడు, పై నుంచి వచ్చే ఫ్లో వెలాసిటీ ఎక్కువగా ఉండడం వల్ల, రెండవ వైపు అటు గుంటూరు జిల్లాలోని పొన్నూరు నియోజకవర్గానికి , ఇటు ప్రకాశం వైపు రెండు బ్రీచెస్ అయిపోయాయి. దాదాపు రెండు సంవత్సరాలకు ఒకసారి నల్లమడ బ్రీచై ఆ వాటర్‌ని సాకీ డ్రెయిన్ తీసుకొని అక్కడ నుండి పర్చూరు వాగు లోకి వచ్చి మా ప్రాంత డ్రెయిన్ బ్రీచై, పంటలు, గ్రామాలు మునిగిపోవడం జరుగుతోంది. ఇలా ప్రతి రెండు సంవత్సరాలకొక పర్యాయం జరుగుతోందని తెలియజేస్తున్నాను. దీనికి శాశ్వత పరిష్కారం

కావాలంటే నల్లమడ డ్రెయిన్ కొమ్మమూరు కెనాల్ క్రింద నుండి వచ్చే యు.టి. ల దగ్గర నుండి రైట్ ఆర్మ్ గా, లెఫ్ట్ ఆర్మ్‌గా డివైడ్ కానంత కాలం ఈ సమస్య ఈ నాలుగు నియోజకవర్గాలకు ఉంటూనే ఉంటుంది. దీని వల్ల ప్రతి సంవత్సరం వివిధ రూపాల్లో కోట్లాది రూపాయల నష్టం వస్తోంది. రొంపేరు బేసిన్‌కి ఇంపార్టెన్స్ ఇస్తూ, నల్లమడకి అదనంగా కొమ్మమూరు కెనాల్ క్రాసింగ్ నుండి రైట్ ఆర్మ్ ప్రొవైడ్ చేసి ఇప్పుడున్న నల్లమడ బాపట్ల, కర్లపాలెం మధ్యలో వెళుతుంది. ఇప్పుడు బాపట్లకి, చీరాలకి మధ్యలో తీసుకొన్న కాలువ, పర్లీ డ్రెయిన్‌లోకి కలిపి అకకడ నుండి క్రొత్త స్ట్రెయిట్‌కట్స్ ఆల్‌రెడీ ప్రపోజ్డ్ వి, క్రొత్త స్ట్రయిట్ కట్స్‌ని సముద్రములోకి పాండురంగపురం వద్ద తీసుకువెళితే శాశ్వతంగా కొన్ని కోట్ల రూపాయల పంట నష్టాన్ని, రిలీఫ్ కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ధనాన్ని, రోడ్ల కోసం వెచ్చించే ధనాన్ని నివారించ వచ్చని తెలియజేస్తున్నాను. ప్రతి రెండు సంవత్సరాలకొక పర్యాయం మా ప్రాంతం లోని 4 నియోజకవర్గాలు వచ్చే సమస్యను అరికటినవారవుతారని తెలియజేస్తున్నాను. నల్లమడని రొంపేరు బేసిన్ విషయమై ఇచ్చిన కమిటీ రికమండేషన్‌తోబాటు, నల్లమడ రైట్ ఆర్మ్ తీసుకోలేకపోతే సమస్య అలాగే శాశ్వతగా మిగిలిపోతుంది. నల్లమండ రైట్ ఆర్మ్ కోసం ప్రత్యేకంగా స్టడీ చేయించాలని కోరుతున్నాను. నల్లమడ వల్ల మా ప్రాంతానికి జరుగుతున్న నష్టం విషయంలో మీరు ఒక రిపోర్ట్ తెప్పించుకొంటే మా ఆవేదనల సారాంశం మీకర్థమౌతుందని తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.బుద్ధప్రసాద్ (అవనిగడ్డ):- అధ్యక్షా ఈ రోజు గుంటూరు ప్రకాశం జిల్లాల డ్రయినేజీ వ్యవస్థ మెరుగు పరచడానికి నిపుణుల కమిటీ నివేదికపై ప్రభుత్వం తీసుకొన్న చర్యలపై ఈ చర్చ జరుగుతోంది. దీంట్లో కృష్ణా జిల్లాని కూడా చేర్చాల్సిన అవసరం ఉంది. కృష్ణా డెల్టా లో అతివృష్టి వరదల వల్ల వర్షం జాదంగా తయారైందని చెప్పడానికి ఎంతో విచారిస్తున్నాను. రైతులు ధర్మరాజులై పోతున్నారు. అష్టకష్టాల నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. రాధాకృష్ణమూర్తి కమిటీ సిఫారసులను ప్రభుత్వం అమలు చేయలేదని ఇంతకు ముందు సభ్యులు చెప్పారు. నిపుణుల కమిటీలను అనేకం వేయడం జరుగుతోంది. ప్రభుత్వం ఆ నిపుణుల కమిటి నివేదికలను పట్టించుకొన్న పాపాన పోలేదు. వరదలు, తుఫానులు వచ్చినప్పుడు మాత్రం ఆ నివేదికలపై చర్చ వస్తుంది ఆ తరువాత వాటిని మర్చిపోయే పరిస్థితి వస్తుంది. నిపుణుల కమిటీ నివేదికలను అమలు పర్చడానికి కావాల్సిన నిధులను సమకూర్చాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సందర్భంగా ఒక విషయం మీ దృష్టికి తీసుకు రావాల్సి ఉంది. భారత ప్రభుత్వం 1969వ సంవత్సరంలోఅప్పటి వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ అయిన డా. పి.కోటేశం సైక్లోన్ డిస్ట్రెస్ మిటిగేషన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటి వారు ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి 49 రికమండేషన్స్ చేశారు. అవి చాలా అమూల్యమైనవి. వాటిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల తీరని నష్టాలు జరుగుతున్నాయి. డా. పి. కోటేశం అధ్యక్షతన సైక్లోన్ డిస్ట్రెస్ మిటిగేషన్ కమిటీ రిపోర్టులోని రికమండేషన్స్ 27 ని తమకు చదివి వినిపిస్తాను. 'Most of the big drains like Upputeru, Nallamada and West Eluru in the Krishna-Godavari Delta system should be dredged every year before the cyclone season and keep in fit condition to withstand the trend of the maximum flood discharge efficiently. For this purpose, suitable dredgers should be procured and kept in good working condition for their use and maintenance works of the drains.' అని చెప్పడం జరిగింది. అలాగే 28వ రికమండేషన్ 'It is considered helpful if dredgers are provided in each cyclone-prone district in order to reduce damages to crops.'
వారు నివేదిక ఇవ్వడం జరిగింది. ఆ నివేదికని ప్రభుత్వం ఎప్పుడూ పట్టించుకొని కార్యక్రమాలు చేయకపోవడం వల్ల తీరని నష్టాలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. మన రాష్ట్ర ప్రభుత్వం సైక్లోన్ కాంటిన్‌జన్సీ యాక్షన్ ప్లాన్ తయారు చేసింది. దీంట్లో కూడా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చేయాల్సిన పనులను నిర్దేసించడం జరిగింది. కానీ, ఆ ప్లాన్‌కి అనుగుణంగా అధికార వ్యవస్థ పని చేయడం లేదని మనవి చేస్తున్నాను. కృష్ణా జిల్లా ప్రాంతానికి సంబంధించి ఉన్న బుడమేరు వరదల వల్ల తీరని నష్టం జరిగింది. విజయవాడ ప్రాంతం ముంపుకి గురై అనేక మంది నిరాశ్రయులు కావడం జరిగింది. వేలాది ఎకరాలు ముంపుకు గురైనవి. 1965 లో మిత్రా కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వారు నివేదిక సమర్పించడం జరిగింది. దాని ప్రకారం

15 వేల క్యూసెక్‌ల నీరు ప్రవహించే విధంగా  కాల్వలను త్రవ్వాలని చెప్పడం జరిగింది.  వెలగలేరు రెగ్యులేటర్స్ వద్ద బుడమేరుని వెడల్పు చేయాలని చెప్పడం జరిగింది.
ఉ.11.20

అలాగే ఈరోజు వెలగలేరు నుంచి విజయవాడ వరకు ఏరుకు ఇరువైపులా కట్ట లేని పరిస్థితి వుంది.  ఇక కరువు ప్రాంతమైన పెద ఎడ్లకాడి నుండి బుడమేరు వరకూ ప్రవాహానికి అనేక అడ్డంకులు వున్నాయి.  వీటన్నింటినీ కూడా మంత్రిగారు సరిచేయాలని, 'మిత్రా కమిటీ ' చేసిన సిఫారసులను అమలు చేయాలని కోరుతున్నాను.  ఈనాడు ఈ వరదల వల్ల కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో లంక గ్రామాలన్నీ కూడా  ముంపుకు గురయ్యాయి. మొన్న ముఖ్యమంత్రిగారు కృష్ణా జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు నిపుణుల కమిటీని వేస్తున్నామన్నారు.  అయితే ఇదివరలో కూడా నిపుణుల కమిటీలు చాలా సిఫారసులు చేశాయి.  డాక్టర్ కె.ఎల్. రావు వంటి  పెద్ద ఇంజనీరు అనేక సూచనలు చేశారు.  వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని , నిపుణుల కమిటీ చేసిన సిఫారసులను ఆచరణలోకి తీసుకు వచ్చినట్లయితేనే, ఈ రోజు ఈ డ్రైనేజ్ సిస్టము సఫలీకృతం అవుతుంది.  రైతాంగానికి మేలు జరుగుతుంది.

కొల్లేరులో బుడమేరు, తమ్మిలేరు, చంద్రయ్య డ్రైన్ మొదలైన అనేక మైనర్, మీడియం డ్రైన్స్ అన్నీ కూడా  చేరడం లేదు. దానివల్ల వరదలు వచ్చినప్పుడు 50 వేల నుంచి లక్ష ఎకరాల వరకు  పంట భూములు ముంపుకు గురి అవుతున్నాయి. ఇందుకు కారణం,     కృష్ణా, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో  వున్న డ్రైన్స్ సిస్టం  బాగు లేకపోవడం, ఆ ప్రాంతాలు ఆక్రమణలకు గురి కావడాలే కాకుండా, 'గుర్రపు డెక్క' ఆకుల మూలంగా కూడా చాలా ప్రమాదం ఏర్పడింది.  మొన్న కురిసిన కుంభ వృష్టికి వరదలలో ఈ గుర్రపు డెక్కలు పెద్ద ప్రమాదాన్ని తెచ్చాయని తెలియజేస్తున్నాను.  కనుక దీనిని తొలగించడానికి  కావలసిన నిధులను సమకూర్చేందుకుగాను ప్రత్యేకమైన  శ్రద్ధ వహించాలని మనవి చేస్తున్నాను.  కృష్ణా జిల్లాలో  60 లక్షల  రూపాయలను ఇందు నిమిత్తం కేటాయించవలసిందిగా మంత్రిగారిని  కోరుతున్నాను.  అలాగే కృష్ణా డెల్టాకు, ప్రత్యేకించి  ప్రకాశం బ్యారేజ్ క్రింద డెల్టా రైతాంగానికి దాదాపు  పదమూడున్నర  లక్షల ఎకరాలకు  రెండవ పంటకు నీరు యివ్వడం జరుగుతోంది.  అయితే ఈ ప్రకాశం బ్యారేజ్ పరిస్థితి చాలా దయనీయంగా వుంది.  జలవనరుల కమిషను నిపుణులు వచ్చి ఈ బ్యారేజ్‌ను చూసి భగవంతుడే దీనిని కాపాడుతున్నాడని వ్యాఖ్యానించారు.  అంటే పరిస్థితిని గూర్చి మీరు ఆలోచించాలి.  ప్రకాశం బ్యారేజ్‌లో దాదాపు 73 గేట్స్ వున్నాయి.  అందులో సగం పైగా పని చేయని స్థితిలో వున్నాయి.  కనుక వాటిని మరమ్మత్తులు చేయించాలని మనవి చేస్తున్నాను. ఈ రోజు డెల్టా రైతాంగానికి వెన్నెముకగా నిలచిన ప్రకాశం బ్యారేజ్‌ని రక్షించవలసిన  బాధ్యత  ప్రభుత్వం మీద వుంది. కనుక దాని బాగు నిమిత్తం నిధులను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే 1990లో మనకు పెద్ద తుఫాను వచ్చింది. ప్రత్యేకించి గుంటూరు, ప్రకాశం జిల్లాలు  తీవ్రంగా నష్టపోయాయి.  ఆనాడు ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి గారు రూ.713 కోట్లు ప్రపంచ బ్యాంకు నిధులు తీసుకు వచ్చి, ఈ డ్రైనేజ్ వ్యవస్థను మెరుగు పరచడానికి ప్రయత్నం చేశారు.  ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వ నిధులు కలుపుకొని మొత్తం రూ. 1079 కోట్లు ఖర్చు చేశారు. మా నియోజక వర్గంలో  మేజర్ డ్రైన్‌ను  2 కోట్ల రూపాయలతో నిర్మించారు.  దానిమూలంగా ఎకరానికి 5, 6 బస్తాల చొప్పున  పంట అదనంగా వచ్చి రైతులు బాగా లాభపడటం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.అందువల్ల ఈ ప్రభుత్వం ప్రత్యేకించి రైతాంగాన్ని  ఆదుకొని, తరచూ  ప్రకృతి వైపరీత్యాలకు గురి అవుతున్న  కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు  బాసటగా నిలవాలంటే, తగినన్ని నిధులను కేటాయించాలని కోరుతున్నాను. అలాగే మార్కెట్ కమిటీలు వున్నాయి.     వాటి నిధులను కూడా రైతాంగం కోసం, డ్రైనేజ్ సిస్టానికి జోడించినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.  నాకీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః– అధ్యక్షా,  తెలంగాణా, రాయలసీమ వెనుకబడిన ప్రాంతాలు. ఎడారి ప్రాంతాలు.  అక్కడ నీళ్లు లేవు.  ఆవిధంగా అక్కడ బాధలు పడుతూ వుంటే, గుంటూరు,కృష్ణా , ప్రకాశం జిల్లాలలో నీళ్లు ఎక్కువయి  ప్రజలు ఇబ్బందులు

పడే పరిస్థితులు వున్నాయి. ఇక్కడ నీరు యివ్వడానికి, అక్కడ నీరు తీయడానికి పరిస్థితులను మనం కల్పించవలసి వుంది. అయితే ప్రతి సారీ ఒకటే లెవల్‌లో వుండటం వల్ల పడిన నీరు క్రిందకు వెళ్లేందుకు గాను సక్రమమైన డ్రైనేజ్ సిస్టం అవసరం అవుతుంది. అవి లేక వందల, వేల కోట్ల రూపాయల పంటలు నష్టమవుతున్నాయి. దానిని మనం రెక్టిఫై చేయాలి. దానిని ఒక పద్ధతి ప్రకారం ప్రాసెస్ చేయాలని మనం అనేక సార్లు మాట్లాడుకున్నాము. దానికోసం ప్రత్యేకంగా ప్రపంచ బ్యాంకు నిధులను మనం తీసుకు రావడం జరిగింది. ఈ డ్రైనేజ్ సిస్టంలో పూడుకు పోయిన డ్రైన్స్‌ను ముందుగా పూడిక తీయడం, పంట కాల్వల్లో మట్టి పూడిక తీయడం రెండూ ముఖ్యమైనవే. పంట కాల్వల పరిస్థితి సరిగా వుండే విధంగా రెగ్యులర్‌గా కొంత ఖర్చు పెడుతూ కొంత వరకూ మెయిన్‌టెయిన్ చేయడం జరుగుతోంది. వర్షాలు లేని సమయంలో ఫ్లో లేక పోవడంతో గుర్రం డెక్క ఆకు పెరగడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కనుక మనం అవి, యివి చెప్పడం కాకుండా రిపోర్టులో యిచ్చిన ప్రకారం ఎం .ఎల్.ఏ. లను పిలిచాము, మీటింగు పెడుతున్నాము, దీనికి ముందు దీనిని వైడన్ చేయడంలో ఇబ్బందులు వున్నాయని చెపుతున్నారు. ల్యాండు ఎక్విజిషనులో ఎన్ని ఇబ్బందులు వున్నా, లేక డీప్ కట్ అవసరం వున్నా తగు నిర్ణయాలను వెంటనే తీసుకుని, అన్ని రీసోర్సెస్‌నీ, పైనుండి కాకుండా క్రింది నుండి తీసుకుంటే ఎంతో కొంత లాభం కలిగే వీలుంటుందని మనవి చేస్తున్నాను. ఇందుకోసం ప్రతి సంవత్సరం కాకుండా, 5 సంవత్సరాలకు రీసోర్సెస్‌ను తీసుకున్నట్లయితే ఎడ్వాంటేజియస్‌గా వుంటుంది. కనుక ఆవిధంగా ఖచ్చితమైన ప్లానును వేస్తారా అని అడుగుతున్నాను.దీనిని ఎక్కడనుంచీ ఎప్పుడు మొదలు పెడతారు? ఎప్పుడు పూర్తి చేస్తారో తెలియ జేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్యః- అధ్యక్షా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించిన డ్రైనేజ్ సిస్టం వల్ల లక్షలాది ఎకరాల భూములు జలమయమయ్యాయి. రైతాంగం వేదన పడే పరిస్థితి వుంది. ఆంధ్ర దేశానికి ఒక వైపు ధాన్యాగారంగా అనుకుంటున్న డెల్టా ప్రాంతాలు తరుచు వరదల పాలవుతున్నాయి. ఇంతకు ముందు గౌరవ సభ్యులు తెలిపినట్లుగా చెన్నా రెడ్డిగారి కాలంలో 700 కోట్ల రూపాయల పైచిలుకు, దాదాపుగా 1000 కోట్ల రూపాయలను నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఖర్చు చేయడం జరిగింది. కానీ ప్రస్తుత పరిస్థితి ఎలావుందంటే, 'ఏమిరా బేటా అంటే ఎప్పటట్లే వుందిరా మళ్లీ ' అన్నట్లుగా వుంది. గుంటూరు జిల్లాలో 55 వేల హెక్టార్ల భూమి నుంచి రూ.100 కోట్లు, ప్రకాశం జిల్లా నుంచి రూ. 100 కోట్లు నష్టం జరిగింది. ఈ విషయమై నేను తప్పు పట్టడం లేదు. కానీ ఏ ప్రభుత్వానికి అయినా చిత్తశుద్ధి వుండవలసిన అవసరం వుంది. నేను మొదటినుంచే చెపుతున్నాను 'అయ్యా ' ఐ. బి. కి కేటాయించిన నిధులతో అందలం ఎక్కి , ఐ.బి. కి 50 శాతం కూడా ఖర్చు పెట్టలేదు. నిధుల దుర్వినియోగం అవుతున్నాయన్న మాట సర్వత్రా వున్నదే.

ఉ.11.30

అధ్యక్షా, నోరు లేని రైతాంగానికి యూనిటీ వుంది. నూటికి 70 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడుతున్న రైతాంగానికి నోటితో చెప్పుకొనే ఆలోచన అంత లేదు. రైతు ప్రతినిధులు అందరికి కూడా ఎవరికి ఉండే ఇబ్బందులు వారికి ఉన్నాయి. అందుకనే రైతులు నష్టపోతున్నారు. ఈ కాల్వల నిర్వహణ ఇంత లోపభూయిష్టంగా ఎందుకు తయారు అవుతుంది. దానికి నిధులు ఇస్తున్నామా లేదా? ప్రతి సంవత్సరం ఇది కొత్తనా? దీనికి కారణాలు ఏమిటి అని వి శ్లే షించాల్సిన అవసరం వుంది. ఈ నిర్వహణా బాధ్యతలు తీసుకొన్నవాళ్లు నిర్వహిస్తున్నారా లేదా? బాధ్యతలు నిర్వహిస్తే ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడుతుంది. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో శాశ్వతమైన నివారణ చర్యలు తీసుకోవాలనే ఆలోచనతో నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రిగారు ఆ ఏరియాను మొత్తం పరిశీలించే నిమిత్తం పర్యటన జరిపిన సందర్భంగా చెప్పినటువంటి మాట. ఎప్పుడైనా సరే తడిసి కాని గుడెసె క ట్టరు, తడిసిన తరువాత గుడెసె కడితే ప్రయోజనం ఏమి ఉంటుంది. ప్రతిసారి మునిగి పోయిన తరువాత నిపుణుల కమిటీ అంటారు. మునుగుతున్నాము దీనికి శాశ్వతమైన నివారణ ఏమిటి అన్నది రావాలి కాని అది లేకుండా ఉండడంవల్ల నష్టం జరుగుతోంది. అందుకని గతంలో ఉన్నటువంటి అనుభవాలను అన్నిటిని విశ్లేషించి ఏరకమైన పద్దతిలో ఆలోచిస్తే మంచిగా ఉంటుంది. ఇది పునరావృత్తం కాకుండా ఉంటుందని మనం నిపుణుల కమిటీ వేసి

లేకపోతే ఏ రూపకంగా అయినా సరే ఉన్నటువంటి ప్రాంతీయ పెద్దలతో అయినా సరే విషయాలు పరిశీలించి ఏరకమైనా ఇబ్బంది లేకుండా చేయవలసిన అవసరం వుంది. కృష్ణ, గోదావరి బేసిన్‌లో ఉన్నటువంటి కాలవలు, డ్రైనేజి వ్యవస్థను మొత్తం అధ్యయనం చేయవలసిన అవసరం వుంది. మాటిమాటికి ఎందుకు పూడిపోతుంది దానికి కారణం ఎవరు? వీటి అన్నిటిని ఆలోచించుకొంటే ప్రతిసారి డబ్బు ఇస్తూనే ఉన్నాము అది పోతూనే ఉంది, ఎక్కడికి పోతుందో, ఎవరికి తెలియకుండా పోతుందా, అది అందరికి తెలిసేపోతుంది. ఈ రెండు విషయాలు పరిశీలించినట్లయితే దానికి శాశ్వతమైన నివారణ దొరుకుతుంది. ఒకవైపు అనావృష్టితో తెలంగాణా, రాయలసీమ జిల్లాలోను ఆంధ్రలో కొంత భాగం గురి అవుతున్న పరిస్థితి ఉన్నది. అంతో ఇంతో నీరు వచ్చే ప్రాంతాలైనా, మనకు వెన్నెముకలాగా నిలబడేటటువంటి రైతుకు తీవ్ర నష్టం జరుగుతోంది. మనకు వచ్చే జాతీయసంపద నాశనం అవుతుంది అందుకనే ఈ విషయాలు ఆలోచించడం కోసం బాధ్యతాయుతంగా అన్ని విషయాలను పరిశీలించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం . వెంకటేశ్వరరావు: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలు అన్నీ కూడా పరిశీలన చేయడం జరిగింది. 1997లో కూడా విపరీతంగా వర్షాలు పడ్డాయి. ప్రత్యేకంగా నల్లమడ పరిసరాల్లో వచ్చేటటువంటి డ్రైన్సు దగ్గర మాత్రం అక్కడ ఉన్నటువంటి క్యాచ్‌మెంటు ఏరియాతోబాటు పైన ఉన్నటువంటి నాగార్జునసాగర్ కెనాల్ వచ్చే డ్రైన్సు మురుగు అంతా కూడా రావడం ఔటులెట్ విషయంలో కొన్ని ఇబ్బందులు జరిగాయి. అక్కడ. ఉన్నటువంటి శాసన సభ్యులు అందరు కూడా దానికి కావలసినటువంటి నివారణ చర్యలు కోసం ప్రభుత్వం దగ్గరకు రావడం జరిగింది. ప్రభుత్వం రిటైర్డు ఇ.ఎన్.సి. శ్రీ సి.హెచ్. రాధాకృష్ణమూరిగారితో ఒక ఎక్సపర్టు కమిటీని వేయడం జరిగింది. ఆ ప్రాంతాలలో వచ్చేటటువంటి ముంపుకు కారణాల గురించి స్పష్టంగా ఎంక్వైరీ చేయడం జరిగింది. నాగార్జునసాగర్ నుంచి వచ్చే మురుగు నీరు కె.డబ్ల్యు.డెల్టా నుంచి వచ్చే మురుగు నీరు, ఆ ప్రాంతాలలో అధిక వర్షాలు పడినప్పుడు డిశ్చార్జి మూలాన జరుగుతావుందని నాగార్జునసాగార్ నుంచి వచ్చే టటువంటి మురుగు నీరు దానిని సపరేటుగా చేస్తే బాగుంటుందని, ఆ రోజునే పరిశీలన చేయడం జరిగింది. 1. నాగార్జునసాగర్ ప్రధాన కాలువ మైలు 65 దగ్గర కొత్త డ్రైన్ ఓగేరు నుంచి గుండ్లకమ్మకి 16.67 కిలో మీటర్ను పొడుగున డైవర్టు చేస్తే అనే దాని మీద పరిశీలన చేయడం జరిగింది. దానికి 600 క్యూసెక్కుల నీటిని తరలించడానికి అవకాశం ఉంటుంది. దానికి సుమారు 120 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడ.మే కాకుండా కొన్ని ప్రాక్టికల్‌గా వచ్చే ఇబ్బందులను కూడా వారు పరిశీలన చేయడం జరిగింది. ఒక్కొకచోట 90 అడుగుల డీప్‌కట్ చేయవలసిన అవసరాన్ని కొంచెము వెడల్పు చేయవలసిన పరిస్థితి ఉన్నది. నాగార్జునసాగర్ కెనాల్ డెవలప్ చేయడానికి దాదాపు రెండు సంవత్సరాలు పడుతుంది ఆ రెండు సంవత్సరాలు ఆయకట్ట క్రింద పంట వేసుకోడానికి ఇబ్బంది ఉంటుందని, ఆ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పరిశీలన చేసిన తరువాత దానిని తోసిపుచ్చడం జరిగింది. రెండవ ఆప్షన్ పెదనందిపాడు బ్రిడ్జి దగ్గర ఎగువఓగేరు నుంచి జాతీయ రహదారి దగ్గర 60 కిలో మీటర్ల పొడుగున కొత్త డ్రైన్ త్రవ్వితే ఎలావుంటుందని తీవ్రంగా పరిశీలన చేయడం జరిగింది. సుమారు 7,500 క్యూసెక్కుల నీటిని డిశ్చార్జీ చేయడానికి గల అవకాశాన్ని వారు పరిశీలన చేయడం జరిగింది. ఆర్థికంగా 200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడమే కాకుండా కొన్ని టెక్నికల్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఫీజిబుల్ కాదని త్రోసిపుచ్చడం జరిగింది. మూడవ ఆప్షన్ నర్సరావుపేట దగ్గర 16.67 కిలోమీటర్లు డ్రైన్ గుండ్లకమ్మకు డైవర్షన్ కోసం పరిశీలన చేయడం జరిగింది. సుమారు 2 వేల క్యూసెక్కుల నీటిని డిశ్చార్జీ చేయడం కోసం ,122 కోట్ల రూపాయల ఖర్చుతోబాటు టెక్నికల్‌గా కొన్ని ఇబ్బందులు రావడంవల్ల దానిని వారు త్రోసిపుచ్చి ఆల్టర్‌నేటివ్ కోసం పరిలన చేయడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి స్థానిక శాసన సభ్యులు రామారావు, మిగతా శాసనసభ్యుల అందరితోను మాట్లాడిన తరువాత వాళ్లు ఒక రికమెండేషన్ చేయడం జరిగింది. వారు రొంపేరు డ్రైన్‌ను ఎడమ భాగానికి సంబంధించి లంబాడా డ్రైన్‌ను ప్రత్యేకంగా నల్లమడ దగ్గర కలసే ప్రాంతంలో డైరక్టుగా మర్రిబోలుపాలెం నుంచి సముద్రంలోకి డైవర్టు చేస్తే బాగుంటుందని రికమెండు చేయడం జరిగింది. దానికి 2.5 కిలో మీటర్లు స్ట్రైట్ కట్ కావలసిన అవసరం వుంది 12 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా ఇవ్వడం జరిగింది. రెండవది రొంపేరు కుడి భాగం నుంచి వచ్చేటటువంటి జాంధ్రపేట స్ట్రైట్‌కట్ గురించి వారు చెప్పడం జరిగింది. సుమారు 6 కిలో మీటర్లు దాకా స్ట్రైట్‌కట్ డ్రైన్ వుంది,దీనికి 20 కోట్ల

రూపాయలు అంచనా వారు వేయడం జరిగింది. ఈ రెండు ప్రతిపాదనలు ఆర్థికంగా ఉన్న ఖర్చుతోబాటు స్టేట్‌కట్ చేసేటప్పుడు ల్యాండ్ ఎక్విజిషన్ ప్రాబ్లమ్స్ వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలనచేసి వేఔటు కోసం కృషి చేయడం జరుగుతోంది.

ఉ.11.40

ఈ సందర్భంగా చాలామంది గౌరవసభ్యులు అక్కడ ఉన్న ఇబ్బందులు చెప్పారు. వారు చెప్పినట్లు మెరక ప్రాంతాల్లో వర్షాలు లేక ఇబ్బందులుపడుతున్నారు. డెల్టా ఏరియాస్‌లో వర్షాలు వచ్చినప్పుడు, ముఖ్యంగా అధిక వర్షం వచ్చినప్పుడు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కూడా డ్రైనేజ్ సిస్టమ్ సరిచేయటానికి చాలా ఖర్చుచేసింది. ఈ సమస్య ఎప్పటినుండో ఎదురౌతుంది. ఎప్పుడైతే కెనాల్ వచ్చాయో ఈ డ్రైయిన్ సమస్య పెరిగింది. గతంలో ఉన్న చెన్నారెడ్డిగారి ప్రభుత్వం దీనిపై కొంత పనిచేసిన మాట వాస్తవం. గౌరవసభ్యులు చెప్పినట్లు రూ.700 కోట్లు వరల్డ్‌బ్యాంక్‌నుండి, రూ.300 స్టేట్‌ఫండ్స్, మొత్తం కలిపి రూ.1000 కోట్లు డ్రైయిన్స్‌పై ఖర్చుపెట్టామనేది వాస్తవం కాదు, రూ.214 కోట్లు మాత్రమే డ్రైయిన్స్‌పై ఖర్చుపెట్టాము. ఈ సమస్య నిరంతరం ఉంటూనే ఉంది. ఎందుకంటే పైనుండి వచ్చే బ్లాక్‌సాయిల్ మొదలగువాటివల్ల ఇబ్బందులు ఎదురౌతున్నాయి. చాలాసార్లు పైనుండి వచ్చే వరద ఉధృతికి రివర్స్ కోర్సులో ఇది మార్చుకోవటం, అలాగే పైనుండి వచ్చే సిల్టువల్ల కూడా ఇబ్బందులు ఎదురౌతున్నాయి. గౌరవసభ్యులు బుద్ధప్రసాద్‌గారు చెప్పినట్లు ప్రాజెక్ట్ మౌత్‌పై సిల్టేజ్ ఎంత ఉండాలనే విషయం గమనించి మనం డ్రెడ్జింగ్‌చేయాలి. అందుకు 8 డ్రెడ్జర్స్ కావాలి. అవన్నీ ప్రొక్యూర్‌చేస్తున్నాము. అవన్నీ వర్కింగ్ కండిషన్‌లోనే ఉన్నాయి. ఇది బయటివారితో చేపించే పనికాది. కాంట్రాక్టర్స్ చేసే పని కాదు, ప్రభుత్వమే ఈ డ్రెడ్జింగ్ కార్యక్రమాన్ని చేపడుతుంది. కొన్ని చోట్ల డ్రెడ్జింగ్ విషయంలో వారు చెప్పారు. కోరంకివద్ద ముఖ్యంగా డ్రెజింగ్ జరుగుతుంది. కొన్నింటివద్ద బాగా సిల్ట్ పేరుకుపోయింది. అటువంటి ప్రతిచోట డ్రెజింగ్‌చేయాలి. అలాగే గుంటూరువద్ద డ్రెజర్స్‌తో మౌత్ క్లీన్‌చేయాలి. ఆ కార్యక్రమాన్ని కూడా చేస్తున్నాము.

నిథులు సమీకరించాలని గౌరవసభ్యులు చెప్పారు. మరోరకంగా వారు గవర్నమెంట్‌ను నిందించకపోయినా బాధ్యత గుర్తుచేశారు. ప్రాజెక్ట్ కట్టుకునేందుకు ఇరిగేషన్‌లో నిథులు కావాలి. డ్రైయిన్స్‌కు సంబంధించిన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఎ.పి.హెచ్.ఎమ్. క్రింద నిథులు తేవటం జరిగింది. ఆ నిథులతో ఈరోజు కార్యక్రమాలు జరుగుతున్నాయి. రూ.50 కోట్లు విలువగల కార్యక్రమాలు దీనిక్రింద తీసుకుంటున్నాము. మైనర్ డ్రైయిన్స్‌ను కూడా ఎ.పి.ఆర్.టి. క్రింద తీసుకుంటున్నాము. గుంటూరులో ఉన్న డ్రైయిన్స్ మాత్రమే కాకుండా నల్లమడగాని, ఇ.టి.బి.గాని, మిగతా డెల్టాల్లోగాని ఈ కార్యక్రమాలు తీసుకుంటున్నాము. కేంద్రప్రభుత్వం సహాయం కూడా ఈ విషయంలో తీసుకోవటం జరుగుతోంది. బుద్ధప్రసాద్‌గారు గత కమిటి రికమండేషన్స్, రాధాకృష్ణగారి రికమండేషన్స్ గురించి చెప్పారు. పెద్దలందరూ కోరారు. మరొకసారి సమగ్రమైన దర్యాప్తు చేయటానికి మరో కమిటీని అపాయింట్‌చేసి పర్మనెంట్‌గా సొల్యూషన్ చూపేవిధంగా ఆ కమిటిని రికమండేషన్స్ తయారుచేయమని చెప్పి అవి పరిగణనలోకి తీసుకోమన్నారు. ప్రభుత్వం కూడా ఆవిధంగా ఆలోచిస్తుంది. మొన్న డెల్టా జిల్లాలకు వెళ్లినప్పుడు రెండు జిల్లాల్లో విన్న రిక్వెస్ట్స్ ముఖ్యమంత్రిగారికి చెప్పటం జరిగింది. ప్రభుత్వం కూడా సమగ్ర పరిశీలన కోసం ఒక కమిటి వేసి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవటానికి ప్రయత్నిస్తుందని మీకు తెలియచేస్తున్నాను.

రెండు, మూడు విషయాలు గౌరవసభ్యులు చెప్పారు. గతంలో గుర్రపుడెక్క సమస్య లేదు. డెల్టాల్లో ఇది విపరీతంగా పేరుకుపోయి డ్రైయిన్స్‌లో సమస్యలు సృష్టిస్తోంది. గతంలో నిధులు కేటాయించనందువల్ల దీనిపై ప్రత్యేకంగా ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. ప్రభుత్వం ఈరోజు వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌ద్వారా లేక నిధులు ఇచ్చి ఈ కార్యక్రమం చేపడుతున్నాము. ఇంతకుముందు ఇటువంటివాటిపై ఖర్చుపెట్టటానికి 10 శాతం మాత్రమే నిధులు ఇచ్చేవారు, ఇప్పుడు మేము దానిని 30 శాతానికి పెంచాము. మాన్యువల్‌గా చేసుకోవటానికి అవకాశం ఇవ్వటమేకాకుండా నిధులు కూడా ఇస్తున్నాము. ఎక్కువగా ఉన్నచోట్ల వాటిని తీసే కార్యక్రమం ప్రభుత్వమే చేపడుతోంది. డిస్ట్రిక్ట్ కమిటీలద్వారా, వాటర్ యూజర్స్ అసోసియేషన్ ద్వారా పనులు చేపిస్తున్నాము. ప్రకాశం బ్యారేజ్ విషయం గురించి కొంతమంది గౌరవసభ్యులు చెప్పారు. దీనికి కొత్త షట్టర్స్ పెట్టే విషయం పరిశీలిస్తున్నామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఇరిగేషన్‌శాఖగురించి నరసింహయ్యగారు ఒక మాట అన్నారు. అవినీతి జరుగుతుందని వారు చెప్పారు. మేము స్పష్టంగా ఒక విధానాన్ని తీసుకున్నాము. దీంట్లో రైతాంగం భాగస్వామ్యం తీసుకుంటున్నాము. అందరూ ఇన్‌వాల్వ్ అయి ఇటువంటి ఆరోపణలకు అవకాశం లేకుండా చేయాలని ఈ సభద్వారా రైతాంగాన్ని కోరుతున్నాను. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఎక్స్‌పర్ట్ కమిటి గురించి చెప్పటం జరిగింది. దాదాపు 1999 నుండి 2000 సంవత్సరం వరకు 10 సంవత్సరాల్లో 5 సంవత్సరాలు, 1990, 1994, 1997, 1998 మరియు ఈ 2000 సంవత్సరంలో మా ప్రాంతంలోని గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఉన్న కొన్ని నియోజకవర్గాలు ఎక్కువగా వరద ముంపును ఎదుర్కొంటున్నాయి. మనకు ఈ సంఘటనలు కళ్లముందు కనపడుతున్నాయి. వరదలు వచ్చినప్పుడు ఎన్నో ఎకరాల్లో పంటలకు నష్టం జరగటం, కాలువల గట్లు తెగిపోవటం జరుగుతున్నాయి. ప్రభుత్వం ఈ నష్టాలు వచ్చిన ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల రూపాయలు నష్టపరిహారం రూపేణాగాని, వేరే రూపేణాగాని ఖర్చుచేస్తోంది. మొన్న వచ్చిన వరదల్లో గండ్లు పూడ్చటానికి రూ. 2 కోట్లు ప్రభుత్వం ఇవ్వటం జరిగింది. ఆవిధంగా ప్రతి సంవత్సరం దీనిక్రింద కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్న పరిస్థితులు మనం చూస్తూనే ఉన్నాము. 1992లో సి.ఆర్.పి. ప్రాజెక్ట్ తీసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ తీసుకున్న తరువాత మా ప్రాంతం ఎక్కువ ముంపుకు గురైనది. వాస్తవాన్ని మీరు దృష్టిలోకి తీసుకోవాలి. అధికారుల అవగాహనా లోపంవల్ల, అవినీతి, ఆశ్రితపక్షపాతాలవల్ల పనులు సక్రమంగా జరగడంలేదు. డ్రైయిన్స్ క్రిందినుండి త్రవ్వవలసి ఉండగా పైనుండి త్రవ్వారు. సి.ఆర్.పి. క్రింద మా జిల్లాలో తీసుకున్న ప్రాజెక్ట్‌లో కాంట్రాక్టర్లు, అధికారులు కలసిపోయి వారికి అనుకూలంగా ఉన్నచోట్ల డ్రైయిన్స్ త్రవ్వి క్రింది ప్రాంతాలలో డ్రైయిన్స్ త్రవ్వనందున మా ప్రాంతాలు ముఖ్యంగా ముంపుకు గురవుతున్నాయి. నాన్ డెల్టా ఏరియాస్ యాక్ట్ 1991లో తీసుకువచ్చారు. నాన్ డెల్టా డ్రైయిన్స్ ఇంప్రూవ్‌చేసి వాటన్నింటినీ తీసుకువచ్చి డెల్టా డ్రైయిన్స్‌లో కలిపారు. అధిక వర్షాలు వచ్చి వరదలు వచ్చినప్పుడు ఇబ్బందులు ఏర్పడకుండా డెల్టా డ్రైయిన్స్‌ను కూడా ఇంప్రూవ్ చేయాలి. డెల్టా డ్రైయిన్స్‌లో నైసర్గికంగా ఫ్లడ్‌ఫ్లో తక్కువగా ఉంటుంది. నీరు వెళ్లటానికి ఎక్కువ సమయం పడుతుంది. దానిని దృష్టిలో పెట్టుకుని క్రింద భాగాన ఉన్న డెల్టా డ్రెయిన్స్ ఇంప్రూవ్‌చేయాలి. డెల్టా డ్రెయిన్స్ ఇంప్రూవ్ చేసేప్పుడు పై ప్రాంతాలు కూడా ఇంప్రూవ్‌చేసి నాన్‌డెల్టా డ్రైయిన్స్‌నుండి వచ్చే వరదను దృష్టిలో పెట్టుకోకపోవటంవల్ల ఈనాడు డెల్టా డ్రైయిన్స్ ఉన్న ప్రాంతాలు ముంపుకు గురై నష్టపోతున్నాయి కాబట్టి వాటిని అభివృద్ధిపరచాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.11.50 .

అలాగే 1984లో నల్లమడ డ్రెయిన్‌ను పై ప్రాంతంలో కాన్‌స్టంట్ వ్యాల్యూ 215ను తీసుకుని ఇంప్రూవ్ చేశారు.. సిఆర్‌పి ను ఇంప్రూవ్ చేసినపుడు 40శాతం అధికంగా వచ్చే వర్షాన్ని కౌంట్ లోకి తీసుకోలేదు. దాన్ని దృష్టిలోకి తీసుకొని డ్రెయిన్స్ ఇంప్రూవ్ చేయాలి, థియరేటికల్‌గా తీసుకున్నారు, ప్రాక్టికల్స్‌కు వచ్చేసరికి ఇంప్రూవ్ కాలేదు. నల్లమడ ఇంప్రూవ్‌మెంట్ విషయంలో సీ కాన్‌స్టాంట్ వ్యాల్యూ 140 కి తీసుకున్నారు. నల్లమడ డ్రెయిన్ యొక్క కెపాసిటి 14వేల క్యూసెక్కు . కాని మొన్న

కురిసి భారీ వర్షాల వల్ల డ్రెయిన్‌లోకి 30 వేల క్యూసెక్కుల నీరు వచ్చింది. ఇంతకుముందు మంత్రిగారు ఎక్స్‌పర్ట్ కమిటి రిపోర్టు గురించి చెప్పారు. After studying various proposals, the Committee opined that the proposals for diversion of NSRC drainage to Gundlakamma river is not viable. రెండు పాయింట్లు చెప్పారు. ''The Committee felt that the problem of floods may get eased after attending to the removal of various obstructions in Nallamada drain below Kommamur canal and if the problems still persist, the Committee suggested", ఒక విషయం మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రజాప్రతినిధుల మైన మేమందరమూ కూడా అడిగాం, సాగర్ కాలువ నుంచి వచ్చే మురుగు నీటిని డైవర్షన్‌పై చేయాలన్నారు, సాధ్యం కాదన్నపుడు, ఎక్స్‌పర్ట్ కమిటి వారు ప్రభుత్వానికి కచ్చితమైన ప్రతిపాదనలేమీ చేయలేదు. ఈ విధంగా కచ్చితమైన ప్రతిపాదనలు ఇవ్వకపోవడమన్నది దురదృష్టకరమైన విషయం . ఏదైనా అబ్‌స్ట్రక్షన్ వస్తే తీసేయండి, సమస్యలుండవు, రెవైజ్ చేయండని చాలా క్యాజువల్‌గా చెప్పారు. ఈ సమస్యను పరిష్కారం చేయాలంటే ఈ పద్ధతుల్లో ఇంప్రూవ్ చేయాలని చెప్పి కమిటి రిపోర్టులో లేకపోవడం దురదృష్టకరం . గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా వచ్చారు , ఒక ప్రత్యేక కమిటీని ఈవిషయంపై వేస్తామన్నారు. ఇంకొక కమిటి వేసేటట్లయితే ఎన్ని రోజుల్లో రిపోర్టు వచ్చే విధంగా ఆ కమిటీని ఆదేశిస్తారు? ఇంతకుముందు వేసిన కమిటీలో నిధుల గురించి మెన్షన్ చేయలేదు. ప్రతిసంవత్సరం రిలీఫ్‌కుగాని, ఇతర నష్టాలకు గాని కచ్చితంగా వాటికోసం తగిన నిధులు ఇవ్వవలసిన అవసరం వుంది .కాబట్టి గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. తగిన నిధులు ఇచ్చేవిధంగా ఏదైనా ప్రతిపాదన చేస్తారా? మైనర్ డ్రెయిన్స్ నుంచిగాని, మీడియం డ్రెయిన్స్‌నుంచిగాని నీళ్లు వచ్చి మేజర్ డ్రెయిన్స్‌లో పడతాయి. వాటికి షట్టర్స్ లేకపోవడం వల్ల మొన్న కురిసిన భారీ వర్షాల మూలంగా తూముల ద్వారా వెళ్లే వరద నీరు బ్యాక్ వచ్చి ప్రక్కన నుంచి ప్రవహించి కొన్ని లక్షల ఎకరాల్లో వరి పంట నాశనమైంది. కావున వీటికి షట్టర్స్ ఏర్పాటు చేయాలి. అదేవిధంగా డ్రెయిన్స్ ఇంప్రూవ్‌మెంటుకు తగిన నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీమతి జి.ఉమ(తెనాలి):- అధ్యక్షా, తెనాలి డివిజన్‌లో బాపట్ల అలాగే రేపల్లె ప్రాంతాల్లో 1992లో డ్రెయిన్ల మరమ్మత్తులు చేపట్టినప్పటికీ, ఆరోజు నిధులు దుర్వినియోగం వల్లగాని, సరైన లెవెల్స్ మెయిన్‌టెయిన్ చేయకపోవడం వల్ల మొన్న కురిసిన భారీ వర్షాల వల్ల నీటిమట్టం పెరిగి రైతులకు తీరని నష్టం జరిగింది. మొన్న కురిసిన భారీ వర్షాల వల్ల ఈ ప్రాంతాలన్నీ నీటిలో మునిగి వుండడం, గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చి చూడడం జరిగింది. ఇక్కడ వుండే డ్రెయిన్స్‌కు సంబంధించ వుండే అండర్ టన్నెల్స్, వెంట్స్‌ను సరిగా మెయిన్‌టెయిన్ చేయడం లేదు. దానివల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి ఈ ప్రాంతానికి శాశ్వత పరిష్కారం కనుగొనే మార్గాన్ని అన్వేషిస్తారా? అలాగే ఈ టన్నెల్స్, రివెటింగ్స్ మొదలైన వాటి సరైన మెయిన్‌టెనెన్స్‌కు ఎటువంటి చర్యలు తీసుకోవాలని ఆలోచిస్తున్నారు? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతూ, నాకు ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.రామారావు:- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, నల్లమడ డ్రెయిన్ మీద వేసిన ఎక్స్‌పర్ట్ కమిటి రిపోర్టు గురించి చెప్పారు. దాంట్లో వాళ్లు స్పెసిఫిక్‌గా రెకమెండ్ చేయలేకపోయారు. నర్సరావుపేట పైభాగం నుంచి డైవర్షన్ చేయడానికి ఒక ప్రపోజల్, అలాగే నేషనల్ హైవేకు ప్యారలల్‌గా from Nallamada to Gundlakamma ఒక ప్రపోజల్ చేశారు. ఈ రెండింటికి దాదాపు రూ .150 కోట్ల నుంచి రూ.200 కోట్లు అవుతుంది, ఫీజిబుల్ కాదని చెప్పారు. కాని సులభమైన మెథడ్ ఒకటి వుంది. While it is crossing Kommamuru canal, యు.టి.సి .దగ్గర నుంచి make them to Bapatla, ఇపుడు ఎక్జిస్టింగ్‌లో వున్న నల్లమడను లెఫ్ట్ ఆర్మ్‌గా ట్రీట్ చేస్తూ, రైట్ ఆర్మ్‌గా బాపట్ల ప్రక్క నుంచి ప్యార్లీ పాస్ దగ్గరకు తీసుకొచ్చినట్లయితే it will be around 15 - 20 Kms. రూ.40, 50 కోట్లలో అయిపోతుంది. You will be saving the people from the loss of Rs.100 crores. కావున ఈ నల్లమడకు సంబంధించి ఇపుడు నేను చెప్పిన ప్రపోజల్‌ను మరొకసారి ఇంజినీర్ల ద్వారా ఎక్జామిన్ చేయించాలని కోరుతున్నాను. రొంపేరు డ్రెయిన్ కు సంబంధించి ఎక్స్‌పర్ట్ కమిటి రిపోర్టు గురించి చెప్పారు. మద్రిప్రోలు పాలెం దగ్గర ప్యార్లీకి ఇచ్చిన స్ట్రెయిట్‌కు దాదాపు రూ.12కోట్లు అవుతుందని చెప్పారు . It includes everything, not only the excavation of the drain but also the Land Acquisition and other purchases and other things అన్నీఅందులోకే

వస్తాయి . అదేవిధంగా జంటాడపేట దగ్గర తీసుకున్న స్ట్రెయిట్‌కు కూడా అందులో  అన్నీ ఇన్‌క్లూడ్ అవుతాయి.  Please consider that as the total amount.

శ్రీ వి .వెంకటేశ్వరరావు(కాకినాడ):-  అధ్యక్షా, గత మాసంలో కురిసిన భారీ వర్షాల మూలంగా రైతాంగం పంటలు కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.  మా ప్రాంతం సముద్రతీరంలో వుంది  దిగువ ప్రాంతంలో వుంది. మాబాపట్ల నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాల మూలంగా, ఎగువ ప్రాంతంలో పడిన వర్షాల మూలంగా మాప్రాంత వాళ్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.  నల్లమడ డ్రెయిన్‌గాని, ఇటిపి డ్రెయిన్ గాని ఈ రెండూ కూడా మాప్రాంతం గుండా సముద్రంలో కలవాలి. ఈనీరంతా మా దిగువ ప్రాంతంనుంచే ప్రవహించడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మేజర్ డ్రెయిన్ నల్లమడను 1992 లో సిఇఆర్‌పి ద్వారా అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించడం జరిగింది.  ఎగువ ప్రాంతంలో త్రవ్వడం వల్ల, దిగువ ప్రాంతంలోని సీ మౌత్ నుంచి త్రవ్వడం వల్ల మురుగు నీరంతా ఆగిపోయి ఆ ప్రాంతంలో వుండే పొలాలు ముంపుకు గురవుతున్నారు.  సీ మౌత్ నుంచి ఎగువ ప్రాంతానికి త్రవ్వినట్లయితే సమస్యకు శాశ్వతంగా పరిష్కారం లభించగలదు.

నల్లమడ డ్రెయిన్ మీద అప్పిగట్ల ప్రాంతంలో చాలా పాత బ్రిడ్జి ఒకటి వుంది.  అది చాలా న్యారోగా వుండడం వల్ల రహదారికి ఇబ్బంది కలగడమే గాకుండా, నీరు కూడా సరిగా ప్రహహించడం లేదు.  కావున దాన్ని వెడల్పు చేస్తూ ఒక కొత్త బ్రిడ్జిని కట్టాలి.  కొత్త బ్రిడ్జి కడితే నీటి ఫ్లో కూడా ఈజీగా జరుగుతుంది.  నల్లమడ, ఇటిపి డ్రెయిన్లకు  నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

మ.12.00

శ్రీ జక్కంపూడి  రామ్మోహన్ రావు(కడియం)ః  అధ్యక్షా, డ్రైన్స్ మీద డిస్కషన్‌లో తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలను కూడా ఎలవ్ చేసినట్లయితే బాగుండేది.  చిన్న క్లారిఫికేషన్.  మంత్రిగారు ఈ మధ్యన తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రిలో వాటర్ యూజర్స్ కమిటీతో  సమావేశం పెట్టారు.  99 శాతం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులే ఉన్నారు.  వారంతా అన్నారు.  ఫండ్స్ రిలీజ్ చెయ్యడం లేదని, ఎస్టిమేట్స్ తయారుచేసుకోమని చెబితే, ఎస్టిమేట్స్ తయారు చేసుకున్నామని, ఎలక్షన్స్‌కు ముందు  ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇచ్చారు, ఇప్పుడు ఇవ్వరా అని గొడవ పెట్టుకున్నారు.  మంత్రిగారు వాగ్దాటితో సమర్థించుకుని బయటపడ్డారు.  అన్ని పత్రికలలో రాస్తున్నారు.  కలెక్టర్స్ రిపోర్టులు పంపారు.  అధిక వర్షాల వల్ల డ్రెయిన్స్ పొంగి, చాలా డ్రయిన్స్ దెబ్బతిన్నాయి.  కనుక దయచేసి కనీసం ఎకరానికి రు. 100 కు తక్కువ కాకుండా రిలీజ్ చెస్తామని హామీ ఇచ్చారు. రెండు పంటలకు కలిపి రు. 350 నుండి రు. 400 వరకూ పన్ను కట్టించుకున్నారు. ఫండ్స్ మాత్రం రిలీజ్ చెయ్యడం లేదు.  మంచి ఆశయంతో వాటర్ యూజర్స్ కమిటీలు పెట్టారు.  అవి నిర్వీర్యం అయి, బాధ పడుతున్నారు.  90 శాతం వరకూ అధికార పార్టీ అధ్యక్షులే.  వారంతా కూడా ఆ మాట ఎందుకు చెబుతున్నారు? గవర్నమెంట్ మీద నమ్మకం పెట్టుకుని, సడెన్‌గా ఎన్నికలు పెట్టి, గబగబా టిక్స్ పెట్టి, మేము కంటెస్ట్ చేసేందుకు నామినేషన్ వేసుకునే టైం కూడా ఇవ్వలేదు.  మంచి చెడు లేకుండా చేశారు.  ఇప్పుడు వారంతా కూడా అడుగుతున్నారు.  ప్రజలను, రైతులను దృష్టిలో పెట్టుకుని, ఫండ్స్ రిలీజ్ చేసి, పనులు చేయించేలా చెయ్యాలి.

శ్రీ  జలీల్‌ఖాన్ (విజయవాడ-పడమర)ః  మంత్రిగారు బుడమేరు నది గురించి చెప్పలేదు.  ఇప్పుడు వరదలు వచ్చి విజయవాడలో పాతబస్తీ ముంపుకు గురి అయింది.  ఆ నదికి రెండు వైపులా కట్టలు లేకపోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది.  ఈ సారి 3,500 కుటుంబాల వారిని తరలించారు.  10 వేల మందిని స్కూల్స్‌లో పెట్టారు.  మునిసిపల్ కమీషనర్  డ్రయినేజీ,

ఎలక్ట్రిసిటీ విషయాలలో రు. 11.50 కోట్ల వరకూ నష్టం వచ్చిందని ముఖ్యమంత్రిగారితో చెప్పారు. దీనికి శాశ్వత పరిష్కారంగా బుడమేరు నదికి ఎత్తుగా కట్టలు కట్టించి, చర్యలు తీసుకోవాలి.

డా. ఎం . పెదరత్తయ్యః ఈ సమస్యను గురించి ప్రతి సంవత్సరము, ప్రతి సెషన్‌లోను చర్చించడమూ, సమస్య యధాతథంగా ఉండడమూ జరుగుతోంది. ఈ నిపుణుల కమిటీ కూడా, ఇందాక సభ్యులు చెప్పినట్లుగా కరెక్ట్ డెసిషన్ ఇవ్వలేదు. నల్లమడ వరకు ఈ రిపోర్టులు ఉపయోగంగా కనిపించడం లేదు. ముఖ్యంగా కొమ్మమూరు కెనాల్ ని ఎక్కడయితే దాటుతున్నాయో, అక్కడ డ్రెయిన్ సమస్యలు వస్తున్నాయి. నల్లమడ, కొయ్యమర్ల అండర్ టన్నల్స్ గుంటూరు నాలా, కొమ్మమూరు కాలువ దాటే వద్ద ప్రధాన ఇష్యూగా ఇప్పుడు వస్తోంది. దీని గురించి ప్రత్యేకంగా నిపుణులు ఆలోచించాలి. డెల్టా డ్రెయిన్స్ కానీ, అప్‌ల్యాండ్ డ్రెయిన్స్ కానీ ఈ డెల్టా డ్రెయిన్స్ అన్నీ కూడా అప్‌ల్యాండ్స్‌లోకి వచ్చి, డ్రెయిన్ అవుతున్నాయని గుర్తు పెట్టుకోవాలి. కొల్లిమర్ల వద్ద అండర్ టన్నల్స్ 16 ఉంటే, 11 ఫంక్షనింగ్‌లో ఉన్నాయి, 5 లేవు. వాటిని కూడా ఫంక్షనింగ్‌లోకి తెస్తే బాగుంటుంది. 50,60 గ్రామాల టన్నల్స్ క్లోజ్ కావడం, ముంపుకు గురి అయి, పంట నష్టం అవుతోంది. కొమ్మమూరు కెనాల్ క్రింద కూడా డ్రయినేజ్ సిస్టమ్‌నను ఇంప్రూవ్ చేస్తే బాగుంటుంది. సమస్య తీరుతుంది. డబ్బు సమస్య అంటే ఎప్పటికయినా తప్పదు. ప్రతి సంవతరమూ కొంత అని ఇచ్చే కంటే ఒకేసారి, ఏదో రకంగా కేటాయిస్తే, ప్లాన్ ప్రకారం ఖర్చు చేస్తే, రిజల్ట్స్‌ను సాధించే అవకాశం ఉంటుంది. నిపుణుల కమిటీలో గుంటూరు నాలా – రైల్వే బ్రిడ్జి వద్ద మూడు టన్నల్స్ క్రియేట్ చేసి, మూడు మీటర్ల లెంగ్త్‌లో చేసేట్లు చెప్పారు. ప్రాసెస్‌లో ఉందన్నారు. ఏ స్టేజిలో ఉంది? చెప్పాలి. ఓగేరు రిపేర్స్ గురించి రికమెండ్ చేశారు. వాటిని టేకప్ చెయ్యాలి. ఈ సంవత్సరం టేకప్ చేస్తారా?

శ్రీ బి. వెంకటేశ్వర రావుః ఇందాక చంద్రయ్య డ్రెయిన్ బుడమేరు మీద నిపుణుల కమిటీని వేస్తామన్నారు. చాలా సంతోషం . వేసే ముందు చిన్న మనవి. బుడమేరు నుంచి అవుట్‌ఫ్లోస్ ఏవి ఉన్నాయో వాటికి షట్టర్స్ పెట్టించాలి. లేకపోతే 10,15 గ్రామాలు ముంపుకు గురి అవుతున్నాయి. కాకుండా ఉంటుంది. అవుట్ స్లూయిస్ ఉన్న చోట షట్టర్స్ పెట్టడానికి ఏర్పాటు చెయ్యాలి. చంద్రా డ్రెయిన్ మీద షట్టర్స్ పెడితే బాగుంటుంది. షట్టర్స్ లేకపోవడం వల్ల 10,15 గ్రామాలు మునిగిపోతున్నాయి. షట్టర్స్ పెట్టాలి. వాటర్ యూజర్స్ కమిటీలు ఉన్నాయి. రైతుల ద్వారా ఈ పద్ధతి చేయిస్తున్నట్లు ప్రభుత్వం ఇంతకు ముందు చెప్పింది. వీరు 40 శాతం మొత్తాన్ని ముందు తీసుకుని, 40 శాతం తరువాత తీసుకుని, లెక్కలు లేకుండా 89 శాతం డబ్బును చెల్లించడం వల్ల, వారు కాంట్రాక్టు పద్ధతి మీద మాదిరిగా వర్క్ చేయిస్తున్నారు కానీ రైతులకు ఉపయోగంగా చెయ్యడం లేదు. కనుక అజమాయిషీని మాత్రం వాటర్ యూజర్స్ కమిటీకి ఇచ్చి, వర్క్ మాత్రం టెండర్స్ ద్వారా కాంట్రాక్టుకు ఇస్తే బాగుంటుంది. ఆ విధంగా చేస్తే, మంచిది. నిపుణుల కమిటీని కొల్లేరుకు, బుడమేరుకు వేస్తామన్నారు. ఆ రిపోర్టును ఎప్పటిలోగా తెప్పిస్తారు? ఇంతకు ముందు నిపుణుల కమిటీలు ఇచ్చిన రిపోర్టులను అమలు చెయ్యడం లేదు. ఆ విధంగా కాకుండా ఇచ్చిన రిపోర్టును అమలు చేసేట్లు మంత్రిగారు చర్య తీసుకోవాలి. డెల్టా ఏరియాలలో చాలా చోట్ల గుర్రపు డెక్క మహమ్మారిగా తయారవుతోంది. వరదలు రాకముందు చెయ్యాలి, వరదలు లేని ప్రాంతాలలో కూడా గుర్రపు డెక్క సమస్య వల్ల ముంపుకు గురి కావడం జరుగుతోంది. పొలాలు ముంపుకు గురి అవుతున్నాయి. ఈ సమస్యను వార్‌ఫుటింగ్ మీద పరిష్కరించి, నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఇందుకు సరిపడా నిధులు కేటాయించాలి.

మ.12.10

శ్రీ ఎమ్. వెంకట సుబ్బయ్య:- అధ్యక్షా, మీ ద్వారా మంత్రివర్యులకు నా సూచన గుంటూరు జిల్లాలో దుగ్గిరాల, రేపల్లె, కూచినపూడి, తెనాలి, వేమూరు ఈ 5 నియోజక వర్గాలకు సబంధించి గతంలో 11 లక్షల ఎకరాలకు డిజైన్ చేయడం జరిగింది. అది తరువాత 17 లక్షలకు పెరిగింది. ఈ సంవత్సరం మొన్న వచ్చిన వర్షాలకు గౌరవ మంత్రి గారు పది రోజుల తరువాత వచ్చినా కూడా ఒక్కో చోట 200, 1000 ఎకరాలు నీట మునిగి ఉండడం వారు చూడడం జరిగింది. భట్టిప్రోలు, ఆర్. ఎమ్ మెయిన్ డ్రైన్, ఓల్డ్ కోర్స్ డ్రైన్ కావూరి అప్‌లాండ్ డ్రైన్స్ ఉన్నాయి. 40, 50 కి. మీ పై నుంచీ రావడం జరుగుతోంది. డ్రైన్స్ కూడా కొంత వాల్యూ

ఆఫ్ ది లాండ్ పెరగడం వల్ల కొంత ఆక్యుపేషన్ పెరగడం జరుగుతోంది. అలాగే సముద్రంలో మురుగు కాలువలు పడడం, మౌత్ క్లోజ్ కావడం జరుగుతోంది. ఇంపార్టెంట్ డ్రైన్స్ వెడల్పు చేయడం, పర్మనెంట్ సొల్యూషన్ చేయకపోతే ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల పంట నష్టం పోవడం, అలాగే రోడ్లు కూడా విపరీతంగా నష్టపోవడం జరుగుతుంది. ఈ డ్రైన్స్ డెవలప్ చేసే కార్యక్రమం తీసుకుని 5 నియోజక వర్గాలలో 40, 50 కి. మీ ఆయకట్ ఉన్న ఏరియాలో వాటిని డెవలప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.వి. బాలవర్ధన రావు:– అధ్యక్షా, ఈ బుడమేరు డ్రైన్ గన్నవరం నియోజక వర్గానికి వెళ్లి కొల్లేరులో కలవడం జరుగుతోంది. బుడమేరు వరద వచ్చినప్పుడు దాదాపు నియోజక వర్గంలోని 10 గ్రామాలు ముంపుకు గురి కావడం రైతులు ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన పంట వరదపాలు కావడం జరుగుతోంది. ఇంతకు ముందు వెలగలేరు డైవర్షన్ కృష్ణలోకి డైవర్ట్ చేయడానికి కార్య క్రమం తీసుకోవడం జరిగింది. దాదాపు 7500 క్యూసెక్స్ నీరు కృష్ణలోకి వెళ్లడం జరుగుతోంది. ఎక్స్‌ట్రా వచ్చిన నీరు బుడమేరుకు డైవర్షన్ చేయడం వల్ల రైతులు చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. దానిని15000 క్యూసెక్స్‌కు పెంచడానికి కృష్ణలోకి పంపడానికి కార్యక్రమం తీసుకోవడం జరిగిందని విన్నాను. కాలువ వెడల్పు చేసి ఆ నీరు కృష్ణలోకి వెళ్లడానికి ఆ కార్యక్రమం తీసుకుంటారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. హనుమంత రావు:– కొండవీటి వాగు డ్రైన్ విషయంలో ప్రతి సంవత్సరం కూడా వర్షాల వల్ల ఏ కొంత కురిసినా ఎన్నో లక్షల ఎకరాలు మునిగిపోతున్నాయి. ప్రతి సంవత్సరం రైతులకు ఇచ్చే నష్ట పరిహారం కాని, రిపేర్స్‌కు కానీ లక్షల రూపాయలు వెచ్చించి ఖర్చు పెడుతున్నారు. బ్యారేజ్ తూర్పు భాగాన డౌన్‌లో వాటర్‌ని కలిపే డ్రైన్ శాశ్వత పరిష్కారానికి గతంలో కూడా పరిశీలన జరిగింది. ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం వాగు రిపేర్స్ చేస్తున్నారు కానీ శాశ్వత పరిష్కారం చేయడం లేదు. మంగళగిరి నియోజక వర్గం తాడికొండ, గుంటూరు ఈ నాలుగు నియోజక వర్గాలలో కొండవీటి వాగు డ్రైన్ శాశ్వత పరిష్కారం చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావు:– అధ్యక్షా, ఏదైతే రామారావు గారు తెలియజేశారో, ఎక్స్‌పర్ట్ కమిటీ ఇచ్చిన రిపోర్టులో కూడా వారు చూపించిన రెండు సూచనలతో పాటు నల్లమడ కానీ మిగతా డ్రైన్స్ కానీ డిస్చార్జ్ కెపాసిటీ పెంచడానికి, డ్రైన్స్ వెడల్పు చేయడానికి సూచన చేశారు. దానితో బాటు ఏదైనా వీలయినంత వరకు ఈ ఓగేరు నుంచీ వచ్చే మురుగు కాలువ అక్కడ ప్రత్యేకంగా గుండ్లకమ్మ కానీ లేకపోతే కృష్ణానదిలో కలిపితే బాగుంటుంది అని సూచనలు చేయడం జరిగింది. దానికి ఇందాక వారు చెప్పినట్లు నల్లమడ రెండు పాయలుగా చేసే అవకాశం ఉంది. దానిని కూడా పరిశీలనలోకి తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వం కూడా శాశ్వత పరిష్కారం చేయడానికి ఏదైతే ఫీజిబిలిటీ ఉన్నదో అక్కడ నుంచీ నల్లమడ కానీ, గుండ్ల కమ్మ కానీ వీలైతే అవకాశం ఉన్న మేరకు కృష్ణలో కలపడానికి సూచనలు చేయడానికి కమిటీని ఒకటి అపాయింట్ చేసి దానిలో మీరు చెప్పిన సలహాలు కూడా వారికి చెప్పడం జరుగుతుంది. ఈ డ్రైన్స్ విషయంలో దాదాపు ఇప్పటికే బ్రిడ్జెస్ కానీ పి.ఆర్., ఆర్ అండ్ బి కానీ అబ్‌స్ట్రక్షన్స్ వస్తున్నాయి. పాత రోజులలో ఉన్న డిజైన్స్. డిస్చార్జ్ మూలాన ఈ ఇబ్బంది కూడా వస్తున్నది. డిస్చార్జ్‌లో కొంత ఇబ్బంది వస్తున్న మాట వాస్తవం. వీలయినంత వరకు ప్రతి నియోజక వర్గంలో ప్రతి డ్రైన్‌లో కూడా ఈ యు.డి ల మూలాన ఈ బ్రిడ్జి మీద కొంత ఇబ్బంది వస్తున్న ది. సాధ్యమైనంత మేరకు వాటిని అన్నిటిని పెద్దవిగా చేసి డిస్చార్జ్ కెపాసిటీ పెంచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే దీనిని కంట్రోలు చేయడానికి షట్టర్స్ కూడా పెడితే బాగుంటుందని మిగతా వచ్చే డ్రైన్స్‌లో కాని లేకపోతే వెనక్కు రిటర్న్ వాటర్ వచ్చి సబ్‌మర్షన్ కాకుండా ఉంటుంది అని నరేంద్ర గారు చెప్పారు. దానిని కూడా పరిశిలనలోకి తీసుకుని, కమిటీకి నివేదన చేసి దాని పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే రత్తయ్య గారు కొమ్మూరు కెనాల్ దగ్గరకు నల్లమడ కానీ, లేకపోతే వారి ప్రాంతంలో వచ్చే నక్కవాగు, మేకల వాగు కానీ వీటి మూలంగా వచ్చే నీటితో అటు కెనాల్ కానీ, అటు బ్యాక్ వాటర్‌తో సబ్‌మర్జ్ అయ్యే దాని గురించి చెప్పారు. అంతే

కాకుండా ఈ ఫ్లోస్‌ని స్ట్రెయిట్ కట్ లేక చాలా వరకు ఇబ్బంది జరుగుతోంది. వారు సూచనలు ఇచ్చారు. అంతే కాకుండా స్ట్రెయిట్ కట్స్ కావాలని చాలా మండి గౌరవ సభ్యులు చెప్పడమే కాకుండా, ఎక్స్‌పర్ట్ కమిటీలో కూడా స్ట్రెయిట్ కట్స్‌ని ఐడెంటిఫై చేసి అవన్నీ కూడా తీయాలని చెప్పారు. అవన్నీ కూడా సమగ్రంగా పరిశీలన చేసి రేపు వచ్చే దానిలో తీసుకుంటాము. నల్లమడ విషయం చెప్పారు. గతంలో సి.ఇ.ఆర్.పి క్రింద చేసినప్పుడు కొంత అప్‌స్ట్రీమ్స్ చేశారు. క్రింద డ్రైన్స్ తీయలేదు కాబట్టి దాని ఎఫెక్ట్ మూలాన కొంత ఇబ్బంది జరుగుతున్న మాట చెప్పారు. పూర్తిగా అవి తీయలేకపోయినా అక్కడక్కడ డ్రైన్స్ ఇబ్బంది ఉంది. అందుకని క్రింద ఉన్న ఇ.డి.బి డ్రైన్స్ కానీ నల్లమడ డ్రైన్ కానీ క్లియర్ చేయాలని నిర్ణయం తీసుకుని ఆ విధంగా చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే ఖలీల్‌ఖాన్ గారు చెప్పారు. అలాగే రామ్‌మోహన్ గారు చెప్పారు. 304 స్పెసిఫిక్‌గా దానికే వేశారు కాబట్టి దానికే చెప్పగలుగుతాము. అయినా గౌరవ సభ్యులు రెండు, మూడు విషయాలు అడిగారు. బుడమేరు, కొండవీటి వాగు దీనిని కూడా కొంతమేరకు చేయడం జరుగుతోంది. ఆ చర్యలు తీసుకుంటున్నాము. ప్రత్యేకంగా ఆక్రమణలో విషయంలో వెంకట సుబ్బయ్య గారు చెప్పారు. ఇది సరయిన సందర్భం. మన సైడ్ నుంచి అటు రైతాంగం కానీ, ప్రజా ప్రతినిధులు కానీ పూర్తి సహకారం చేస్తే డ్రైన్స్ కానీ, మిగతా వాటిలో ఆక్రమణ తీసి వేయవలసిన అవసరం ఉంది. ఇది పొలాల విషయంలోనే కాదు. హైదరాబాదులో కూడా చూశాము. ఆక్రమణల మూలాన క్లియర్ లేక డ్రైన్స్ వల్లఇబ్బంది జరుగుతోంది. మనం చూశాము. అంతే కాకుండా క్రింది లెవల్ డ్రైన్స్ మీద ఉన్న ఆక్రమణలు తొలగించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ విధంగా వాటర్ యూజర్స్ రైతాంగం కానీ ప్రజాప్రతినిధులు సరయిన సూచనలు చేసి సహకరించండి. ప్రభుత్వం ఆ విధంగా గట్టి చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

అలాగే నిధుల విషయం చెప్పారు. చాలామంది సీనియర్ సభ్యులు ఉన్నారు. అటు పక్క కూడా . వారికి కూడా చాలా మందికి తెలుసు. ఆ విధమైన ప్రత్యేకమైన నిధులు వస్తే తప్ప రెగ్యులర్‌గా వచ్చే నిధులతో చేయలేము. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ సంవత్సరం పర్టిక్యులర్‌గా ఆ జిల్లాలో గ్యాప్‌పిరియడ్ రెండు, మూడు నెలలు ఉండడంతో కొన్ని చేయలేకపోయిన మాట వాస్తవం. వీడ్ కాని, గుర్రపు డెక్క గాని ఇవన్ని దృష్టిలో పెట్టుకుని ఎకరానికి ంరు.45 లు ఇచ్చాము. గతంలో 10 శాతం ఉంటే ఈ సంవత్సరం 30 శాతానికి ఎన్‌హేన్స్ చేసి గుర్రపు డెక్క తీసుకోవడానికి అవకాశం కల్పించాము. గవర్నమెంట్ రూల్స్‌లో, డిపార్టుమెంట్ రూల్స్‌లో ఓన్లీ కెమికల్‌గా ఉండేది. ఇప్పుడు దానిని కూడా సడలించి మాన్యుయల్‌గా ఈ సంవత్సరం డ్రైన్స్‌లో ఉన్న గుర్రపు డెక్కను తీసుకునే అవకాశం కూడా కలుగజేయడం జరిగింది. వచ్చే రోజులలో కనీసం రు.100 లు కావాలి అన్నారు. కానీ వాంటర్ యూజర్స్ కట్టలేదు. ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రతి సంవత్సరం రు.100 లు ఇవ్వడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. అందుకే రెండు సంవత్సరాల అడ్వాన్స్ ఇవ్వడం జరిగింది. అందుకని మరొకసారి గుర్తు చేస్తున్నాను. ఏది ఏమైనా మీ ప్రాంతంలో కానీ మీ కెనాల్స్‌లో కానీ వాటర్ యూజర్స్ కట్టారేమో కానీ ఈ రోజుకి కూడా రు.350 కోట్లకు పైన ఈ వాటర్ సెస్ బకాయిలు ఉన్నాయి. ఆ వచ్చే రేషియోలో పంచాయత్ లో కూడా రైతాంగానికి అంత రాదేమో అనే ఆవేదనతో రు.45 లు ఈ సంవత్సరం ఇచ్చారు. వచ్చే సంవత్సరం కూడా వచ్చే దానిలోఖచ్చితంగా రు.100 /-లు ఇవ్వాలని ఆ వాటర్ యూజర్స్ ఏరియాలకు ఎంత వచ్చినా, అంతా వారికే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. అందుకోసం ఈ సారి కొద్దిగా వసూలు చేశాము. వచ్చేసారి వసూలు అయిన దానిలో ఆ మేరకు వారికి రు.100/- లు, 200/- లు వస్తే ఈ వర్క్స్ కోసం ఇస్తున్నాము. కాబట్టి దానికి కూడా ముందే దాని నుంచి ఇవ్వబోతున్నాము కాబట్టి వచ్చేసారి ఇటువంటి ఇబ్బందులు రాకుండా ఉంటాయి అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మ.12.20

## 2. నిజాం షుగర్స్ లిమిటెడ్ ప్రయివేటీకరణ గురించి.

శ్రీ పి. జగన్మోహన రావు: అధ్యక్షా, పత్రికలలో దీనిపై వచ్చిన శీర్షికను ఈ శాసన సభలో ప్రదర్శించి, మా గొంతులు చించుకున్నా, చాలా సేపు ఆ రోజున బ్రతిమాలినా, అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అంగీకరించలేదు. కనీసం ఈ రోజయినా 304 క్రింద తీసుకున్నందుకు ధన్యవాదాలు. ఇది లక్షలాది మంది రైతులకు సంబంధించిన విషయం . వేలాది మంది కార్మికులకు సంబంధించిన విషయం . కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ గ్రామీణ ప్రాంతాలలోని వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తున్న ఈ సందర్భంలో ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రయివటైజ్ చెయ్యడం వారి ఆర్థిక విషయానికి సంబంధించినది. వారి పరిస్థితిని మార్చే విధంగా ఉండే, ఈ ఆర్థిక విధానానికి ప్రాధాన్యత లేకపోవడం చాలా విచారకరమైన విషయం . ఇప్పుడయినా 304 క్రింద అడ్మిట్ చేశారు. మేము బాధపడేది, శాసన సభ జరుగుతోంది, సభ్యులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలా, వద్దా? సభ అంటే గౌరవం లేదా? పత్రికలలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రయివేటుపరం అని వచ్చింది. సభ మీద ఏ మాత్రం నమ్మకం లేకుండా ఈ రకంగా వ్యవహరించడం పద్ధతి కాదు. సభలో చెబితే సంతోషించేవారము. అవకాశం ఇస్తే దీని మీద చాలా మంది మాట్లాడతారు. ఇది యావత్ రాష్ట్రానికి సంబంధించిన సమస్య. మన రాష్ట్రంలోని తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రా – ఈ మూడు ప్రాంతాలలో ఈ ఫ్యాక్టరీలు విస్తరించి ఉన్నాయి. తమకు తెలియని విషయం కాదు. ఈ ఆర్గనైజేషన్ క్రింద గల ఫ్యాక్టరీలు తెలంగాణా వంటి వాటికి ప్రెస్టీజియస్ షుగర్ ఫ్యాక్టరీ . నిజాం షుగర్ ఫ్యాక్టరీ బోధన్‌లో 62 సంవత్సరాల క్రితం స్థాపించారు. దీని వల్ల ఆ రోజులలో చాలా లాభాలు వచ్చాయి. దీని వల్ల మరొక పది ఫ్యాక్టరీలు వచ్చాయి. ఈ దేశంలో ఇది మొదటిది, ఆసియా ఖండంలో రెండవది. ఆ నాటి నుంచి లాభాలు గడిస్తూ వచ్చిన ఫ్యాక్టరీ ఇది. ఇంత ప్రెస్టీజియస్ ఫ్యాక్టరీని ప్రయివేటుపరం చెయ్యడం అంటే చాలా విచారకరం . దీని వెనుక గల హిస్టరీని మీ దృష్టికి తీసుకు వస్తాను. అప్పుడయినా వారి మనసు కరిగి, ప్రయివేటుపరం కాకుండా చేసేందుకు నా శాయశక్తులా నాకు తెలిసిన విషయాలు చెబుతాను. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ 62 సంవత్సరాల క్రితం స్థాపించారు. ఎన్.ఎస్.ఎఫ్‌కు 57 సంవత్సరాల అనుభవం ఉంది. దురదృష్టం ఆ నాడు 13 శాతం రికవరీ జరిగి, ఉత్పత్తి చేసే నేల ఉంది అని సాయిల్ టెస్ట్ చేసిన తరువాత సుమారు 16 వేల ఎకరాలను నిజాం కాలంలో సేకరించి, ఆ భూమిని నిజాం ఆ ఫ్యాక్టరీ క్రింద ఉంచారు. అది ఈ నాడు 3 వేలకు వచ్చింది. మిగతా 13 వేల ఎకరాలను అంచెలంచెలుగా అమ్మేశారు. దీనికి బాధ్యులు ఎవరు? రైతులకు, కార్మికులకు సంబంధించి ఎంతో మంది జీవితాలకు ఆశాజనకంగా ఉండి, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచి, డైరెక్టుగా రైతులకు లాభాలు కలుగచేసే యూనిట్‌లో 16 వేల ఎకరాలు గల దానిని 3 వేల ఎకరాలకు దించివేయడం ఎవరిది తప్పు? అప్పటి బాయిలర్సే ఇప్పుడు కూడా ఉన్నాయి. సుమారు 12 సంవత్సరాలయింది. ఈ ప్రభుత్వం ఇంకా 4 సంవత్సరాలు ఉంటుంది. అంటే 16 సంవత్సరాలు. ఆ నాటి నుంచి ఇప్పటి వరకూ శ్రద్ధ తీసుకున్నారా? ఇప్పటికీ అవే బాయిలర్స్‌తో నడిపే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఎంత వరకూ సాధ్యం? ఇప్పటికి కూడా వచ్చే సీజన్‌లో క్రషింగ్ చేస్తామనీ, కార్మికులకు ఉపాధి కల్పిస్తామని, వారి బ్రతుకులు మెరుగుచేస్తామని అంటున్నారు. నేను బొబ్బిలి శాసన సభ్యుడిని. అక్కడి ఫ్యాక్టరీలో మరమ్మత్తుల పని చెయ్యడం లేదు. షుగర్ ఫ్యాక్టరీ అంటే ఈ రాత్రి అనుకుని, రేపు ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం ఉండదు. రెండు, మూడు నెలల ముందు నుంచయినా రిపైర్స్ చేసి, సరిచేసుకోడానికి చర్యలు తీసుకుంటే తప్ప మళ్లీ కండిషన్‌లోకి వచ్చి, మంచి రికవరీ రాదు. ప్రభుత్వం సరఫరా చేసే చెరకుకు, పంచదార దిగుబడికి రెండిటికీ పొంతన లేదు, నష్టాలు వస్తున్నాయని అంటున్నారు. ఎందుకు? వాటి రిపైర్స్ గురించి పట్టించుకోకుండా ఉంటే, రికవరీ తప్పకుండా పడిపోతుంది. ఈ రాష్ట్రంలో గల కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు తీసుకుంటే, సారంగపూర్ ప్రక్కనే ఉంది. 11 వందల టన్నులను క్రష్ చేస్తున్నారు. రైతులు, శాసన సభ్యులు, మంత్రులు వెళ్లి వార్నింగులు ఇచ్చి, తప్పకుండా సరైన పద్ధతిలో నడపాలి అని అంటే, 2 శాతం రికవరీ వచ్చింది. రు. 100, రు. 150 రైతులకు ఎక్కువ డబ్బు ఇవ్వగలిగాము. మొదటి నుంచీ ఈ రకమైన కార్యక్రమాలను చేపట్టలేదు. రు. 4 కోట్ల లాభం వచ్చే అవకాశం వచ్చింది. బొబ్బిలి ఫ్యాక్టరీకి సంబంధించి క్రషింగ్ అవుతోంది. బిన్నీకి ఎక్స్‌ప్యాన్షన్‌కు ఇచ్చారు. షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి వేసిన హవుస్ కమిటీలో బిన్నీ వారు కొంత తప్పు చేసినట్లు, మేనేజిమెంటు, అధికారులు తప్పు చేశారని నివేదికలో చెప్పడం జరిగింది. హవుస్ కమిటీ రిపోర్టు ఏమయింది? చాలా స్పష్టంగా దానిలో వ్రాశారు. మేనేజిమెంటు ఫెయిల్యూర్ అన్నారు. ఆలోచించారా? ఈ ప్రభుత్వం అధికారులను మంచి చేసుకునే

ప్రయత్నం చేస్తున్నారు. అది కాదు, వారికి పని చెయ్యాలని చెప్పండి. అధికారులకు పని చేసే బాధ్యత లేదా? ప్రభుత్వంలో ఉన్నారు. అటువంటి అధికారుల మీద చర్య తీసుకోండి, మిగతా వారు బాగా పని చేస్తారు. హవుస్ కమిటీ మరొక రికమండేషన్ చేసింది. ఐపిఎస్, ఐఎఎస్ అధికారులను వాటికి వెయ్యరాదు. వారు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కారు. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌ను వెయ్యాలి. అడ్మినిస్ట్రేషన్ వారిని కాదు. చాలా విషయాలు టెక్నికల్‌కు సంబంధించి ఉంటాయి. వారు నడపాలి తప్ప అధికారులు కాదు. కానీ ఆ సూచనను పట్టించుకోలేదు. వారితోనే కంటిన్యూ చేశారు. ఒక సామెత ఉంది. కుక్కని చంపాలంటే మామూలు కుక్కను చంపితే ప్రజలంతా కుక్కను చంపారని అంటారు, అదే పిచ్చి కుక్క అని ప్రచారం చేసి చంపితే మంచి పని చేశారని అంటారు. ఈ ప్రభుత్వ తీరు ఆ రకంగా ఉంది. ఇప్పుడు యూనిట్‌లో లోపాలున్నాయని, పనికిరాదని, నష్టపోతున్నామని, ప్రభుత్వానికి భారం పడుతోందని చెప్పడం జరుగుతోంది. కానీ ఇది రైతులకు సంబంధించినది.

(శ్రీ ఎం . వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మ.12.30

రైతులు ఆర్థికపరంగా దెబ్బతింటారు. కార్మికులు దెబ్బతింటారు. ఏమాత్రం రైతులను ఆదుకునే ఆలోచన లేకుండా చేశారు. ముఖ్యమంత్రిగారు తాము రైతు బాంధవులమని, పేదవారే తమ దేవుళ్లని చాలా చాలా చెబుతూ వుంటారు. కార్మికులు పేదవారు కాదాండీ ? బొబ్బిలి, సిద్దేశ్వరం ఫ్యాక్టరీలు మూతపడడం వల్ల కార్మికులు రోడ్ల మీద తిరిగారు. నేను డాక్టర్‌గా వుంటూ , ఎంఎల్ఏ కాకపోయినా, వారికి సహాయం చేశాను. వారు ఆర్థిక దుస్థితిలో వున్నారు. ఫ్యాక్టరీలు తెరిచాక వారి కుటుంబాలు బాగుపడి వారిలో ఆనందం వెల్లివిరిసింది. వర్షాధార ప్రాంత రైతాంగానికి కూడా మేలు కలిగింది. ఆ ప్రాంతంలో ఐదు, ఆరు ఎకరాల భూమి వున్న ఆసామీ కూడా మూడు ఎకరాలలో వరి వేస్తే మూడు ఎకరాలలో చెరకు వేస్తాడు. వర్షం తక్కువ పడ్డా చెరకు పండించి , వచ్చే ఆదాయం మీద జీవనం గడుపుతారు. బొబ్బిలి షుగర్ ఫ్యాక్టరీ హిస్టరీ తీసుకుంటే ఎన్నో అవకతవకలు జరిగాయి . రైతుల తాలూకు పేర్లతో బ్యాంకుల నుండి అప్పు తీసుకొని , వారికి యివ్వకుండా మేనేజ్‌మెంట్ వారు మిస్‌మేనేజ్ చేసి, తీసుకున్న అప్పును బ్యాంకుకు కట్టలేదు. మా ప్రభుత్వం 1992లో ఒక కోటీ అరవై లక్షల రూపాయలు యిచ్చి దాన్ని రివైవ్ చేసింది. దాన్ని యిప్పుడు ప్రైవేట్ పరం చేస్తామని అంటున్నారు. మరలా ఇంతకు ముందున్న పరిస్థితి వస్తుంది . దాని గురించి ఆలోచన చేయాలి. యన్‌యస్‌యఫ్ తీసుకున్న తరువాత ఆ ప్రాంతం బాగుపడింది. అక్కడ ఆర్థికంగా, సామాజికంగా మార్పులు వచ్చాయి . అక్కడ ఒక కాలేజ్ వచ్చింది. ప్రజలు ఆనందంగా వున్నారు. దాన్ని ప్రైవేట్‌పరం చేయాలని ఎందుకు ఆలోచిస్తారు? అందువల్ల వచ్చే లాభం ఏమిటి? హిందూపూర్ లోని ఫ్యాక్టరీ రు. 50 కోట్ల విలువగలది. దాన్ని మీరు ప్రైవేటు వారికి ధారాదత్తం చేశారు. ఆ ఫ్యాక్టరీని తెచ్చి కర్నాటకలో పెట్టారు. ఆ ఫ్యాక్టరీ అక్కడ లాభాలు గడిస్తోంది. ఇక్కడే లాభాలతో నడుపుతామని ఎంత మొత్తుకున్నా మీరు యివ్వలేదు. రు. 5 కోట్లకు ఆ ఫ్యాక్టరీని అమ్మారు. ఈ ఫ్యాక్టరీలను తక్కువ ధరకు అమ్మాలనేది మీ వుద్దేశమా? మీ రిపోర్ట్సు చూశాను. ఈ ఫ్యాక్టరీ కొనడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదని వుంది. కామారెడ్డిలో ఒక ఫ్యాక్టరీ పెట్టారు. 2000 టన్నుల క్రషింగ్ కెపాసిటీతో మొదలుపెట్టగా ఇప్పుడు 3,000 టన్నుల క్రషింగ్ కెపాసిటీకి వచ్చింది. లాతూర్ బోధన్ ప్రక్కనే వుంది. 13 శాతం రికవరీతో మహరాష్ట్రలో లాభాలను చేకూరుస్తోంది. మహరాష్ట్రలో పర్‌ఛేజ్ ట్యాక్స్ చాలా తక్కువగా వుంది. ఈ ప్రభుత్వం రు. 90 పర్‌ఛేజ్ ట్యాక్స్ వేసింది. గిట్టుబాటు ధరలు లేక రైతులు బాధపడుతున్నారు. ఇందువల్ల ఫ్యాక్టరీ లాభపడుతుందా, నష్టపోతుందా అనేది ప్రభుత్వం ఆలోచించాలి . తరువాత పర్‌ఛేజ్ ట్యాక్స్‌ను రు. 60కి తగ్గించారు. మా ప్రభుత్వం వున్నప్పుడు రు. 20 వున్న పర్‌ఛేజ్ ట్యాక్స్‌ను రు. 30 చేసి, 15 రూపాయలు తిరిగి యిచ్చాము. మీరు రు. 20 ప్రోత్సాహకంగా యిస్తున్నారు. కానీ మీ పాలసీస్ తప్పుగా వున్నాయి. మన ముఖ్యమంత్రిగారు కేంద్ర రాజకీయాల్లో కీలక పాత్ర వహిస్తున్నారు. మీ రిపోర్టులోనే షుగర్ పాలసీ బాగా లేదని యిచ్చారు. ఇంపోర్ట్ పాలసీ బాగాలేదు. షుగర్ ఇంపోర్ట్ చేయడం వల్ల మనం నష్టపోతున్నాము. ఉత్పత్తిచేసే చెరకుకు, పంచదారకు సరియగు ధర లేక ,చెరకు రైతుకు గిట్టుబాటు ధర

యివ్వలేకపోతున్నాము. కార్మికుల జీతాలు పెంచలేకపోతున్నాము అని అన్నారు. కేంద్రంలో ఎవరు వున్నారు? మీరు భాగస్వాములు కారా?

(ఇంటరప్షన్స్)

ఇంపోర్ట్ షుగర్ విస్తారంగా రావడం వల్ల రైతాంగం దెబ్బతింటోంది. ఇప్పుడు యింపోర్ట్ షుగర్ తక్కువగా వస్తూ వుండవచ్చు. కానీ మూతపడ్డ యూనిట్స్‌ను తెరిపించి వాటిని పటిష్టం చేయాలంటే మరొక ఐదారు సంవత్సరాలు పడుతుంది. రైతులు సహకరించాలి. ఫ్యాక్టరీలు కండిషన్‌లోకి రావాలి. వచ్చే ఐదారు సంవత్సరాల్లో యింపోర్ట్ షుగర్ కోటా పెంచుతే చేసేది ఏమీ లేదు. అందువల్ల యింపోర్ట్ పాలసీ మార్చండి . లెవే షుగర్ రిలీజెస్ కూడా సక్రమంగా లేవు. లెవీ షుగర్ రిలీజెస్ గురించి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. హౌస్ కమిటీ రిపోర్టు విషయంలో కూడా చర్య తీసుకోండి . అందులో అన్నీ వివరంగా చెప్పారు. బిన్నీ కంపెనీ తప్పు చేసినట్లు చెప్పినందున వారిపై చర్య తీసుకోండి. ఇప్పుడున్న ఆఫీసర్లలో బాధ్యులైన వారి మీద చర్య తీసుకోండి. మీకు ప్రైవెటైజ్ చేయాలనే ఆలోచన వుంటే ఒకసారి రైతుల దగ్గరికి, కార్మికుల దగ్గరికి పోయి సంప్రదించండి . నాకు తెలిసినంతవరకు వారు ప్రైవెటైజేషన్‌కు వ్యతిరేకంగా వున్నారు.

(బెల్)

అధ్యక్షా, సమయం యివ్వాలి. ఇది రాష్ట్ర వ్యాప్తంగా వున్న సమస్య. అనేక కుటుంబాల ఆర్థిక యిబ్బందులకు సంబంధించినటువంటిది.

చైర్మన్: సమయం తక్కువగా వుంది. నాతో సహకరించండి. త్వరగా ముగించండి .

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి : నిజాం షుగర్ ఫ్యాక్టరీని పప్పు బెల్లాలకు అమ్మడం చాలా అన్యాయం .

శ్రీ పి . జగన్మోహనరావు: అధ్యక్షా, సిద్దేశ్వరం , బొబ్బిలి ఫ్యాక్టరీలను మెర్జ్ చేస్తున్నారు. అందువల్ల రిట్రెంచ్‌మెంట్స్ ఎక్కువగా వస్తాయి. మేము స్పష్టంగా చెప్పాము. ఆల్కహాల్, కార్డ్‌బోర్డ్, కోజనరేషన్ ఆఫ్ పవర్ ఫ్యాక్టరీస్ పెట్టుకుంటే లాభం వుంటుందని చెప్పాము. చెరకు ఫ్యాక్టరీకి సంబంధించిన యాన్సిలరీ యూనిట్స్ పెట్టవలసిందిగా సూచించాము. డిస్టిలరీస్ పెట్టడంవల్ల బోధన్ షుగర్ ఫ్యాక్టరీకి లాభాలు వచ్చాయి. యాన్సిలరీ యూనిట్స్ పెట్టే విషయంలో ఏమి చర్యలు తీసుకుంటారు? ఆనాడు జనార్దనరెడ్డిగారు శంఖుస్థాపన చేసే సందర్భంలో వాగ్దానం చేశారు. ఆనాడు రెండు కోట్ల రూపాయలు యిస్తామని వారు చెప్పారు. రైతుల మీద, కార్మికుల మీద నిజంగా అభిమానం వుంటే , చిత్తశుద్ధి వుంటే ఈనాడు ఈ ఫ్యాక్టరీలను నిలబెట్టడం కోసం యాన్సిలరీ యూనిట్స్ పెట్టవలసిన అవసరం వుంది. డిస్టిలరీస్,ఆల్కహాల్, కోజనరేషన్ ఆఫ్ పవర్ యూనిట్స్ పెట్టవలసిన అవసరం ఎంతయినా వుంది. 150 మంది వర్కర్స్‌ను ఆ ఫ్యాక్టరీల నుండి మెట్‌పల్లి ట్రాన్స్‌ఫర్ చేశారు. వారు ప్రభుత్వం వారిని కలిస్తే బొబ్బిలి యూనిట్‌లో యిప్పిస్తామని వాగ్దానం చేశారు. నేను మాజీ శాసనసభ్యుడిగా జియం ను వెళ్లి కలిసాను.

చైర్మన్: చెప్పిందే చెప్పకుండా రెండు,మూడు నిముషాల్లో ముగించండి .

శ్రీ పి. జగన్మోహనరావు: అధ్యక్షా, ఇది చాలా ప్రాధాన్యత గల విషయం . రాష్ట్రమంతటికి సంబంధించింది. దీనివల్ల చాలా నష్టపోతున్న విషయం చెబుతున్నాను. తిరగ్గా, తిరగ్గా వారిలో వంద మందిని చేర్చుకున్నారు. మిగతా 50 మంది విషయంలో వంద మందికి యిచ్చే బెనిఫిట్స్ యివ్వకుండా చేశారు.

మ.12.40

నేను మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే, ఈ 50 మందికి కూడ బెనిఫిట్స్ ఇవ్వండి. మీరు కనుక అసలు యాన్సిలరీ యూనిట్స్ కనుక పెట్టి ఉండి ఉంటే, ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. మీ యొక్క రిపోర్టులోనే చెప్పారు. ఏమిటంటే మిర్యాలగూడ, హిందూపూర్‌లో చక్కెర ఫ్యాక్టరీలు పెట్టాం, కాని నష్టాలు వచ్చాయని చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉండే నీటిని ఆధారంగా చేసుకొని మిర్యాలగూడ వద్ద పెట్టామన్నారు. మరి నాగార్జునసాగర్ నీటి విషయంలో మీరు ఏమి చర్య తీసుకున్నారు? నీళ్లే ఇవ్వలేదు. అదే విధంగా శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో ఉండే నీటిని ఆధారంగా చేసుకొని మెట్‌పల్లి వద్ద చక్కెర ఫ్యాక్టరీ పెట్టామన్నారు . దాని మీద ఏమి చర్య తీసుకొన్నారు? అట్లాగే జంఝావతి నదిలోని నీటిని ఆధారంగా చేసుకొని బొబ్బిలి వద్ద చక్కెర ఫ్యాక్టరీ పెట్టామన్నారు. జంఝావతి నది నుండి నీటిని తీసుకొనేందుకు కావలసిన చర్యలు మీరు తీసుకొన్నారా? మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను-- మైనర్ ఇరిగేషన్ వనరుల నుండి కాని మీడియం ఇరిగేషన్ వనరుల నుండి కాని నీటిని ఉపయోగించుకొనేందుకు వీలుగా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదో సభ ముందు ఉంచమనండి. ఈనాడు ఇరిగేషన్‌ను, పవర్ సెక్టార్స్‌ను పూర్తిగా నెగ్లెక్ట్ చేయడం వల్లనే పవర్ విషయంలో ఇంత అధ్వాన స్థితి ఏర్పడింది. ఇరిగేషన్ విషయంలో ఇంత అధ్వాన పరిస్థితి ఏర్పడింది అని మీకు మనవి చేస్తున్నాను. దానికి బాధ్యులు మీరే. యూ ఆర్ రెస్పాన్సిబుల్ ఫర్ సచ్ థింగ్స్. మా ప్రాంతంలో మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఎంత మేలు చేస్తే అంత మేలు జరుగుతుంది. మా దగ్గర చెయిన్స్ ఆఫ్ ట్యాంక్స్ ఉన్నాయి. జంఝావతి ప్రాజెక్టును మీరు తీసుకొని రండి, మీకు బొబ్బిలి షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో గల ఆయకట్టుకు సమృద్ధిగా నీరు వస్తుంది. మా దగ్గర రెండు చిన్న నదులున్నాయి. గత మే నెలలో ఆర్ అండ్ బి మినిస్టర్‌గారు వచ్చినపుడు, మే నెల మధ్యలో గూడ ఆ నదిలో నీరు ప్రవహిస్తుంటే, చూసి ఆశ్చర్యపోయారు...

ఛైర్మన్: సబ్జెక్టులోకి రండి.

శ్రీ పి. జగన్మోహన్‌రావు: ఐ యామ్ కమింగ్ టు ది పాయింట్. ఎందుకంటే చెరుకు ఉత్పత్తి లేకనే ఫ్యాక్టరీలను మూసివేశామన్నారు . కాబట్టి ఇరిగేషన్ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తే, చెరుకు ఉత్పత్తి పెరుగుతుంది.

CHAIRMAN: Please come to the point. It will take two days if you go on like this. The subject is important but it has to be covered in a very short time. You give the important points.

శ్రీ పి. జగన్మోహన్‌రావు: ఇరిగేషన్ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తే, కనీసం శ్రీరామ్‌సాగర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో ఉండే నీటిని పొందడంలోకాని, జంఝావతి వంటి మైనర్ ఇరిగేషన్ నుండి నీటిని పొందే విషయంలో కాని మీరు ప్రయత్నం చేసి ఉండి ఉంటే, ఆ ప్రాంతాల్లో ఎక్కువ చెరకు పండించడానికి అవకాశం ఏర్పడేది, తద్వారా ఆయా ఫ్యాక్టరీలకు చెరుకును ఎకువుగా తరలించడం, తద్వారా ఫ్యాక్టరీ క్రషింగ్ సామర్థ్యం పెరిగి, లాభాలు వస్తాయని చెప్పేందుకే ఈ విషయాలు చెపుతున్నాను. దీంట్లో తప్పు ఉంటే చెప్పండి, మేము సరిదిద్దుకొంటాం . ఇది రిలేటెడ్ సబ్జెక్టే అధ్యక్షా. మీరు సహృదయంతో నా సూచనలను స్వీకరించి, చర్యలు తీసుకోవాలన్నదే నా ఉద్దేశ్యం . నేను చెప్పిన ప్రకారంగా చర్యలు తీసుకొంటే, తప్పకుండా ఈ ఫ్యాక్టరీస్ సర్‌వైవ్ అయ్యే అవకాశం ఉంటుంది . అట్లాగే మా యొక్క డిమాండ్ ఏమిటంటే, హౌజ్ కమిటీ యొక్క రిపోర్టును మీరు

అమలుచేయండి. రెండవది, ఆల్ పార్టీస్ మీటింగ్ ఒకదానిని పెట్టండి అంతే కాని క్యాబినెట్ డిసైడ్ చేసిందని చెపితే, మేము మిమ్మల్ని అనుమానించవలసి వస్తుంది. ఇంతకుముందు ఎన్ని అండర్ హ్యాండ్ డీలింగ్స్ జరిగాయో మాకు అర్థం కావడం లేదు. గతంలో మీకు ఇష్టం వచ్చిన వాళ్లకు ఏ ప్రీతితో --పార్టీ ప్రీతితో ఇచ్చారో, బంధు ప్రీతితో ఇచ్చారో తెలియదు కాని లాభాలో నడుస్తున్న ఈ ఫ్యాక్టరీలను, నష్టాలు వస్తున్నాయని చెప్పి రిపోర్టులు వ్రాయించారు. ఎం .డి.లను మీ చేతుల్లో పెట్టుకొని ఆ విధమైన రిపోర్టులు వ్రాయించుకుంటున్నారు. ఈనాడు ఈ ఎన్.ఎస్.ఎఫ్. ను ప్రయివేట్‌పరం చేయడం చాల దురదృష్టకరం . చెప్పవలసినవి చాల చెప్పలేకపోయాను. ఏది ఏమైనప్పటికీ, ఈ ఫ్యాక్టరీని ప్రయివేట్‌పరం చేయకుండా ఉంటే మీకు మంచి పేరు వస్తుంది, ప్రజల్లో మీకు మంచి పేరు రావాలి , వారికి మీరు మేలు చేసినవారవుతారు. ఈ ఫ్యాక్టరీని ప్రయివేట్ వాళ్లకు ఇవ్వకుండా రైతులకే అప్పజెప్పండి. జహీరాబాద్, మెదక్, చాగల్లు యూనిట్స్ లాభాల్లో ఉన్నాయనన్నారు. మిగతా యూనిట్స్ ఎందుకు నడవడం లేదు ? వాటిని కూడ లాభల్లో తెచ్చేందుకు నేను చెప్పిన డిఫెక్ట్స్‌ను రెక్టిఫై చేసి, ఆ యూనిట్స్ ప్రయివేట్‌పరం కాకుండా చూసే బాధ్యత మీ మీద ఉంది అని మీ ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ టి.వెంకటరమణారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు వచ్చినా గాని రైతుల్ని ఆదుకొంటామని చెప్పడం, రైతుల కోసం మా ప్రాణాల్ని అర్పిస్తామని ఈ మైక్ పట్టుకొని చెప్పడమే తప్ప, ఈ మైక్ వరకే పరిమితం కావడం తప్ప, వాస్తవానికి రైతుల్ని ఎవరూ ఆదుకోవడం లేదు. మొన్న 'వార్త' దినపత్రికలో ఎన్..ఎస్.ఎఫ్.ను ప్రయివేట్‌పరం చేస్తున్నట్లుగా వచ్చింది. నేను ఆ రోజు అర్థరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఇంటర్‌నెట్‌లో చూస్తున్నప్పుడు షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్‌కు పేమెంట్స్ చెల్లించే వార్త వస్తుందేమో అని వేయిట్ చేస్తూ ఉంటే, తీరా ఈ వార్త చూశాక మాకు చాల నిరాశ ఎదురయింది. రైతులకు చెల్లించవలసిన బకాయిలను కాని, కార్మికులకు చెల్లించవలసిన బకాయిలను గాని చెల్లించకుండానే చక్కెర ఫ్యాక్టరీలన్నింటిని ప్రయివేట్‌పరం చేయడం చాల దురదృష్టకరం . ముఖ్యంగా 60 సంవత్సరాల చరిత్ర కల్గిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రయివేట్ పరం చేయడం చాల దురదృష్టకరం . నిజానికి ఈ ఫ్యాక్టరీని చూసి మనం గర్వపడాలి. ఈ ఫ్యాక్టరీ ఒకప్పుడు నష్టాల్లో నడుస్తుంటే, దానిని లాభల్లోకి తెచ్చేందుకు అటు రైతులు, ఇటు కార్మికులు ఎంతగానో సహకరించి కష్టపడి లాభాల్లోకి తీసుకొనివచ్చారు. ఫ్యాక్టరీకి చెరుకును అందించాలనే సదుద్దేశ్యంతో వేల రూపాయాలను ఖర్చు పెట్టి బావులు త్రవ్వుకొని, ఎన్నో ఇబ్బందులు పడి అధిక మొత్తంలో చెరుకును పండించి, ఫ్యాక్టరీకి పంపించడం జరిగింది. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను-- ఫ్యాక్టరీని ప్రయివేట్‌పరం చేయాలనుకొంటే, రైతులకు చెల్లించవలసిన బకాయిలను ప్రయివేట్ వ్యక్తులు చెల్లించే విధంగా ప్రభుత్వం గ్యారంటీ ఏదైనా ఇస్తుందా? మొత్తం 33 కోట్ల రూపాయల బకాయిలుంటే, మొన్న కొంచెం అమౌంట్ రిలీజ్ చేశారు. ప్రభుత్వమే అటువంటి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుంటే, మరి ప్రయివేట్‌పరం చేసినట్లయితే ఆ వచ్చే ప్రయివేట్ వ్యక్తులు ఏమి చేస్తారు? జనవరి నుండి పేమెంట్ విషయంలో జాప్యం జరుగుతున్నది. ప్రస్తుతం 150 టన్నుల చక్కెర నిల్వలున్నాయి. వాటిని కేంద్రప్రభుత్వానికి అమ్మి, డబ్బు తీసుకొని, బకాయిలు చెల్లించినట్లయితే బాగుంటుంది. నేను ముఖ్యంగా కోరేది ఈ షుగర్ ఫ్యాక్టరీని వేరే ప్రాంతాలకు తరలించవద్దు, ప్రయివేట్‌పరం చేసే బదులు రైతులకే ఆ ఫ్యాక్టరీ అప్పజెప్పాలని కోరుతున్నాను.ఎందుకంటే ఈ ఫ్యాక్టరీ వాళ్ల కష్టార్జితం . చక్కెర శాఖ మంత్రిగారికి అదనంగా టూరిజం శాఖ కూడ నిర్వహిస్తున్నారు. ఆ శాఖ మంత్రిగా వారు నిజాం కాలం నాటి ఆభరణాలను మ్యూజియంకు తరలిస్తున్నారు. అంటే నిజాం కాలం నాటి ప్రాజెక్టుల విషయంలో ఏమైన కోపం ఉందా? ఈ ఫ్యాక్టరీని కూడ మ్యూజియంలోకి తరలించే ఆలోచన ఉందా? ప్రత్యేకించి నేను కోరేది రైతులకు అన్యాయం జరగవద్దు. ఇస్తే రైతులకు ఇవ్వాలి లేదా, ప్రభుత్వమే దీనిని నడపాలి. ఈనాడు కోఆపరేటివ్ రంగంలో ఉన్న చక్కెర యూనిట్స్ లాభాల్లో నడుస్తుండగా, ఒక్క ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్.ఎస్.ఎఫ్. ఫ్యాక్టరీయే ఎందుకు లాస్‌లో నడుస్తున్నది? మంత్రిగారే తమ నోట్‌లో చెప్పారు--1980 దశకం మధ్యలో బొబ్బిలి, సీతానగరంలోని ఖాయిలాపడిన నష్టాలతో నడుస్తున్న ప్రయివేటు చక్కెర మిల్లులను స్వాధీనం చేసుకోవడం, జహీరాబాద్, మెట్‌పల్లిలోలోని చక్కెర యూనిట్ల విస్తరణకు తప్పుడు సలహాలివ్వడం, మెషనరీ సరఫరాదారు అయిన మెస్సర్స్ బిన్నీ లిమిటెడ్ దోషపూరిత ఎంపిక మూలంగా మూడు ప్రాజెక్టులను పూర్తి చేయడంలోఅమిత

జాప్యం నిజాం షుగర్ ఫ్యాక్టరీ నష్టాల్లో నడవడానికి కారణం అని చెప్పారు. దానికితోడు చెరుకు పండించే రైతుల్ని ప్రభుత్వం ప్రోత్సహించకుండా, వారికి గిట్టుబాటు ధరలు ఇవ్వకపోవడం వల్ల కూడ ఇబ్బందులేర్పడుతున్నాయి. ముఖ్యంగా, ఇంతకుముందు ఖత్రీ అనే ఎం .డి రైతుల్ని నిరుత్సాహపరుస్తూ, రైతుల్ని మోసం చేయడానికి ప్రయత్నించారు. అందులో భాగంగా యాజమాన్యం వారు ఒక బ్రోచర్‌ను తీసారు. అది చాల తప్పు . దానిని మీ ద్వారా పంపిస్తాను.

మ.12.50

రైతులను డిస్కరేజ్ చేసి వారిని షుగర్‌కేన్ పంటను పెట్టకుండా చేసి, ఇప్పుడు షుగర్‌కేన్ లేదని, ఫ్యాక్టరీని నడపలేమని చెబుతూ, రైతులను మోసం చేస్తే ఆ విధంగా చేసిన వారు బాగుపడరు. పేమెంటు విషయంలో రైతులు బోధన్, మెట్‌పల్లిల్లో ధర్నాలు చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆలస్యంగా స్పందించింది. ప్రైవేటీకరణ చేస్తామని చెప్పి, పేమెంటు చేయడం అనేది రైతులను మోసం చేయడమే అవుతుంది. ప్రత్యేకించి కోరేది, అటువంటి ఎమ్.డి.లు ఈ విధంగా రైతులకు అన్యాయం చేస్తే వారికి శాసనసభ ప్రాంగణంలోని గాంధీ గారి విగ్రహం వద్ద సన్మానం చేస్తే బాగుంటుంది. నేనడిగేది, ఏ ప్రభుత్వం వచ్చినా లాభాలలో నడుస్తున్న ఫ్యాక్టరీకి ఎక్స్‌టెన్షన్‌కు పోతారు. ముందుముందు రాబోయే రోజులలో మొదలే జాగ్రత్తపడే విధంగా ప్రభుత్వాలు నడుస్తూ, అధికారం కోసం పాకులాడుతున్నాయి. ఇది రైతుల కోసం కాదు. ఈరోజు కేంద్రప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కోసం 60 శాతం నిధులు కేటాయిస్తే, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం లాభం చేస్తామని చెప్పి స్పందించి, ఇండస్ట్రీస్ మూతబడకుండా, మరోచోటుకు తరలించకుండా, రైతులకు అప్పగించాలని మంత్రి గారిని కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు, మధ్యలో డిస్టర్బు చేయనందుకూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. రాజయ్య ః- అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీలు ఒకప్పుడు లాభాల బాటలో ప్రగతిపథంలో నడిచే వాటిని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేక ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా ప్రైవేటుపరం చేయాలనే ప్రయత్నం చేస్తోంది. ఇటీవల అఖిలపక్షం సమావేశం జరిగినపుడు షుగర్ ఫ్యాక్టరీ తీరుతెన్నుల గురించి సమీక్షిస్తున్నపుడు ప్రపంచబ్యాంకు ప్రతినిధులు కూడా ఆ అఖిలపక్ష సమావేశంలో హాజరయ్యారంటే, అది చెరకు రైతుల దౌర్భాగ్యం కాక మరేమిటి? ప్రభుత్వానికి నేను విన్నవిస్తున్నాను. నిజాం షుగరు ఫ్యాక్టరీకి ఉన్న రైతాంగం 7 వేల మంది ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది. మెదక్, నల్గొండ, కరీంనగరు జిల్లాల నుంచి 25 వేల మంది కార్మికులు, 700 మంది ఉద్యోగులు ఫ్యాక్టరీని మూసి వేస్తే రోడ్డుపాలై, బజారున పడతారని మనవి చేస్తున్నాను. కాబట్టి దయచేసి, ఈ షుగరు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయకుండా నడిపించాలని కోరుతున్నాను. ఇది దక్షిణ భారతదేశంలోనే మార్గదర్శకంగా నిలిచింది. అటువంటి ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీని మూసి వేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది. నిలువెత్తు నిదర్శనంగా చేపట్టే ఈ చర్యల వల్ల రైతాంగం బ్రతుకులు ఏమి కావాలి? దీనిని మూసివేస్తే తమకు తీరని నష్టం కలుగుతుందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఒక పక్క 4వ తేదీన మంత్రివర్గ సమావేశం జరిపి దీనిని యథాతథంగా నడిపిస్తామని, లాభాల బాటలో నడిపిస్తామని చెప్పారు. తెల్లవారి, 5వ తేదీ నాడు ప్రైవేటు పరం చేస్తామని చెప్పి, రెండు నాల్కల ధోరణిలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచబ్యాంకు నిబంధనలకు లోబడి పని చేస్తోంది. ఉద్యోగస్థులకు ఇవ్వవలసిన రూ.18 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారు. రూ.100 కోట్ల నిధులు కేటాయించి, ఈ నిజాం షుగరు ఫ్యాక్టరీని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఎట్టి పరిస్థితులలోనూ దీనిని ప్రైవేటుపరం చేయడానికి వీలు లేదని కోరుతున్నాను. ఆంధ్రలో విజయనగరంలోనే ఒక్క ఫ్యాక్టరీ ఉంది తప్ప, మిగిలిన ఫ్యాక్టరీలన్నీ వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణాలోనే ఉన్నాయి. ప్రాంతీయ అసమానతలకు అవకాశం ఇవ్వకుండా ఈ షుగర్ ఫ్యాక్టరీలను ప్రభుత్వమే నడిపించి, రైతాంగానికి ఎటువంటి భయభ్రాంతులకు అవకాశం లేకుండా చేయాలని సభాముఖంగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రైతాంగానికి అనేక సమస్యలున్నాయి. ఈ రైతాంగం సమస్యలను పరిష్కరించి, ఈ నిజాం షుగరు ఫ్యాక్టరీని ప్రభుత్వమే నడిపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. జనార్ధన్(చెన్నూరు) :- అధ్యక్షా, ఈనాడు 304 కింద నిజాం షుగర్ ఫ్యాక్టరీ మరియు దానికి సంబంధించిన రైతులను ఆదుకునే విషయం చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా తెలియజేసేదేమిటంటే, ఈ నిజాం షుగరు ఫ్యాక్టరీని 1936లో బోధన్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. ఆసియాలోనే ఒక మంచి ఇండస్ట్రీగాను, మరియు ఈ రాష్ట్రంలో దాదాపు వేలాదిమంది చెరకు పండించే రైతుల ఆర్థిక స్థితి మెరుగుపరచేదిగానూ దీనిని ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేశారు. కాని దురదృష్టం ఏమిటంటే, 1976 వరకూ ఈ ఇండస్ట్రీ లాభాల వైపు నడుస్తూ, రైతులను ఆదుకుని, గిట్టుబాటు ధర ఇచ్చి ముందుకు పోయింది. 1976-77లో అప్పటి బోర్డు గాని, అప్పుడున్న ప్రభుత్వం కాని ఈ సంస్థను ఎక్స్‌టెన్షన్ చేయాలనే ఉద్దేశంతో దాదాపు 3 ఇండస్ట్రీస్‌గా విస్తరించడానికి ప్రపోజ్ చేసి, ప్రభుత్వ పర్మిషను తీసుకుని దీనిని 'బిన్నీ' అనే కంపెనీకి అప్పగించడం జరిగింది. అధ్యక్షా, ఈ బిన్నీ ఇండస్ట్రీ అప్పటికే సిక్ ఇండస్ట్రీ. బి.ఐ.ఎఫ్.ఆర్.కింద ఉంది. వాస్తవంగా ఈబిన్నీ కంపెనీకి అనుభవం లేదు. కేవలం రైస్ మిల్సు నడిపే అనుభవమే తప్ప, షుగర్‌కేన్‌లో అనుభవం లేదు. లేకపోయినా అప్పుడున్న బోర్డు వైస్ ప్రెసిడెంట్, జి.ఎం .లు వాళ్లతో కుమ్మక్కయి, ముఖ్యమంత్రితో డైరెక్టుగా మాట్లాడి, అనుమతి తీసుకుని వారికి ఇవ్వడం జరిగింది. దీనిని 3 సంవత్సరాలలో పూర్తి చేయాలనే కండిషను పెట్టినప్పటికీ, దాదాపు 6 సంవత్సరాలకు కూడా పూర్తి చేయలేదు. దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో దీనిని చేయాల్సి ఉండగా, జాప్యం చేయడం వల్ల అదనంగా మరో రూ.20 కోట్లు నష్టం వచ్చింది. మొత్తం రూ.60 కోట్లు నష్టాలకు ఈ సంస్థ వెళ్లింది. ఆ విధంగా ఇది దినదినం నష్టాలలోకి వెళ్లకుండా, ఈ తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఇతర సంస్థల నుంచి అప్పు తీసుకుని, వీరికి అప్పుగా ఇచ్చి, వారికి జీతాలు చెల్లించి, రైతులకు తోడ్పడే విధంగా ముందుకు పోయారు. ఇప్పటికీ దాదాపు రూ.36 కోట్లు పేమెంటు చేయాల్సిఉంది. నేను కూడా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను చెల్లించమని. ఇదే కాకుండా మిత్రులు మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ప్రైవేటుపరం చేస్తామంటున్నదన్నారు. అధ్యక్షా, ఒక్క విషయం ఆలోచించాలి. 17-12-1993న కాంగ్రెసు గవర్నమెంటు ఉన్నపుడు అప్పటి క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయాలని డెసిషన్ తీసుకుంది. ఈనాడు కొత్తగా తీసుకున్న నిర్ణయం కాదిది. ఇదే కాకుండా ఈ సంస్థ నష్టాల వైపు ఎందుకు పోతోంది, ఏ విధంగా లాభాలు తీసుకురావాలన్న విధంగా 1995లో ఒక హౌస్ కమిటీని వేయడం జరిగింది. ఈ హౌసు కమిటీ రిపోర్టు కూడా ఇచ్చింది. 1976-77లో బోర్డు తీసుకున్న నిర్ణయం వల్ల రూ.70 - 80 కోట్లు నష్టాల వైపు వెళ్లడం జరిగిందని ఆ రిపోర్టులో చెప్పడం జరిగింది. దీనిని బిన్నీ కంపెనీ నుంచి రికవరీ చేయాలని కూడా ఆ హౌస్ కమిటీ రిపోర్టు ఇవ్వడం జరిగింది.
మ 1.00

దయచేసి ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఈ రికవరీల విషయంలో ఆలోచించి రికవరీలు చేయాలని సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను . చెరకు టన్ను రేటు ఈనాడు రు 850 ఉంది . దానిని షుగర్‌గా మార్చడానికి అయ్యే ఖర్చు రు 600 లతో కలుపుకొని మొత్తం టన్నుకు రు 1450 ఖర్చు అవుతోంది . కానీ షుగరు కొనుగోలు చేయాలంటే టన్నుకు రు 1200 అవుతుంది . ఈ విధంగా చూచినప్పుడు ప్రతి సంవత్సరం దాదాపు రు 35 కోట్ల నష్టం వస్తున్నది . ఈ విధంగా నష్టాల వైపు పయనిస్తున్న దీనికోసం ప్రభుత్వం అనేక విధాలుగా ఆలోచిన చేసిన మీదట, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్న డెసిషన్‌ను కూడా గమనించి సబ్ కమిటీ రిపోర్టు, హౌస్ కమిటీ రిపోర్టులను కూడా దృష్టిలో పెట్టుకొని ప్రైవేటైజ్ చేయాలని రాష్ట్రప్రభుత్వం ముందుకు సాగుతోంది . ఇంకొకవైపు జాతీయస్థాయిలో చూచినా కూడా షుగర్ ఇండస్ట్రీ సంక్షోభంలో పడింది . దీనిని నివారించాలంటే ప్రైవేటు సెక్టారు ద్వారా రైతులను ఆదుకొనే ఉద్దేశ్యంతో రైతులు ముందుకు పోవాలని ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చినా రైతులు అవగాహన వచ్చే విధంగా ముందుకు రాలేదు . అందువలన ఈ పరిశ్రమను ముందుకు వచ్చిన ప్రైవేటు వారికి ఇచ్చి తద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ

సంస్థను ప్రైవేటైజ్ చేయాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నది. కేవలం ఒక షుగర్ ఇండస్ట్రీనే కాదు చాలా పరిశ్రమలు ఈనాడు నష్టాలలో నడుస్తున్నాయి. వాటిపైన ఆధారపడ్డ కార్మికులను ఆదుకోవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉంది. ఆ విధంగా ఆలోచించుకొని రాష్ట్ర భవిష్యత్తును ముందుకు తీసుకొని వెళ్లడం జరుగుతోంది. ఈనాడు షుగర్‌కేన్ జ్యూస్ తయారుచేస్తున్నాము. అందుకు వాడే ఇంధనానికి ప్రత్యామ్నాయం ఆలోచించగలిగితే లాభాలు వచ్చే అవకాశం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. షుగర్ ఇండస్ట్రీని కాపాడడానికి ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలనీ, ఈ పరిశ్రమను ప్రైవేటైజ్ చేసి ఆదుకోవాలని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీ టి. జీవన్ రెడ్డి :** అధ్యక్షా, గౌరవ పెద్దిరెడ్డిగారు మా జిల్లా వాస్తవ్యులు. వారు చక్కెర శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకొన్నపుడు మేము చాలా సంతోషించాము. ఎందుకంటే, కరీంనగర్ జిల్లాలో వున్న మెట్‌పల్లి షుగర్ ఫ్యాక్టరీ అంతకంటే ముందు అమ్మకానికి పెట్టడం జరిగింది మా జిల్లా మంత్రివర్యులు సంబంధిత శాఖ బాధ్యతలు తీసుకొంటున్నారు. ఈ షుగర్ ఫ్యాక్టరీ నిలబెడతారని ఆశించాము. ఆ రోజు అసలు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ఒకటే అమ్మకానికి పెడితే, ఈరోజు మంత్రిగారు వచ్చి మొత్తం సంస్థను అమ్మకానికి పెట్టారు. ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం మద్దతుతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నడుస్తున్నది. ఏ ప్రభుత్వం గానీ నష్టాలలో నడుస్తున్న పబ్లిక్‌రంగ సంస్థలను ఏ విధంగా లాభాలబాటలో తీసుకొనిపోవాలనే ఉద్దేశ్యంతో ఆలోచన చేసి, పరిపాలనను సమర్థతతో ముందుకు తీసుకొని పోవాలి. అటువంటిది ఈనాడు కేంద్రంలో ఏవిధంగా పబ్లిక్‌రంగ సంస్థలను అమ్మకానికి పెట్ట గలుగుతామా, సంవత్సరం లోపల ఎన్ని సంస్థలను అమ్మగలుగుతామా అని ఆలోచన చేయడానికి ఒక మంత్రిని నియమించారు. ప్రభుత్వవిధానం ఏవిధంగా పోతుందనే దానికి ఇది నిదర్శనంగా చెబుతున్నాను. ఈరోజు నిజాం షుగర్ ఫ్యాక్టరీ పుట్టక ముందే చెప్పారు నైజాంప్రభుత్వ కాలంలో తెలంగాణాలో వెనుకబడిన రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా దిగుబడిని ఇచ్చే పంట పండించడానికి ప్రోత్సహించాలని మన నిజామాబాద్ జిల్లా బోధన్‌లో మొదటి షుగర్ ఫ్యాక్టరీ పెట్టారు. దానిని విస్తరించి తెలంగాణాలోను, ఇతర ప్రాంతాలలోను ఎన్నో షుగర్ ఫ్యాక్టరీలను నెలకొల్పడం జరిగింది మంత్రిగారు ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో నష్టపోవడానికి కారణాలు చెప్పారు ఈ కారణాలు ప్రభుత్వ అసమర్థతను మాత్రం తెలియజేస్తున్నాయి. ఈ కారణాలకు బాధ్యులెవరనేది దయచేసి మంత్రిగారు పరిశీలించాలని చెబుతున్నాను. ఇందులో రైతుల దో షం ఎక్కడ వుంది ? వారి దోషం వుంటే తప్పు పట్టము ఆ విధంగా కాకుండా అధికారుల అసమర్థత, నష్టాలలో పోతున్న ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీలను నిజాం షుగర్ ఫ్యాక్టరీకి జోడించి, దీనికి వసున్న లాభాలను ఇతరత్రా మళ్లించడానికి బాధ్యులు ఎవరు ? ఆవిధంగా చేసి షుగర్ ఫ్యాక్టరీ నష్టాలలో ఉంది కాబట్టి అమ్మకానికి పెడుతున్నాము అంటే ఎంతవరకు సమంజసం ? ఏ ప్రభుత్వ విధానమయినా మన ఉత్పత్తులను ఎంతవరకు ఎగుమతి చేయగలుగుతామనేది చూడాలి అటువంటిది మనవద్ద మనకు సరిపోయే స్థాయిలో రైతులు షుగర్ పండిస్తున్నప్పటికీ , ఉత్పత్తి, ఉత్పాదకత కలిగివున్నా, మనకు అవసరం లేకపోయినా శత్రు దేశాల నుండి షుగర్‌ను ఇంపోర్ట్ చేసుకొని మన శత్రుదేశాలను ఆర్థికంగా బలపరుస్తున్నామనే విషయం మర్చిపోరాదు పాకిస్థాన్ నుండి ఇంపోర్ట్ చేసుకున్నారు. గడచిన రెండు సంవత్సరాల నుండి మనకు అవసరం లేకున్నా చక్కెర దిగుమతి చేసుకోవడం , నష్టాల బాటలో పోవడానికి ఇది కూడా ఒక కారణం అని మీరు తెలిపారు. While Nizam Sugar Limited has been continuously incurring losses, most of the Sugar Factories in the private sector are running profitably. ప్రైవేటు షుగర్ లాభాలబాటలో పోతుందని మన ప్రభుత్వం చెబుతోంది. మన చక్కెర ఫ్యాక్టరీలు నష్టాలలో పోవడానికి కారణం ఏమిటి ? పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగితే అసలు డెమొక్రటికల్‌గా ఎలక్టెడ్ గవర్నమెంట్ అసలు మనకు అవసరం లేదనిపిస్తుంది.

మ. 1.10

ప్రపంచ బ్యాంకు సలహాతో ఒక చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ను నియమించుకుంటే వారే పరిపాలన చేసుకుంటారు. ఆ ఇస్యూ ఎవరి దగ్గరి నుంచి వచ్చిందనేది సమస్య కాదు. నేను అది మాట్లాడడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో, ఏమైనా లోపాలు వున్నట్లయితే ఆ కారణంగానే మీకు ప్రజలు అవకాశం ఇచ్చారు. ఆ లోపాలను సరిదిద్దమని మీకు అవకాశం ఇచ్చారు. ఆ విధంగా అవకాశం ఇస్తే, గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దవలసింది పోయి, అంత కన్నా ఎక్కువ పొరపాట్లు మీరు చేస్తే ఎట్లా? ఈ విషయంలో లక్షలాది మంది రైతుల పొట్టలు కొడుతున్నారు. ఈ షుగర్ ఫ్యాక్టరీలను అమ్మకానికి పెడితే కోట్లాది రూపాయల ఆస్తి చేయి జారిపోతోందని బాధ తో చెబుతున్నాను. ఆయకట్టు ప్రాంతంలో లక్షలాది మంది రైతులు సహకార బ్యాంకుల ద్వారా రుణాలను తెచ్చుకుని తమ భూములను అభివృద్ధి చేసుకున్నారు. షుగర్ పంట వేద్దామంటే ఫ్యాక్టరీ గానుగ ఆడుతుందో లేదో తెలియదు. There is no definite policy for the Government. షుగర్ పంట వేయడానికి ఎవరికీ కూడా ధైర్యం చాలడంలేదు. ఎందుకంటే ప్రభుత్వానికి ఖచ్చితమైన విధానం లేకపోవడంవల్ల. అక్కడకు మన గౌరవ మంత్రిగారూ, కేంద్ర మంత్రిగారూ వచ్చారు. మెట్‌పల్లి షుగర్ ఫ్యాక్టరీలో, రైతులకు చెల్లించవలసిన బకాయిలు కొన్ని వున్నాయి. ఆ బకాయిను ఇప్పించండి, రవాణా ఛార్జీలను మీరు చెల్లించడంలేదు, అలా చెల్లించడానికి నిధులను కేటాయించండని అన్నాము. రవాణా ఛార్జీల మాట అటుంచి, కనీసం వారు పండించి, ఫ్యాక్టరీకి అమ్మిన షుగర్‌కు చెల్లించవలసిన బకాయిలను కూడా చెల్లించలేకపోతున్నారు. రైతులు ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితి ఉత్పన్నమవుతోంది. దయచేసి మీ విధానాన్ని మార్చుకోండి. ఏమైనా నష్టాల బాటలో వున్న షుగర్ ఫ్యాక్టరీలను ఒక మూడు సంవత్సరాల ఒప్పందం మీద ఆ ప్రాంతం రైతాంగానికి అప్పగించండి. అక్కడ ఒక ఎఫిషియంట్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను నియమించండి. మంత్రిగారికి టూరిజం కూడా వుంది, మాకు టూరిజం వద్దు, టూరిజం మానేసి షుగర్ ఫ్యాక్టరీలపై పని చేయమని చెప్పండి. వాళ్లకు కడుపుకు అన్నం పెట్టండి. అంతే కాని, లాభాల బాటలో పనిచేస్తున్న షుగర్ ఫ్యాక్టరీలను అమ్మవలసిన అవసరం లేదు. మీరు ఆ విధంగా నష్టాలలో వున్న ఫ్యాక్టరీలను రైతులకు అప్పగించి ఒక ప్రతిభావంతుడైన మంత్రిగా పేరు తెచ్చుకోండి. అంతే కాని మీరు ఇలా ఈ పాపం చేయకండి. ఈ శాఖ మీ ఆధీనంలో వున్నందుకు నిజాం షుగర్ ఫ్యాక్టరీలను అమ్మ వద్దని, ఈ పాపం చేయవద్దని కోరుతున్నాను. అయ్యా, పవర్ శాశ్వతం కాదు, రేపు ఎప్పుడైనా ఎవరైనా నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఏమైందని అడిగితే పెద్దిరెడ్డిగారు అమ్మేశారని అంటారు. అలాగే మొలాసిస్ వుంది. In fact, probably, this might be also one of the reasons. ప్రభుత్వం సారా నిషేధాన్ని పెట్టింది . సారా నిషేధాన్ని నిజంగా సమర్థవంతంగా అమలు చేయగలిగిందా? సంపూర్ణ మద్యపాన నిషేధం పోయింది, అది పాక్షికం అయిపోయింది. అటువంటప్పుడు మీరు మొలాసిస్‌ను ఏమి చేయదలచుకున్నారు? మన రాష్ట్రంలో సారా నిషేధం వుంది కాబట్టి ఇత ర రాష్ట్రాలకు అమ్మి రైతాంగానికి సహాయం చేయవచ్చు. మనం వున్న మొలాసిస్‌ను యుటిలైజ్ చేసుకోలేకపోతున్నాము.

అందుచేత మీరు ఒక హౌజ్ కమిటీని వేయండి. I demand it from our Congress Party side. నిజాం షుగర్ ఫ్యాక్టరీ నష్టాలలోకి పోవడానికి కారణం ఏమిటి? ఏ ఏ ఫ్యాక్టరీలు నష్టాల బాటలో పోతున్నాయో, ఏ ఏ ఫ్యాక్టరీలు లాభాలలో ఇవున్నాయో చూసి, నష్టాల బాటలో వున్న వాటిని తిరిగి ఆర్థికంగా లాభాలలోకి తీసుకురావడానికి ఏ విధంగా చేస్తే బాగుంటుందో, ఆ ప్రాంత రైతాంగం ముందుకు వచ్చినట్లయితే వారికి ఇన్‌వెస్ట్‌మెంట్ ఇచ్చి వారిని బలపరచడానికి తగు చర్యలు తీసుకోవడానికి ఒక హౌజ్ కమిటీ వేయండి. అప్పుడు రాష్ట్రంలోని లక్షలాది రైతాంగాన్ని ఆదుకున్న వారవుతారు. ఏ పరిస్థితులలోనూ దీనిని అమ్మకానికి పెట్టే విధానాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది, ప్రజానీకం కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

దయచేసి దానిని స్టడీ చేయడానికి ఒక హౌజ్ కమిటీని వేయమని డిమాండ్ చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జి.ఎస్.రావు : గౌరవ అధ్యక్షా, ఈ రోజు నేను కేవలం కొన్ని విషయాలను మాత్రమే మాట్లాడతాను. ఎక్కువ టైమ్ తీసుకోను. కారణమేమిటంటే, ఇంతవరకు మాట్లాడిన సభ్యులు అందరూ కూడా నిజాం షుగర్ ఫాక్టరీలో వున్న, ముఖ్యంగా క్రషింగ్ యూనిట్ల గురించే మాట్లాడారు. ఎన్.ఎస్.ఎఫ్. సంస్థలో చాలా ఆల్కహాల్ యూనిట్లున్నాయి. అదే విధంగా ఒక ఆల్కహాల్ యూనిట్ పశ్చిమ గోదావరి జిల్లాలోని చాగల్లులో కూడా వుంది. అది గత 10 సంవత్సరాల నుంచీ లాభాలలో నడుస్తోంది. దానికి మంచి అసెట్స్ వున్నాయి. ఈ ఫాక్టరీకి రు.88.00 కోట్ల విలువైన ఆస్తులు, మంచి బిల్డింగులు వున్నాయి. అక్కడ మాన్యుఫేక్చర్ చేసే ప్రొడక్ట్స్ రెక్టిఫైడ్ స్పిరిట్. సుమారుగా సాలుసరి వారు 227 మె.ట. తయారు చేస్తారు. గతంలో ఇంకా ఎక్కువగా ప్రాఫిట్స్ వచ్చే సందర్భాలు కూడా వున్నాయి.

గత సంవత్సరం, అంటే, 1999-2000 సంవత్సరంలో ఆ మేనేజ్‌మెంట్ ఇచ్చిన బాలెన్స్ షీట్ ప్రకారం ఆ ఫాక్టరీలో రు.1.52 కోట్ల ప్రాఫిట్‌ను వారు తేల్చారు. అదే బాలన్స్ షీట్‌లో ఐ.టి. కూడా ఇవ్వడం జరిగింది. పోనీ రామెటీరియల్స్ ప్రాబ్లమ్ వుందా అంటే, ఆ సమస్య లేదు. ఎందుచేతనంటే, అక్కడ వెస్ట్ గొదావరి కోపరేటివ్ షుగర్స్ భీమడోలులో వుంది, జైపూర్ షుగర్స్ చాగల్లులో వుంది, ఆంధ్ర షుగర్స్ జంగారెడ్డిగూడెంలో వుంది, ఇంకా కొన్ని షుగర్ ఫాక్టరీలున్నాయి. వాటినుంచి మొలాసిస్ ఈజీగా డ్రా చేసుకోవచ్చు. ట్రాన్స్‌పోర్టేషన్ చాలా తక్కువ అవుతుంది. ఇన్ని వసతులన్నాయి. అక్కడ సిబ్బంది కూడా ఎక్కువ లేరు. చాలా మోస్ట్ ఎకనామిక్‌గా రన్ అవుతున్న ఈ ఫాక్టరీని కూడా బేరం పెట్టి అమ్మేయాలనో, లేకపోతే ప్రైవెటైజ్ చేయాలనో నిర్ణయం ఈ ప్రభుత్వం తీసుకోవడం చాలా అన్యాయం .

అందులో వుండే కార్మికుల సంగతేమిటి? చుట్టుప్రక్కలున్న ఫాక్టరీల మొలాసిస్ ఈ ఫాక్టరీ కన్‌జూమ్ చేయకపోతే ఆ క్రషింగ్ యూనిట్స్‌లో మొలాసిస్ నిలువ వుండిపోతుంది. ఈ పరిస్థితులలో ఆల్కహాల్ ఫాక్టరీని ప్రైవెటైజ్ చేయడం మంచిది కాదు. గతంలో కూడా కామారెడ్డిలో ఒక ఫాక్టరీని 'త్రీ ఎవే' ప్రైవెస్‌కు అమ్మేసారు లాభాలలో వుంటే కూడా. క్రషింగ్ యూనిట్లు మూత పడినపుడు అమ్మి ప్రైవెటైజ్ చేస్తే బాగుంటుంది కాని లాభాలలో వుండే క్రషింగ్ యూనిట్లను మూతవేయవలసిన అవసరం ఏముంది?

ప్రభుత్వానికి డబ్బు లేదా? సమర్ధత లేదా? మాకు సమర్ధత లేదు, ప్రైవెటైజ్ చేస్తున్నామని చెప్పమనండి. ఏ కారణాల చేత ప్రైవెటైజ్ చేస్తున్నారు? కారణాలు లేకుండా మా ఇష్టం వచ్చినట్లుగా, మా సొంత ఆస్థిలాగ ప్రైవెటైజ్ చేస్తామనడం న్యాయం కాదు. ప్రభుత్వ ఆస్తులంటే ప్రజల ఆస్తులు. They are assets of the people. ఒక నియంతలాగ ముఖ్యమంత్రి ఈ ప్రభుత్వ ఆస్తులను అన్నీ అమ్మే స్తే ప్రజల ఆస్తులను అమ్మినట్లుగా వుంటుందని, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా ప్రభుత్వ ఆస్తులను అమ్మే హక్కు ప్రభుత్వానికి లేదని తెలియజేస్తూ, చాగల్లు డిస్టిలరీని ప్రైవెటైజ్ చేయడం చాలా అన్యాయమని, అది అవసరం లేదని చెబుతూ, ఇందుకు గల సరియైన కారణాలను మంత్రిగారు తెలియజేయాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

మ 1.20

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :- అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ నేను పుట్టిన సంవత్సరం స్థాపించడం జరిగింది. అప్పటి నుండి ఈ సంస్థ దిన దినాభివృద్ధి చెందుతూ మొత్తం రాష్ట్రములో 6 ఫ్యాక్టరీలను స్థాపించుకోడానికి కారణమయ్యింది. బోధన్‌లొ1600 ఎకరాల బ్రహ్మాండమైన పొలం నిజాం షుగర్ ఫ్యాక్టరీ క్రింద ఉంది. దీంట్లో పంటలు పండించి, టెక్నాలజీని అభివృద్ధి పరచి, రైతులకు ఆదర్శ క్షేత్రముగా మార్చారు. షుగర్ కేన్‌ని, దీనికి సంబంధించిన టెక్నాలజీని అభివృద్ధి చేశారు. 1950వ సంవత్సరంలో మళ్లీ ఒక యూనిట్‌ని పెట్టి, 4,250 టన్నుల క్రషింగ్ కెపాసిటీ పర్ డే చేశారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత బాగా అభివృద్ధి చెంది, నిజాం షుగర్ ఫ్యాక్టరీ డబ్బులతో జహీరాబాద్‌లో ఒక షుగర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరిగింది.

ఐ.ఏ.ఎస్. అధికారులను ఎం.డి.లుగా వేయడం ప్రభుత్వ ఆచారమైపోయింది. 1972-73లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హయాంలో ఐ.ఏ.ఎస్. ఐ.పి.ఎస్. లను ప్రభుత్వ ఫ్యాక్టరీల ఎం.డి లుగా నియమించడం మంచిది కాదని, టెక్నికల్ పర్సన్స్‌ని వేయాలని చెప్పడం జరిగింది. ఈ ఎం.డి. లకు, అకౌంటబిలిటీ లేకపోవడం వల్ల, ఫ్యాక్టరీ నష్టాల్లో నడుస్తున్నప్పుడు, ఎందుకు నష్టాల్లో నడుస్తోందో, దానికి బాధ్యులైన వారెవరో పట్టించుకోకపోవడం వల్ల ఈ ఫ్యాక్టరీలు దివాళా తీసే పరిస్థితి వస్తోంది. బోదన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీలో సుమారు 60 సంవత్సరాల నాటి బాయిలర్స్ ఉన్నాయి. దాని వల్ల రికవరి రావడం లేదు. అది కూడా నష్టాలకి ఒక కారణమైనది. ప్రభుత్వం ఒక హౌజ్ కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ఇచ్చినప్పటికీ, ఒక్క సూచనని కూడా ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నం చేయలేదు. అసలు ఆ రిపోర్టుని చదివారా ? లేదా ? కూడా తెలియడం లేదు. ఆంధ్రా రీజియన్‌లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ ధనంతో బొబ్బిలిలో షుగర్ ఫ్యాక్టరీని కట్టడం జరిగింది. హిందుపూర్‌లో, మిర్యాలగుడాలో కూడా కట్టడం జరిగింది. మెదక్ యూనిట్, మెట్‌పల్లి యూనిట్స్ తరువాత వచ్చాయి. శ్రీరాం సాగర్ ప్రాజక్టు వచ్చిందనీ, దీని ఆయకట్టు ప్రాంతములో ఒక ఫ్యాక్టరీ ఉండాలని ఈ ఫ్యాక్టరీని మెట్‌పల్లిలో యూనిట్‌ని పెట్టడం జరిగింది. తరువాత, ఈ ప్రభుత్వం నీరు సప్లయి చేయలేక, కేన్ గ్రోయర్స్‌ని ఎంకరేజ్ చేయకపోవడం వల్ల, ఈ ఫ్యాక్టరీ నష్టాలతో మూత పడడానికి కారణమయ్యిందని తెలియజేస్తున్నాను. మిర్యాలగుడాలో పెట్టిన యూనిట్‌కి ఒక్క సంవత్సరం కుడా సరిగా నీరందించక పోవడం వల్ల ఈ యూనిట్ కూడా ఫెయిల్ అయ్యింది. కాబట్టి, వీటన్నిటిని అమ్మాలన్న ఉద్దేశ్యానికి ప్రభుత్వం రావడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. కామారెడ్డిలో ఒక డిస్టిలరీ ఉంది దానినికూడా ప్రభుత్వం మూసి వేయడం జరిగింది. తరువాత అమ్మేశారు. హౌజ్ కమిటీ రిపోర్ట్ విషయం గురించి జనార్ధన్ గారు చెప్పారు. 'బిన్ని' కంపెనీకి ఎటువంటి టెక్నికల్ నో హౌ కానీ, సదుపాయాలు కానీ లేవు. ఆర్థికంగా పరిపుష్టత లేదు. అటువంటి కంపెనీ, ప్రభుత్వాధికారులతో కుమ్మక్కై కోట్లాది రూపాయలు తక్కువ కి కోట్ చేసిందన్న ఉద్దేశ్యముతో వీరికి ఎక్స్‌ప్యాన్షన్ కార్యక్రమాన్ని అప్పజెప్పడం జరిగింది. ఎక్స్‌ప్యాన్షన్ రెండు ఫ్యాక్టరీలకు అవసరం లేకపోయినా, కమీషన్‌లకి ఆధారపడి ఆ ఎక్స్‌ప్యాన్షన్‌కి 1995 నుంచి 1997 వరకు చేయాల్సినదిగా ఆదేశించినా, వారు 1998 వరకు చేయడం జరిగింది. అల్టిమేట్‌లీ ఆ మిషనరీ సరిగా లేకపోవడం వల్ల, ఆ ఎక్స్‌ప్యాన్షన్ కార్యక్రమంలో విపరీతమైన నష్టం రావడం జరిగింది. టర్న్ కీ సిస్టం పైన చేసిన ఆ 'బిన్నీ' కంపెనీ సమయంలో చేయలేదు. క్వాలిటీ మిషనరీ ఉపయోగించలేదు. దాని వల్ల ఈ ఫ్యాక్టరీలకు నష్టం రావడం జరిగిందని తెలియజేస్తున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీ సౌత్ ఇండియాలో సౌన్డ్‌గా ఉన్న ఫ్యాక్టరీ. 13 నుంచి 12.5% రికవరీ రెగ్యులర్‌గా దీనికి వచ్చేది. ఇటువంటి ఫ్యాక్టరీలో ప్రభుత్వాధికారులను నియమించి, ప్రభుత్వం శ్రద్ధ వహించకపోవడం వల్లనూ, పాత మిషనరీని రీప్లేస్‌మెంట్ చేయకపోవడం వల్ల ఈ విధంగా లాసెస్ వచ్చాయని తెలియజేస్తున్నాను. ఈ ఫ్యాక్టరీలను అమ్మకుండా ఏవిధంగా రివైవ్ చేయాలోఅన్న ఆలోచన ప్రభుత్వం చేస్తే బాగుంటుంది. వీటిని బాగా స్టడీ చేయడానికి గాను హజ్ కమిటీని వేయండి. హౌజ్ కమిటీ నివేదిక రివైవ్ చేయడానికి ఆస్కారం లేదని చెపితే అప్పుడు మనం నిర్ణయం తీసుకోవచ్చు. ఇటువంటి ప్రయత్నాలేవీ చేయకుండా, ఫ్యాక్టరీలు నష్టాలులో నడుస్తున్నాయని పుట్నాలకు, శెనగలకు వీటినమ్మే ప్రయత్నం చేయడం దురదష్టకరమని తెలియజేస్తున్నాను. హిందుపూరు ఫ్యాక్టరీని 5 కోట్ల రూపాయల త్రో అవే ప్రైస్‌కి అమ్మారు. వారు కర్నాటకలో ఒక ఫ్యాక్టరీ పెట్టుకొని బ్రహ్మండమైన లాభాలు సంపాదిస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మడానికి వీలు లేదు. It is the legacy of Telangana. మీరు తెలంగాణా ప్రాంత ప్రజలను మోసము చేయాలనుకొంటే, తెలంగాణా ప్రజలకు నష్టం చేయాలనుకొంటే ఈ ఫ్యాక్టరీలను అమ్మాలే తప్ప, లేకపోతే అమ్మడానికి వీలు లేదని తెలియజేస్తున్నాను. ఒకవేళ ఈ ఫ్యాక్టరీలను అమ్మితే Betrayal of Telangana ఔతుందని తెలియజేస్తున్నాను. మీరు ఫ్యాక్టరీలను రివైవ్ చేయడానికి రైతులు షేర్స్ తీసుకోండి . మీలైనంత వరకు ఈ ఫ్యాక్టరీలను రివైవ్ చేయడానికి ప్రయత్నం చేయాలే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మడానికి వీలు లేదు. మీరు అమ్మితే తీవ్రమైన ప్రతిఘటన ఎదురౌతుంది. మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాల తెలియజేస్తున్నాను. **జై హింద్, జై తెలంగాణా.**

(Interruptions)

CHAIRMAN: Everyone of you will get chance by way of clarifications.Not now. I will give opportunity afterwards definitely . Raghuveera Reddy garu, do not do that. How can I manage the House in this situation? Narasimhaiah garu, please resume your seat.

మ.1.30

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి(బోధన్):- అధ్యక్షా,హైదరాబాదు స్టేట్ వున్నప్పుడు రికవరీ 13 శాతం వస్తుందన్న ఉద్దేశ్యంతో అక్కడ బోధన్‌లో షుగర్ ఫ్యాక్టరీని పెట్టడం జరిగింది. ఆ రోజు నుంచి 13 శాతం రికవరీ పెట్టి, 25, 30 సంవత్సరాలు గడచిన తరువాత , మంచి లాభాలను గడిస్తున్న సమయంలో మా బోధన్ ఫ్యాక్టరీ యింకా ఆరు యూనిట్స్‌ను పెట్టడం జరిగింది. తరువాత అందులో అనేక అవకతవకలను చేసిన ఈ ప్రభుత్వం ఇప్పుడు దానిని ప్రైవేటైజ్ చేస్తున్నామనడం జరిగింది. ఎందుకంటే ఆ రోజు నిజాం ప్రభుత్వం వున్న నాడు వారు మాకు ఫ్యాక్టరీని యివ్వడమే కాకుండా , దీనికి 16 వేల ఎకరాల భూమిని కూడా యిచ్చారు. ఆనాటి నుంచి మా బోధన్ ప్రజలు కేవలం ఈ షుగర్ ఫ్యాక్టరీ పైననే ఆధారపడి , చెఱకును, ప్యాడీని పండిస్తూ, దానిమీద కోట్లాది రూపాయలను కష్టపడి సంపాదించి యిస్తే, ఈనాడు ఈ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ పైన యాక్షను తీసుకోకుండా, ఫ్యాక్టరీలో ఎటువంటి రిపేర్స్ చేయకుండా వదిలేశారు. రికవరీ రాకుండా వుంటే దానికి రైతులు బాధ్యులా? ప్రభుత్వం రికవరీ రావడానికి ఏమి కావాలో చూసి, రిపేర్స్ చేయించండని చెప్పాల్సి వుంది. అలా కాకుండా ఈ విధంగా చేయడం ఏమి న్యాయం? మా ఫ్యాక్టరీలో 13 శాతం రికవరీ వస్తుంది. అది వచ్చిన తరువాత రైతులకు రూ. 1300 రేటు కూడా వస్తుంది .

మా ప్రక్కన మహారాష్ట్ర లోని లాతూర్ షుగర్ ఫ్యాక్టరీలో గత సంవత్సరం రూ. 1350 రైతులకు రేటు యిచ్చారు. రైతులు షుగర్ కేన్‌ను సరఫరా చేసిన తరువాత 15 రోజులలో వారికి పేమెంట్ యివ్వవలసి వుంది. లాతూరు ఫ్యాక్టరీ వారు ఒక్క రోజుకూడా లేట్ చేయడంలేదు. ఆ ఫ్యాక్టరీ ఏ విధంగా నడుస్తున్నదో అలాగే మన ఫ్యాక్టరీని కూడా నడపాలంటే, ఏ విధంగా చే యాలో చూసి, రిపేర్స్ చేయించినట్లయితే వచ్చే రెండు నెలలలో ఫ్యాక్టరీని తిరిగి మొదలు పెట్టించవచ్చు. ఇంతవరకూ ఫ్యాక్టరీలో రిపేర్స్ మొదలు పెట్టలేదు.

మా నియోజక వర్గంలో ఇంకో షుగర్ ఫ్యాక్టరీ వుంది. అది కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ . దానిలో కూడా ఈవిధంగానే రికవరీలు కాకపోతే గత సంవత్సరం శాసన సభ్యులం అందరం కలసి జనరల్ బాడీ మీటింగు పెట్టి అందులో, ఆ ఫ్యాక్టరీ ఆఫీసర్లను మందలించడం జరిగింది. తరువాత ఈ సంవత్సరం 9 నుంచి 11.5 శాతం వరకూ రికవరీ రావడం జరిగింది. అలాగే రైతులకు గత సంవత్సరం కంటే రూ.150 ఎక్కువగా రేటు వస్తున్నది. అలాగే ఫ్యాక్టరీకి నాలుగు కోట్ల రూపాయలు లాభం కూడా వచ్చింది. ఇవన్నీ ఇలా వుంటే మనం కేవలం ప్రైవేటైజ్ చేయడానికి ఆలోచించడం సబబు కాదు. దయచేసి ఈ ఫ్యాక్టరీలను బాగు చేయించి, కార్మికులను ఆదుకోవాలనీ, దానిని ప్రైవెటైజ్ చేయకూడదని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్ది రెడ్డి:- అధ్యక్షా, ఈనాడు షుగర్ ఫ్యాక్టరీ దాని యొక్క ఆర్థిక పరిస్థితుల పైన, అందులో వున్న స్థితిగతుల పైన ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని పత్రికల ద్వారా తెలుసుకున్న విషయం పైన ఈ సభలో ప్రస్తావనకు రావడం జరిగింది. ఎంతో ప్రిస్టీజియస్ సంస్థ అయిన ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ యొక్క పరిస్థితి,ఈ సంస్థ యొక్క పురోగతి, భవిష్యత్తులో ఈ పరిధిలో వున్న రైతులను ఆదుకోవాలని, దీనిని పటిష్టం చేయాలన్న విధంగా ముందుకు తీసుకుపోవాలన్న దూరదృష్టితో , శాస్త్రీయ విధానంతో ఈనాడు ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్యాని కంటే ముందు అంటే, 1937 వ సంవత్సరంలో రాజా ధన్‌రాజ్ గిరీజీ, నర్సింగ్ గిరీజీ అనే ఇద్దరు వ్యక్తుల ద్వారా మొదటి యూనిట్ బోధన్‌లో మొదలు పెట్టబడింది. వారికి అనేకమైన ఆర్థికపరమైన ఇబ్బందులు రావడం వల్ల ఇండస్ట్రియల్ ఫండ్ ఆఫ్ గవర్నమెంట్, హైదరాబాదు వారికి 1938లో ఈ

మేనేజ్‌మెంట్ బాధ్యతలను యిచ్చింది. ఆ తరువాత ఆ ఫ్యాక్టరీని , స్వాతంత్ర్యానంతరం ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంట్ వారికి మేనేజ్‌మెంట్‌గా యాక్ట్ చేయమని యివ్వడం జరిగింది.

(అంతరాయం)

వారు చెప్పారు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో , ఎందుకు ఇలా చేయవలసి వచ్చిందో, ఈ ఫ్యాక్టరీ చరిత్ర ఏమిటన్నది సభలో అందరికీ తెలియజేయవలసిన బాధ్యత నాకు వుంది. మీకు, నాకు విషయాలు తెలుసు. అలా అయితే నేనూ, మీరూ పర్సనల్‌గా మాట్లాడుకోవచ్చు. ఇక్కడ మాట్లాడటం ఎందుకు? కనుక దీనిని గూర్చి , దీనిని బాగు చేసేందుకు ఎలాటి చర్యలు తీసుకోవాలని మేము ఆలోచిస్తున్నామో ఆ విషయాలను నేను చెప్పాలి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డిః- చరిత్ర మాకు తెలుసు. మేము అడిగిన వాటికి తమరు సమాధానాలు యివ్వండి, చాలు.

శ్రీ ఇ.పెద్ది రెడ్డిః- మీకూ, నాకూ విషయాలు తెలిస్తే చాలదు. సభలో వారికి కూడా తెలియాలి మీరు ఏవో చాలా పెద్ద విషయాలు అడుగుతారను కున్నాను. మీరు చాలా చిన్న విషయాలు అడిగారు. మీరు అడిగిన వాటికి వెంటనే జవాబు చెపుతాను. బోధన్‌లో దీనిని ప్రారంభించినప్పుడు 1000 పి.సి.డి లతో మొదలు పెట్టబడిన సంస్థ యిది. ఆ తరువాత 1952 లో రెండవ యూనిట్‌ను 2000 పి.సి.డి లతో ప్రారంభించడం జరిగింది. తరువాత అది క్రమేపీ 1961లో షక్కర్ నగర్‌లోని యూనిట్‌గా ఎక్స్‌పాన్షన్ చేయబడి, 1972-73లో జహీరాబాదులో 1950 పి.సి.డి.లతో ఒక సంస్థను ఆ రోజు మొదలు పెట్టారు. 1974-75 లో మిషనరీ డివిజనును ఏర్పాటు చేశారు. 1976-77 లో 1950 పి.సి.డి .ల కెపాసిటీ వున్న యూనిట్‌ను మిర్యాలగూడాలో కూడా మొదలు పెట్టడం జరిగింది. 1979-80లో షక్కర్ నగర్‌లో రెండవ యూనిట్‌ను క్లోజ్ చేసి, హిందూపూరులో ఒక యూనిట్‌ను, ఫస్ట్ యూనిట్‌కు ఎక్స్‌పాన్‌క్షనుగా ఎటాచ్ చేశారు. జహీరాబాదులో యూనిట్‌ను కూడా పెంచడం జరిగింది. అదే విధంగా మెట్‌పల్లి యూనిట్‌ను కూడా 1980-81లో మొదలు పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. 1986 వ సంవత్సరంలో బొబ్బిలి, సీతానగరాలలో వున్న 2 యూనిట్స్‌ను ఈ ఎన్.ఎఫ్.ఎస్.లకు డైవర్ట్ చేశాము. ఆ యూనిట్స్‌ను 1986లో తీసుకొనే పరిస్థితికి ఈ సంస్థ వచ్చింది. 1987లో డిస్టిలరీస్ కూడా చాగల్లు, షక్కర్ నగర్‌లలో వున్న 2 డిస్టిలరీస్‌ను కూడా ప్రభుత్వం ఈ ఎన్.ఎస్.ఎఫ్ కు యివ్వడం జరిగింది. మెదక్‌లో ఒక కొత్త యూనిట్‌ను 1987-88లో 1950 పి.సి.డి తో మొదలు పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. దానితోబాటు 30,000 కెపాసిటీ వున్న డిస్టిలరీని మెదక్‌లో మొదలు పెట్టడం జరిగింది. ఎన్.ఎస్.ఎఫ్. ఈ విధంగా క్రమక్రమంగా పురోగతి దిశగా వెడుతూ, ఆ విధంగా విస్తృతమైన ఒక పెద్ద పబ్లిక్ రంగ సంస్థగా , ఆగ్రో బేస్డ్ పబ్లిక్ సెక్టారుగా అభివృద్ధిలోకి వచ్చిందని నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మ.1.40

అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలకు నేను కూడా చాలావరకు ఏకీభవిస్తున్నానని మనవిచేస్తున్నాను. దూరదృష్టి ,సైంటిఫిక్ ఎనాలసిస్ లేకుండా ఆప్టిమ్ యుటిలైజేషన్ ఆ నాటికి ఉందా లేదా తెలుసుకోకుండానే విమ్స్ అండ్ ఫ్యాన్సీస్ ద్వారా విస్తరణపేరుతో అనవసరమైనటువంటి నిర్ణయం తీసుకొన్నారు. మెట్‌పల్లి, జహీరాబాద్, లక్సెట్టిపేట ఈ మూడు యూనిట్లు ఒక మేజర్ ప్రోగ్రామ్ తీసుకొన్న విషయాన్ని ఈ సందర్భంగా మనం గమనించవలసిన అవసరం వున్నది. అక్కడే సమస్య ప్రారంభమైనదని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ నిర్ణయం నేను తీసుకొన్నట్లుగా, ఈ ప్రభుత్వమే తీసుకొన్నట్లుగా గౌరవ సభ్యులు మాట్లాడడం కొంచెము బాధకంగా ఉన్నది. ఆ నాడు వారు తీసుకొన్న నిర్ణయాన్ని నేను తప్పు పట్టడంలేదు, మంచి ఉద్దేశ్యంతో తీసుకొని ఉండవచ్చు కాని సమస్య ఆ నాడే ప్రారంభమైన విషయాన్ని మనం గమనించవలసిన అవసరం ఉందని చెప్పి మనవిచేస్తున్నాను. నవంబరు 1990లో ఈ మూడు సంస్థల విస్తరణ కార్యక్రమాన్ని అప్పటికే సిక్ యూనిట్ అయిన, బిఐఎఫ్ఆర్‌కు రిఫర్ చేయబడ్డ , వైబుల్టీ ఉందా లేదా అని చూడకుండా బిన్నీ కంపెనీతో

అగ్రిమెంటు చేసుకొన్న విషయాన్ని మనం ఇక్కడ ప్రస్తావించుకోవలసిన అవసరం ఏర్పడిందని నేను మనవి చేస్తున్నాను. ఈ మూడు యూనిట్స్ విస్థరణ మూడు సంవత్సరాలలో పని పూర్తి చేయాలనుకొంటే 6 సంవత్సరాలు పట్టింది. 6 సంవత్సరాలు పట్టడంవల్ల ఎన్నో కోట్ల రూపాయలు నష్టం జరిగిన విషయాన్ని మనవిచేస్తున్నాను. జహీరాబాద్ యూనిట్ ఒర్జినల్ ఎస్టిమేట్ కాస్టు 12 కోట్ల 56 లక్షల రూపాయలు, మెట్‌పల్లి లో ఉన్నదానికి 12 కోట్ల 86 లక్షల రూపాయలు, లక్సెట్టి పేటలో ఉన్న దానికి 26 కోట్ల 50 లక్షల రూపాయలు, మొత్తం ఎస్టిమేట్ కాస్టు 51 కోట్ల 90 లక్షల రూపాయలు., మొత్తం పూర్తి అయ్యే సరికి 73 కోట్ల రూపాయలు అయినది. ఆ విధంగా 21 కోట్ల 10 లక్షల రూపాయలు అదనంగా నష్టం జరిగింది. 3 సంవత్సరాలు కాలయాపన జరిగింది. ఆ భారం అంతా ఆ సంస్థ పైన పడ్డ విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి గోవర్ధనరెడ్డి:అధ్యక్షా, హౌస్ కమిటీ వేసిన తరువాత హౌస్ కమిటీ క్లియర్‌గా వీరి దగ్గర నుంచి 67 కోట్ల రూపాయలు రికవరీ చేయమని చెప్పారు. What action have you taken on that?

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:అధ్యక్షా, ఏదైనా పరిశ్రమ పెట్టినప్పుడు లాంగ్‌టర్మ్ లోను తీసుకోవాలి. లాంగ్‌టర్మ్ లోను ద్వారా క్యాప్టివ్ ఇన్‌వెస్టుమెంటు యూనిట్ ఎస్టాబ్లిష్‌మెంటు చేయవలసిన అవసరం ఉంటుంది. ఫైనాన్షియల్‌గా గమనించినప్పుడు కేన్ పేమెంటు కొరకు, రైతులకు, ఓవర్ ఆయిలింగ్ కొరకు షార్టు టర్మ్ లోను తీసుకోవడం జరుగుతుంది. షార్టుటర్మ్ లోను క్రింద తీసుకున్న 50 కోట్ల రూపాయలను లాంగ్‌టర్మ్ లోనుకు డైవర్టు చేయడం ద్వారా అధిక వడ్డీకి బ్యాంకు నుంచి తీసుకురావడంవల్ల సంవత్సరానికి 20 కోట్ల రూపాయలు అదనంగా చెల్లించే పరిస్థితి ఈ నిర్ణయంవల్ల జరిగింది. ఆ నాడు ఉన్నటువంటి కెపాసిటీ కంటే ఎక్కువగా కేన్ ఎవైల్‌బుల్టీ ఉన్నప్పుడు క్రష్ చేయడం కొరకు ఆప్టిమమ్ యుటిలైజేషన్ చేసుకోవడం కొరకు ఎక్కువ పైబుల్టిని యూనిటికి తీసుకురావడం కొరకు సాధారణంగా విస్థరణ చేసుకోవడం సహజం . దురదృష్టవశాత్తు జరిగింది ఏమంటే విస్తరణ తరువాత అక్కడ కేన్‌ను ఎంకరేజ్ చేయలేదు. అక్కడ ఎంకరేజ్ చేయకపోవడంవల్ల నష్టాలు క్రమేపి పెరుగుతూ వచ్చాయి అని మనవిచేస్తున్నాను. జహీరాబాదు యావరేజ్ తీసుకొంటే 1995-96 నుంచి 2000 నాటికి 79 శాతం ఎచీవ్‌మెంటు ఆ సంస్థలో వచ్చింది అని మనవిచేస్తున్నాను. మెట్‌పల్లిలో అంతకు ముందు 89 శాతం క్రషింగ్ కెపాసిటీ వుంటే ఎక్స్‌ప్యాన్షన్ చేయమని రైతులు, కార్మికులు అడగలేదు అనవసరమైన నిర్ణయం తీసుకవడంవల్ల క్రషింగ్ కెపాసిటీ 47 శాతానికి తగ్గిపోయింది. ఒక క్వింటల్ షుగర్ ప్రొడ్యూస్ చేయడంవల్ల అయ్యే ఖర్చు 1600/- రూపాయలు అవుతుంది .ఓపెన్ మార్కెటులో అమ్మితే 1250/- , 1300/-రూపాయలు కంటే ఎక్కువ వచ్చే పరిస్థితి లేదు. ఇది మనందరికి తెలిసిన విషయమే. దానిని తప్పు పట్టడం లేదు ఉన్న పరిస్థితి మాట్లాడుకోవలసిన అవసరం వుంది. కార్మికులు దోషులు కాదు, రైతులు దోషులు కాదు, అక్కడ పరిస్థిలు అవగాహన లేక ఊహజనితమైన నిర్ణయాలు తీసుకొని, పొలిటికల్ ఇష్యూస్ తీసుకొని విస్తరణ చేయడంవల్ల ఓవర్‌హెడ్స్ పెరగడంవల్ల ఈ నష్టాలు పెరిగాయనే విషయాన్ని చెప్పడానికే నేను ప్రయత్నం చేస్తున్నానని మనవిచేస్తున్నాను. లక్సెట్టిపేటలో 49 శాతం మాత్రమే క్రషింగ్ యుటిలైజేషన్ జరుగుతున్నది. అక్కడ ఒక క్వింటాల్ షుగర్ ప్రొడ్యూస్ చేయడానికి 1900/- రూపాయలు ఖర్చు అవుతుంది. ఓపెన్ మార్కెటులో 1300/- రూపాయలకే అమ్మితే ,క్వింటాల్‌కు 600/- రూపాయలు నష్టం వస్తున్నది. ఈ నాడు కోట్లాది రూపాయలు నష్టం జరిగితే దీనిని ఎవరు భరాయించవలసిన అవసరం ఉంటుంది. ఎవరు బాధ్యతలు తీసుకోవలసిన అవసరం ఉంటుంది, ప్రభుత్వమే డబ్బు ఇవ్వాలని అనుకొంటే ప్రభుత్వ డబ్బు ఎవరిది, ప్రభుత్వ డబ్బు కూడా ప్రజలదే. ఆ డబ్బు మిగిలితే ప్రజలకు ఇంకో విధంగా ఉపయోగపడుతుంది. ప్రయివేటు సెక్టార్లో ఎందుకు సమర్ధవంతగా నడపగల్గుతున్నారని ప్రశ్నించే పరిస్థితి కూడా బాహ్య ప్రపంచంలో వచ్చే అవకాశం వుందన్న విషయాన్ని గమనించవలసిందిగా మనవిచేస్తున్నాను. ఈ కారణాలవల్లనే ఎక్స్‌ట్రా ఓవర్‌హెడ్ చార్జీస్ 70 కోట్ల రూపాయలు రికార్డుల్లో చూపబడినాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మైనస్ 89.55 లక్షలు డిఫిసెట్టులో ఉందని చెప్పడానికి నేను బాధపడుతున్నాను. బిస్నీ కంపెనీతో ఒప్పందం చేసుకొని ఎక్స్‌ప్యాన్షన్ పోయిన తరువాత దీనిపైన హౌస్ కమిటీ వేశారు. హౌస్ కమిటీలో క్లియర్‌గా స్ట్రిచెస్ పాస్ చేయడం జరిగింది. తరువాత వెంటనే అందులో రెండు

కండిషన్సు పెట్టినారు . ఎం డి . మీద యాక్షన్ తీసుకోమన్నారు, బాధ్యులైన ఆఫీసర్‌ను కూడా ఫిక్స్ చేయమన్నారు. బిన్నీ కంపెనీ మీద క్లయిమ్ వేసి ఆ డబ్బును రికవరీ చేయమని వారు చెప్పడం జరిగింది. 1997లో ఆ రిపోర్టు ఇచ్చారు. దీని పైన యాక్షన్ ఇన్షియేట్ చేసినప్పుడు బిన్నీ కంపెనీ నుంచి రికవరీ చేసే ప్రాసెస్‌లో ప్రయత్నం చేసినప్పుడు కోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టులో కేసు ఉండడంవల్ల దానికి రిలేటెడ్ సబ్జెక్టు ఉంది కనుక ప్రభుత్వం వాళ్ల మీద యాక్షన్ తీసుకోలేదు . దానికి సంబంధించిన అధికారులు విఆర్ఎస్ పెట్టుకొంటే దానిని యాక్సెప్టు చేయలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దానికి బాధ్యులైన ఎంత పెద్ద అధికారైనా, పొలిటికల్ లీడర్సు అయినప్పటికి తప్పకుండా ప్రజల ముందు చెప్పవలసిన అవసరం వుంది, ప్రజలకు బాధ్యులను చేయవలసిన అవసరం వుంది, ఆ దిశ వైపు ప్రయత్నాలు జరుగుతున్నాయి తప్పకుండా చర్య తీసుకొంటామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ సంస్థ స్థాపన ఉద్దేశ్యం ఆ తరువాత జరిగిన ఎక్స్పాన్షన్ మధ్య తీసుకొన్నటువంటి తప్పుడు నిర్ణయాలు, దూరదృష్టి లేని విధానం , శాస్త్రీయ అవగాహన లేక క్యుమ్‌లేటివ్‌గా కంపెనీలో విపరీతమైన నష్టాలు వచ్చి ఓవర్‌హెడ్ చార్జీలు పెరిగిపోయాయి ఈ రోజు చెప్పిన మాట 7-1-1994 నాడే అప్పటి మంత్రి సాంబశివరాజుగారు దూరదృష్టితో వారు చెప్పడం జరిగింది. మిర్యాలగుడ, హిందూపూర్ కోపరేటివ్ సెక్టారులో ఉన్న 4,5 ఫ్యాక్టరీస్ నడపడానికి వీలు లేని పరిస్థితులు ఉన్నాయని ఆర్థిక భారం ఎక్కువ అయిపోయిందని వాటిని ప్రయివేటైజేషన్ చేయవలసిన అవసరం వుందని ఖచ్చితంగా ఆరోజే చెప్పడం జరిగింది. వారి కన్నా ముందున్న వ్యక్తులు నిర్ణయాలు తీసుకోవడం వారు చెప్పిన మాట తూచా తప్పకుండా ఈ బిన్నీ కంపెనీతో అగ్రిమెంటు చేయడం ఇష్టం వచ్చిన పద్దతులలో ఎక్స్పాన్షన్ చేసుకోవడం , డబ్బు అంతా కూడా డైవర్టు చేయడం ఆ విధంగా చేసిన వారు ఎవరు అనే విషయాన్ని మనం గమనించుకొంటే మేము కాదని చెప్పడానికి నేను సిద్దంగా ఉన్నానని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రపంచ మార్కెట్‌లో, ఇండియన్ మార్కెట్‌లో, ఆంధ్రప్రదేశ్‌లో షుగర్ ప్రొడక్షన్ విపరీతంగా పెరిగిపోయాయి. డబ్ల్యు .టి.ఒ. ఒప్పందం ద్వారా ప్రపంచంలో ట్రేడ్ అంతా కూడా కామన్ అయిన తరువాత కాంపిటేటీవ్‌సి పెరిగిందని మనవిచేస్తున్నాను. ఇవాళ గ్లోబల్ ఎకానమీలో పోటీతత్వాన్ని తట్టుకోగలిగే పరిస్థితులలో యూనిట్లు ఉండకపోతే మనం వాటి మనుగడ కొనసాగించలేమని విషయాన్ని ఇక్కడ గమనించవలసిన అవసరం వుంది. క్వింటాల్ షుగర్ కన్వర్షన్ కాస్టు చూసినట్లయితే ఎన్.ఎస్.ఎల్. 600/- రూపాయలు వుంది, కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో 500/- రూపాయలు, ప్రయివేటులో 200/- రూపాయలు, మరి 200/- రూపాయలు ఉన్న వ్యక్తితో 600/- ఖర్చు పెట్టి ఏవిధంగా కాంపిటిటీవ్ స్పిరిట్ తేగలుగుతామని కాగల్గుతాము అనే విషయాన్ని మనం గమనించుకోవాలి. దీనికి కారణాలు ఏమిటి అని అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఎంప్లాయిమెంటు 30 : 70 రేషియోలో ఉండాలి.

మ.1.50

ఆ రోజున వారు బాధ్యతలేని పద్ధతిలో 30:70 రేషియో ఇంప్లిమెంట్ చేయలేదు. ఇది సీజనల్ ఫ్యాక్టరీ కాబట్టి ఆ విధానం అవసరం. అయితే దానికి రివర్స్‌గా 70:30 రేషియో ఈరోజు ఇంప్లిమెంటేషన్‌లో ఉంది. దీనిగురించి ఎవరూ పట్టించుకోలేదు. ఎవరైతే సొంత డబ్బులు పెట్టుబడిగా పెడతాడో అతనికి ఒక బాధ్యత ఉంటుంది, నా డబ్బు ఉంది కాబట్టి ఈ సంస్థను కాపాడుకోవాలి, అప్పుడే నా డబ్బులకు సేఫ్టీ ఉంటుందనే నమ్మకం ఉంటుంది. అయితే ఇక్కడ ప్రభుత్వం ఉంది కాబట్టి ప్రభుత్వమే అన్నింటికీ బాధ్యత తీసుకుంటుందనే ఒక భావం, ఒక పరిపాలనా విధానంద్వారా డీసెంట్రలైజేషన్ లేకుండా సెంట్రలైజేషన్ ద్వారా, ఎవరో సంబంధంలేని అధికారులచే ఈ సంస్థను నడపటంవల్లనే క్యుములేటివ్‌గా లాసెస్ వచ్చాయి తప్ప ఇది ఏ ఒక్కరివల్లనో లేక ఒక సంవత్సరంలోనే వచ్చినది కాదనే విషయం గమనించాలి. ఉద్యోగస్తులచే వ్యవసాయం చేయించటం సాధ్యంకాదు. మనకు బోధన్‌లో 16,000 ఎకరాల్లో ఫామ్‌హౌస్ ఉంది. చివరకు 10,000 ఎకరాలు సాగులో ఉండేది. 1986 సంవత్సరం వచ్చేసరికి రూ.21 కోట్లు నష్టం వచ్చింది. వ్యవసాయం ఉద్యోగస్తులచే చేయించటం సాధ్యం అవుతుందా? సొంత మనిషి , ఇంటి మనిషి పనిచేసుకుంటేనే గిట్టుబాటు ధర రాని ఈ పరిస్థితుల్లో ఉద్యోగస్తులచే వ్యవసాయం చేపించే విధంగా నిజం షుగర్ ఫ్యాక్టరీని మనం ముందుంచి దానికి ఎవరో బాధ్యులని ఎవరినో తప్పుపట్టినట్లయితే దానికి ఎవరు సమాధానం చెప్పాలి?

ఆవిధంగా ఈ కన్వర్షన్ కాస్ట్ ఎక్కువగా ఉండటం, వరల్డ్ మార్కెట్‌లో కాంపిటీటివ్ ప్రైస్‌ను మనం తట్టుకోలేకపోవటంవల్ల ఇది జరిగింది.

జీవన్‌రెడ్డిగారు నా వెల్ విషర్‌గా, నాకు చెడ్డ పేరు రాకూడదంటూ మాట్లాడారు. నాకు చెడ్డపేరు తెచ్చుకోవాలని లేదు. ఒక కార్మిక నాయకుడిగా కార్మికులను కాపాడుకోవాలనే ఆలోచనే నాకు ఉంది, రైతుబిడ్డగా రైతులకు అన్యాయం జరగకూడదనే ఆలోచనే నాకు ఉంది. ఆ సంస్థలను ఇంకా పకడ్బందీగా, పటిష్టంగా స్ట్రెంగ్థెన్ చేయాలనే ఆలోచనతోనే ఈరోజు మనం ఈ నిర్ణయాలను తీసుకోవాలనుకుంటున్నాముగాని ఇంకొకటి కాదు. ప్రైవేట్ సెక్టార్‌గాని, పబ్లిక్ సెక్టార్‌కుగాని, కోఆపరేటివ్ సెక్టార్‌కుగాని కేన్ ప్రైసెస్ ఫిక్స్‌చేసేది సెంట్రల్ గవర్నమెంట్, మద్దతు ధర ప్రకటించేది రాష్ట్ర ప్రభుత్వం. ఏ సెక్టార్‌లోనైనా ఆ ధరకు కట్టుబడి రైతుకు గిట్టుబాటు పేమెంట్ చేయాలి తప్ప అందులో భిన్నంగా వ్యవహరించటానికి ఎవరికీ అధికారం లేదు. ఈరోజు మనం చెప్పుకుంటున్న టౌ ఛ్ఛిజాజ్ఙాఛీ క్ఖజాజీఛి ఖ్ఛిట్టౌట యూనిట్ అయిన గ్రా.ఖి.ఔ. లో ఎస్.ఎమ్.పి. ఇవ్వటానికి నిన్నటివరకు బాధపడ్డాము. ఎస్.ఎమ్.పి. ఇవ్వాలని ప్రభుత్వాన్ని అడిగే పరిస్థితి వచ్చింది. రైతుల ఇంట్రెస్ట్ కాపాడాలని ప్రభుత్వం తరపున ఈనాడు రూ.20 కోట్లు ఇవ్వటానికి ముఖ్యమంత్రిగారు ఒప్పుకోవటం జరిగింది. అందులో రూ.5 కోట్లు రిలీజ్‌చేయటం కూడా జరిగింది. మిగిలిన రూ.15 కోట్లు కూడా రిలీజ్‌చేస్తామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రైతులకు ఏమి జరిగిందని అడుగుతున్నాను? 10 మాసాలపాటు పంట కాపాడుకుంటూ వచ్చి 11వ మాసంలో కేన్ సప్లైచేసి ఈనాటివరకు డబ్బు తీసుకోలేని పరిస్థితుల్లో రైతు ఉంటే వారికి ఒరిగేదేమిటని అడుగుతున్నాను. ప్రక్కన ఉన్న ప్రైవేట్ కంపెనీల్లో ఇంతకంటే ఎక్కువ డబ్బు 14 రోజుల్లో పే చేస్తున్నారు. అలాంటి కాంపిటీటర్స్ రావాలి, అలాంటి పట్టుదల ఉన్న వ్యక్తులు అవసరం. రైతుకు అప్పుడే లాభం జరుగుతుందని నేను నమ్ముతున్నాను.

వర్కర్స్ విషయానికొస్తే వారిని ఎక్స్‌ప్లాయిట్ చేయటం సాధ్యంకాదు. వేజ్ బోర్డ్ ఉంది. వేజ్ బోర్డ్ ద్వారా జీతాలు నిర్ణయించబడతాయి. అవే అమలుజరుగుతున్నాయి కాబట్టి వర్కర్స్‌పై ఎలాంటి హెరాస్‌మెంట్‌గాని, విక్టిమైజేషన్‌గాని, ఎక్స్‌ప్లాయిటేషన్‌గాని ఉండటానికి స్కోప్ లేదని మనవిచేస్తున్నాను. ఇక్కడి కార్మికులకు న్యాయం చేయాలని అనుకున్నాం కాబట్టే సమర్థవంతమైన వ్యక్తి, బాధ్యత తెలిసిన వ్యక్తి ఈ సంస్థను నడపాలని భావిస్తున్నాము. ఈ సంస్థలో పెట్టిన పెట్టుబడులు కాపాడుకోవాలి, ఈ సంస్థను లాభాల బాటలో తీసుకుపోవాలనే ఆలోచనా విధానాన్ని, ఆలోచనా సరళిని కలుగచేయటమే ఈనాడు మనం అనుసరించబోయే విధానానికి మూలసూత్రం. ఈ నెల 30వ తేదీతో బి.ఐ.ఎఫ్.ఆర్.కు వెళ్లే ప్రమాదం ఉంది. దానిని రక్షించుకోకపోతే మనం ఎన్ని మాట్లాడినప్పటికీ ఉపయోగం లేదు. దానిని ఎట్లా కాపాడుకోవాలి, ఏవిధంగా దానిని ముందుకుతీసుకుపోవాలి అనేదే ప్రభుత్వం ఆలోచిస్తుంది. నేను ఏ నిర్ణయం తీసుకోలేదు. మా పని అయిపోయింది, రైతులకు మేము బకాయిలు ఇవ్వము, కార్మికులు ఏమైపోయినప్పటికీ మాకు ఫర్వాలేదని మేము చేతులు ముడుచుకుని కూర్చోలేదు. ఈ సంస్థను ఎవరు తీసుకున్నా, తీసుకోకపోయినా; ఎవరు నడిపినా, నడపకపోయినా మేము నడపలేము, నడపదలచుకోలేదనే నిర్ణయం మాత్రం మేము తీసుకోలేదు. మేము డోర్ ఓపెన్‌చేసి ఉంచాము. ఈ నష్టాలతో ముందుకు నడిచేకంటే, ఈ కార్మికులను మరియు రైతులను కష్టాలు పెట్టేకంటే కార్మికులను సుఖపెట్టే వ్యక్తి, రైతులను ఆదుకునే వ్యక్తి, ఫ్యాక్టరీని లాభాల్లో తీసుకెళ్లగలిగే వ్యక్తి ఎవరైనా ముందుకు రాగలిగితే వారి సామర్థ్యతను దృష్టిలో పెట్టుకుని వారికి యాజమాన్య బాధ్యత ఇవ్వటానికి ఒక డోర్ ఓపెన్ చేశాము తప్ప మేము మాత్రం డోర్ క్లోజ్ చేయలేదు. ఈ సీజన్‌లో నడుపుతున్నామని కూడా మనవిచేస్తున్నాను. 12 లక్షల టన్నుల కేన్ ఈరోజు గ్రౌండ్ మీద ఉంది. ఓవరాలింగ్ కూడా స్టార్ట్ చేస్తున్నాము. పెద్దలు ఇంకా మొదలు కాలేదని చెప్పారు. డబ్బులు లేక మొదలుకాలేదు. రూ.10 కోట్లు ప్రభుత్వం ఇవ్వటానికి ఒప్పుకోవటం జరిగింది. ఓవరాలింగ్ చేయటమే కాకుండా క్రషింగ్ కూడా స్టార్ట్ చేస్తున్నాము. ఈ సీజన్‌లో ప్రభుత్వమే నడుపుతుందని మనవిచేస్తున్నాను. సంవత్సరానికి సుమారు రూ.50 కోట్లు నష్టం ఎన్ని సంవత్సరాలైనా భరాయిద్దాం, ఆరకంగా ఇచ్చుకుంటూనే పోదామని మీరందరూ భావిస్తే, సభ అంతా

ఒప్పుకుంటే, ప్రజల డబ్బు మనం దానం చేద్దామని అనుకుంటే తప్పులేదు. కాని రైతుకు దానివల్ల ఏమి లాభం వస్తుంది? కార్మికులకు ఏమి లాభం వస్తుంది? మిస్‌మేనేజ్‌మెంట్, బాధ్యతలేని వ్యక్తుల అసమర్థతకు మనం మూల్యం చెల్లించాలా? సమర్థతకల వ్యక్తులు వచ్చి లాభాలు తెచ్చేందుకు మనం అవకాశం కల్పించాలా? ఏదిచేస్తే బాగుంటుందనే విషయాలు మనం గమనంలోకి తీసుకోవాలి.

గౌరవ పెద్దలు చాలా విషయాలు చెప్పటం జరిగింది. జగన్మోహనరావుగారు వారియొక్క సంస్థ విషయాలు చెప్పారు. రైతులకు సంబంధించిన ఆగ్రో బేస్డ్ సెక్టార్‌లో ఉన్న షుగర్ ఇండస్ట్రీస్‌ను మనం తీసుకోవాలనే పురోగమనంలో వెళ్లాలి తప్ప తిరోగమనంలోకి వెళ్లకూడదు. ఎక్స్‌టెన్షన్ కోసం ఏ నిర్ణయం తీసుకున్నా ప్రోత్సహించాలి తప్ప మనం దానిని నిరుత్సాహపరచకూడదు. కార్మికులకు ఉపాధి కల్పించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని నేను భావిస్తున్నాను. ఈ రెండింటినీ దృష్టిలో పెట్టుకుని, ఈ రెంటిపై ఒక సమాన ఆలోచనతో, దృక్పథంతో ఆ యూనిట్‌లను ఇంకా ప్రాస్పర్ చేయటం కొరకు మాత్రమే ఈరోజు ఈ నిర్ణయం తీసుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ సంవత్సరమే కాది, సమర్థులు ఎవరూ రాకపోతే ఇంకా ఎన్ని సంవత్సరాలైనా ఈ సంస్థను ప్రభుత్వపరంగా నడిపితీరుతామని మనవిచేస్తున్నాను. అందులో రెండవ ఆలోచన లేదని మనవిచేస్తున్నాను. దీనిని వక్రీకరించి, రాజకీయపరమైన ఆలోచనలతో మనం మాట్లాడటం సరికాదు. దీనిపై మనందరి బాధ్యత ఉన్నది, ఇది మనందరి డబ్బు. మనందరినీ నమ్మి ప్రజలు మనకు బాధ్యతను ఇచ్చిన తరువాత ఆ డబ్బుకు కస్టోడియన్‌గా ఉంటున్న మనందరం సరైన విధంగా ఏ పద్ధతిలో ఖర్చుపెట్టాలో ఆలోచించి ఖర్చుచేయాలి.

వెంకట రమణగారు మాట్లాడుతూ రైతులను ఆదుకోవలసి ఉందని, రైతులు ముందుకు వస్తే ఏవిధంగానైనా ఆదుకుంటారా అని అడిగారు. కోఆపరేటివ్ సెక్టార్‌లో రైతులు ముందుకువచ్చి చేసుకోగలిగితే అంతకంటే గొప్ప విషయం మరొకటి లేదు. I welcome them. ఏవిధమైన సంబంధంలేని వ్యక్తులు, కష్టపడని వ్యక్తులు, మధ్య దళారీలు డబ్బును దోచుకుపోతుంటే చూస్తూ ఊరుకోవలసిన అవసరం లేదు. రైతులు ముందుకువస్తే సంతోషంగా మనం స్వాగతం చెప్పవచ్చు. ఆవిధంగా మనం యూనిట్‌ను నడుపుకోవచ్చు. మెట్‌పల్లి యూనిట్‌కు మూడున్నర లక్షల కెపాసిటి ఉంది. 20 లక్షల సీడ్, కేన్ మాత్రమే ఉంది. ఈ రోజు 55 లక్షలు విలువైన సరుకు క్రష్‌చేయాలంటే సాధ్యపడదు. ఓవరాలింగ్ చేసినా మెషిన్స్ కేవలం వారం రోజులు మాత్రమే వచ్చే పరిస్థితి ఉంది. మనం కేన్ గ్రోయర్స్‌ను ప్రోత్సహించాలి. వారు చెప్పినట్లు గతంలో ఉన్న అధికారులు తప్పుడు ప్రకటలనల్ద్వారా, తప్పుడు పాంప్లెట్లు ముద్రించి రైతులను నిరుత్సాహపరచిన మాట వాస్తవం. గిట్టుబాటుధర లేకపోవటంవల్ల రైతులు కూడా ఇబ్బందులుపడ్డ మాట వాస్తవం. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారిని ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉంది. రాజయ్యగారు మాట్లాడారు. వారు ఏమి మాట్లాడినా, ప్రొద్దున లేచినప్పటినుండి సాయంత్రం పండకునేవరకు నోరు విప్పితే ప్రపంచబ్యాంక్‌గురించే. నిజాం షుగర్ ఫ్యాక్టరీని మూపించటానికిగాని, తెరిపించటానికిగాని మేమేమి ప్రపంచబ్యాంక్‌నుండి అప్పు తీసుకురాలేదు. దీనికి, దానికి ఎలాంటి సంబంధం లేదు. ''పచ్చకామెర్లవాడికి లోకం మొత్తం పచ్చగా కనపడినట్లు'' ప్రొద్దునలేస్తే , మాట్లాడితే ప్రపంచబ్యాంక్ మాటే మాట్లాడతారు. ఇది సరైన పద్ధతి కాదు. విషయం వివరంగా తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది. మనం తొందరపడి మాట్లాడటంవల్ల బయట ప్రజలలో అపవాదులు వచ్చే ప్రమాదం ఉంది.

శ్రీ ఎస్. రాజయ్య: అధ్యక్షా, ..........

(అంతరాయం)

శ్రీ ఇ. పెద్దిరెడ్డి: నేనేమి అనటంలేదు. బోడె జనార్ధన్‌గారు మాట్లాడుతూ ఇంకా ఏమైనా ప్రత్యామ్నాయ ఆలోచనలు ఉన్నాయా అని అడిగారు. అవును, కేవలం షుగర్‌పైనే ఆధారపడకుండా వరల్డ్ మార్కెట్‌లో మారుతున్న టెక్నాలజీని దృష్టిలో పెట్టుకుని గ్యాసోలిన్‌గాని, గ్యాసోహాల్‌గాని ఒక ఇంధనానికి ప్రతి ఇంధనంగా మిక్స్‌చేయగలిగే ఒక ప్రక్రియను ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో ఈనాడు కేంద్రప్రభుత్వాన్ని కోరటం జరిగింది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర లు ఈరోజు ఒక ప్రాజెక్ట్ తీసుకున్నాయి. అందులో మన రాష్ట్రాన్ని కూడా ఇన్‌క్లూడ్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు సెంట్రల్ మినిస్టర్‌గారిని కోరటం జరిగింది. ఒకవేళ మన రాష్ట్రం కూడా అందులో ఇన్‌క్లూడ్ అయితే ఒక టన్ను చెరకుకు వెయ్యి రూపాయలు ఇచ్చి కొనుక్కోవటానికి ముందుకు వచ్చే వ్యక్తులు వస్తారని మనవిచేస్తున్నాను. అది రావాలి. రైతుకు ఎక్కువ డబ్బు ఇచ్చి రైతులను ప్రోత్సహించే విధానంలో మనం ఆలోచించాలి. ఫోర్స్ జనరేషన్ కొరకు ఆలోచిస్తున్నాము. ఈ రెండు, మరియు ఇంకొన్ని ఏరియాస్ మేము ఆలోచిస్తున్నాము. ఇందువల్ల క్రషింగ్ పెరుగుతుంది. ఆవిధంగా సంస్థ లాభాల్లోకి వస్తే ఆ ప్రాంతమంతా, తెలంగాణా ప్రాంతమంతా లాభపడుతుంది. ఆవిధంగా కోరుకునే వ్యక్తుల్లో నేను మొదటి వ్యక్తిని. దానికి మనం వేరేవిధంగా ఆలోచించుకోవలసిన అవసరం లేదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

మ.2.00

అదేవిధంగా జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా, మంచి పేరు వచ్చే పనులు చేస్తాం, సంస్థలు మూత పడకుండా సమర్థవంతంగా పనిచేసేలా చూస్తామని, కేన్ సప్లై చేసిన తర్వాత డబ్బుల కోసం సంవత్సరం వరకు ఆగని రోజులు రావాలని ప్రయత్నం చేస్తాం, ఆవిధంగా మంచి రోజులు రావాలని కోరుతన్నాం . జి.ఎస్.రావుగారు డిస్టిలరీ ఫ్యాక్టరీ గురించి చెప్పారు. అది లాభాల్లో నడుస్తోంది, నష్టాల్లో నడవకూడదని అనుకుంటున్నాం. దానికి సంబంధించి ఫుల్ ప్యాకేజి ఇవ్వాలని చెప్పి ఒక కాన్‌సెప్ట్‌లో ఆలోచిస్తున్నాం . దానికి నష్టాలు వచ్చాయని, నడపలేమని చెప్పి ప్రైవేటైజ్ చేయాలని అనుకోవడం లేదు. కంపాక్ట్ ప్యాకేజ్ వుంటే కాంపిటీటర్స్ వస్తారని అనుకున్నాము తప్ప మరొకటి కాదు. గోవర్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ 1600 ఎకరాలు వుందన్నారు, ఇండస్ట్రీస్ కోసం మూడు వేల ఎకరాలు వుంది . కేన్ ఫార్మింగ్‌కు ఒకనాడు రైతులు అలవాటు పడలేదు, ఆ ఆలోచన చేయలేదు. వారిని ఎంకరేజ్ చేయడానికి ఆలోచిస్తున్నాం . ఇపుడు రైతులే స్వయంగా కేన్‌ను పెట్టుకుంటున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సుదర్శన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, బోధన్ సంస్థ గురించి చెప్పారు. బోధన్ సంస్థ మాతృ సంస్థ . ఆ సంస్థ ఎక్స్‌పాన్షన్‌కు ఉపయోగపడి, ఎన్నో యూనిట్లు ఏర్పాటు చేయడానికి ఉపయోగపడి సిక్ అయిపోయింది, దాన్ని రివైవ్ చేయడానికి వంద నుంచి రెండు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసిన పరిస్థితి వచ్చింది . అక్కడ వున్న చెరకు రైతుల ఇంట్రస్ట్‌ను కాపాడడం కోసం, ఒక్క సీజన్‌ను కూడా హాలిడే గా డిక్లేర్ చేయకుండా వుండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అనేకమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో, ఈనాడు ప్రభుత్వం ఈ అగ్రిబేస్డ్ సెక్టారులో వున్న షుగర్ ఇండస్ట్రీస్‌ను ఇంకా ప్రోత్సహించాలని, , అభివృద్ధిలోకి తీసుకరావాలని, ప్రైవేటైజేషనపుడు సమర్థమైన వ్యక్తి వచ్చి టేకోవర్ చేసేవరకు, దానివల్ల రైతులకు, కార్మికులకు నష్టం వాటిల్లదని నమ్మేవరకు ఈ ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీలను నడుపుతుంది, నడిపిస్తుందని తెలియజేసుకుంటూ, దాన్ని దృష్టిలో పెట్టుకుని గౌరవ సభ్యులు ఎవరైనా, ఎప్పుడైనా విలువైన సూచనలు, సలహాలు ఇస్తే వాటిని తీసుకుని తగు చర్యలు తీసుకోవడానికి మాకెలాంటి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య:- మంత్రిగారు సమాధానం చెబుతూ చాలా కారణాలు చెప్పారు. ఎన్ని కారణాలు చెప్పినా అవి సమంజసం కావని నేను భావిస్తున్నాను. ఉదాహరణకు మన దేశంలో మూడు లక్షలకు పైగా సిక్ ఇండస్ట్రీస్ వున్నాయి, మన రాష్ట్రంలోనే 20వేలకు పైగా వున్నాయి, అందులో మెజారిటీ ఇండస్ట్రీస్ ప్రైవేటు వాళ్లవే . ఇవన్నీ ప్రైవేటు సంస్థలు అయినప్పటికీ ఎందుకు మూతపడ్డాయి, ఎందుకు నడవడం లేదు. పరిస్థితి ఈవిధంగా వున్నపుడు, మన షుగర్ ఫ్యాక్టరీలను ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే అవి సక్రమంగా నడుస్తాయని మనం ఎలా నమ్మగలం? విజయనగరం జ్యూట్ మిల్, కొత్తగూడెంలోని బేరియం కెమికల్స్ మిల్లు, ఈ రెండు కూడా మూతపడ్డాయి. విజయనగరం జ్యూట్ మిల్ విషయం చూస్తే, ఎప్పటికపుడు లాకవుట్ చేస్తూ,

కార్మికులను బజారుకు నెడుతున్నారు. మిల్ యాజమాన్యం గవర్నమెంటు నుంచి రాయితీలు పొందుతున్నారు, వారికి కరెంటు, జ్యూట్ విషయంలో రాయితీలు యిస్తున్నాం . ఇన్ని చేసినా గాని కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్నో కారణాలు చూపిస్తున్నారు, ఎన్నో ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నామని చెబుతూనే కార్మికులను, రైతాంగాన్ని నష్టపరుస్తున్నారు, దీన్ని మానుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర్‌రావు:- అధ్యక్షా, మెట్‌పల్లి షుగర్ ఫ్యాక్టరీ గురించి స్వయంగా మంత్రిగారే చెప్పారు. రెండు సంవత్సరాల నుంచి యిది అమ్మడు పోతుందని రైతులను నిరుత్సాహపరిచి, వారికి ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వని పరిస్థితి వుంది . ఈరోజు పరిస్థితి ఎలా వుందంటే, సర్కారు ఇవ్వవలసిన డబ్బుల గురించి, అయ్యా, దసర పండగ వచ్చింది, డబ్బులు కావలంటే రెండు వందలు ఇవ్వడం, అలాగే దీపావళి వచ్చిందంటే మరో రెండు వందలు ఇస్తున్నారు. నేను మనవి చేసేదేమంటే, రైతులను నిరుత్సాహ పరచకుంటే, క్రషింగ్‌కు కావలసిన కేన్ వచ్చేది. మీరు రైతులను నిరుత్సాహపరచడం వల్ల ఈరోజు షుగర్ ఫ్యాక్టరీకి తగినంత కేన్ లేని పరిస్థితి వుంది . కావున మీరు రైతులకు చెల్లించవలసిన డబ్బును ఇప్పటికైనా చెల్లించాలని కోరుతున్నాను. మంత్రిగారు మాట్లాడుతూ ఏమన్నారంటే, నేను కార్మిక నాయకున్ని, రైతు బిడ్డను అని ఆ రెండు మాటలు చెప్పారు. అయితే కర్షకునికి సంబంధించినంత వరకు వారు చెప్పినటువంటి ఉదారవైఖరి ఉండదనే మాట మనవి చేస్తున్నాను.

శ్రీ పి.కిష్టారెడ్డి :- అధ్యక్షా, మా తెలంగాణా ప్రాంతంలో బోధన్, జహీరాబాద్, మెట్‌పల్లి, మెదక్ వంటి నాలుగు చోట్ల ఈ షుగర్ ఫ్యాక్టరీలున్నాయి. నూటికి తొంభై మంది రైతులు ఈ కేన్ మీదే ఆధారపడి బతుకుతున్నారు. ఇరిగేషన్ సదుపాయాలు పెద్దగా లేదు, కేవలం బావుల క్రిందనే ఈ కేన్‌ను సాగుచేస్తున్నారు. షుగర్ ఫ్యాక్టరీలను ప్రైవేటైజేషన్ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసమైనది కాదు. రైతులకు ఇవ్వవలసిన కోట్ల రూపాయలు బకాయిలున్నాయి. గత సంవత్సరం నవంబర్‌లో సప్లై చేసిన కేన్‌కు ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు, ఇప్పుడు మనం సెప్టెంబర్ నెలలో వున్నాం . 1999-2000 క్రషింగ్ సీజన్‌కు సంబంధించి స్టేట్ అడ్వయిజరీ ప్రైస్ ప్రకారం రైతులకు ఇవ్వవలసిన డబ్బులను ఎప్పటిలోగా క్లియర్ చేస్తారు? ఒకవేళ ప్రభుత్వం ప్రైవేటైజేషన్ చేయదలిస్తే, రైతులకు లాభదాయకంగా వుండే స్టేట్ అడ్వయిజరీ ప్రైస్‌ను చెల్లించే విధంగా టేకోవర్ చేసుకోవడానికి ముందుకు వచ్చే ప్రైవేటు వ్యక్తులనుంచి ఎస్యూరెన్స్ తీసుకుంటారా? అదేరకంగా బోధన్, జహీరాబాద్, మెట్‌పల్లి, మెదక్ ప్రాంతాల్లోని రైతలకు ఈనాటివరకు ఎంత బకాయిలు చెల్లించవలసివుంది? ఎప్పటిలోగా చెల్లిస్తారు? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీఎండి.ఫరీదుద్దీన్:-అధ్యక్షా, ఈ మెయిన్‌టెనెన్స్‌కు, ఓవర్‌హాలింగ్‌కు సంబంధించి డబ్బులు లేకనే పనులు చేయలేదని మంత్రిగారన్నారు. గతంలో జరిగిన విషయాలను ఒకసారి చూసినట్లయితే, ఫ్యాక్టరీ క్లోజ్ కాగానే వెంటనే మెయిన్‌టెనెన్స్ పనులు టేకప్ చేసేవారు. క్రషింగ్ మొదలయ్యే వరకు ఈ పని పూర్తి కావాలంటే చాలా కష్టంగా వుండేది. అటువంటిది ఇప్పటివరకు ఒక పని కూడా చేయలేదు, ఒక రెండు నెలల్లో ఫ్యాక్టరీ మొదలు కాబోతోంది, ఇపుడు మెయిన్‌టెనెన్స్ పనులు మొదలు పెడితే ఏవిధంగా పూర్తి చేస్తారో అర్థం కావడం లేదు. నేను మా జహీరాబాదు గురించి మాట్లాడుతున్నాను. గత సంవత్సరం ఎన్ఎస్ఎఫ్ఎల్ కు అగ్రిమెంట్ చేసుకున్న కేన్ వారి సామర్థ్యానికి మించి 4.5 లక్షల టన్నులు చేసుకున్నారు. దీంట్లో ఆర్గనైజ్డ్ డైవర్సిఫికేషన్ లాస్ట్ వరకు చేయమని ఎనోసార్లు విజ్ఞప్తి చేస్తే ఫ్యాక్టరీ క్లోజ్ చేయడానికి 15 రోజుల ముందు వేరే ఫ్యాక్టరీలకు ఆ క్రేన్‌ను ఎన్ఎస్ఎల్ తరపున రవాణా చేశారు. మొత్తం కాంట్రాక్టెడ్ చెరకును లిక్విడేట్ చేయవలసిన బాధ్యత ఎన్ఎస్ఎఫ్ఎల్ మీద వుంటుంది. ప్రైవేటు ఫ్యాక్టరీలకు తప్పని పరిస్థితుల్లో రవాణా చేశారు. మెదక్ యూనిట్‌కు ట్రాన్స్‌పోర్టు చేసిన వారికి మాత్రమే ట్రాన్స్‌పోర్టు సబ్సిడీ ఇస్తామని, వేరే ప్రైవేట్ ఫ్యాక్టరీలకు రవాణా చేసిన వారికి ట్రాన్స్‌పోర్టు సబ్సిడీ ఇవ్వమని ఎన్ఎస్ఎఫ్ఎల్ వారు చెప్పారు, అది సమంజసం కాదు. ఇందులో రైతులకు ప్రమేయం లేదు, కాంట్రాక్టెడ్ చెరకును లిక్విడేట్ చేయవలసిన బాధ్యత వారిమీదే వుంటుంది కాబట్టి అందరికీ ఒకే విధంగా సమానంగా ట్రాన్స్‌పోర్టు సబ్సిడీ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

మరొకటి, ఈ సంవత్సరం పరిస్థితి కూడా సుమారు 4.5 లక్షల టన్నులకు అగ్రిమెంట్ చేసుకున్నారు. ఫ్యాక్టరీ సామర్థ్యం చాలా తగ్గిపోయింది. వారు చెప్పిన 2500 టన్నుల కెపాసిటీకి పెంచినా, 1000 టన్నులు కూడా క్రష్ చెయ్యలేని పరిస్థితి ఉంది. ఇప్పటి నుంచీ దానిని దృష్టిలో పెట్టుకుని వేరే వైపు డైవర్షన్ చెయ్యడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః ఎంతో మంది గౌరవ సభ్యులు చక్కని సూచనలు ఇచ్చినా మంత్రిగారు ఛేంజ్ కాని పరిస్థితి కనిపిస్తోంది. నోట్‌లో చెప్పారు. The Cabinet Sub Committee found that there is no way out in which the company can be made to run profitably under the Government management. సబ్ కమిటీ హైదరాబాదు నుంచి ఫ్యాక్టరీల వారి వద్దకు వెళ్లి కానీ, ఫార్మ్‌కు వెళ్లి రైతులతో కానీ చర్చించారా? వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారా? వారు ఇచ్చిన నోట్‌లో ఉంది. The first thing itself they said that it is a wrong location of sugar mills. మిర్యాలగుడా కానీ ముత్యంపేట కానీ it is definitely a wrong location. Miryalguda was part of the Six Point Formula. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద కానీ ఎస్ఆర్ఎస్‌పి క్రింద కానీ రెండిటి క్రిందా ఉండాలని టేకప్ చేశారు.. That was not only the State Government's proposal but also the proposal of Government of India. రెండూ ప్రాఫిటబుల్‌గా నడుస్తున్నాయి. బొబ్బిలి, సీతానగరం రెండూ ప్రయివేటు ఫర్మ్స్. లాసెస్‌లో ఉన్నాయి. వాటిని గవర్నమెంట్ తీసుకుంది. లాస్ మేకింగ్‌వే తీసుకున్న తరువాత, ప్రాఫిట్ మేకింగ్ అయిన నిజాం షుగర్స్‌ను ప్రయివేటుకు ఇవ్వడం ఏమిటి? The Government has deliberately contributed to the sickness of Nizam Sugar Factory. దీనికి రైతులను బాధ్యత చెయ్యడం సరైనది కాదు. నిజాం షుగర్స్ ఫార్మ్స్ గురించి చెప్పారు. మంత్రిగారి నోట్‌లో ఉంది. ఇది బెస్ట్ ఫార్మ్స్‌లో ఒకటి అన్నారు. 80 టన్నులు ఎకరానికి వస్తుంది. అక్కడ జరిగేఅవినీతి వల్ల ఆ పరిస్థితులు వచ్చాయి కానీ రైతుల వల్ల కాదు. లాసెస్‌ను గవర్నమెంట్ బేర్ చేసే అవసరం ఉంది. ప్రయివెటైజ్ చేస్తే, అక్కడ గల రైతులకు కానీ, ఆ ప్రాంతంలో గల కార్మికులకు, ప్రత్యేకంగా రైతులకు ఎస్యూర్డ్ ప్రైస్‌ను ఫిక్స్ చెయ్యాలి. అది చెయ్యలేని పరిస్థితి కాబటి ప్రభుత్వం ఆలోచించి చెయ్యాలి

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

మేడమ్ స్పీకర్ః ఎంత టైం కావాలి మీకు?

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డిః గౌరవ సభ్యులు చెప్పారు. హవుస్ కమిటీ వెయ్యమని అడిగారు. తప్పకుండా హవుస్ కమిటీ వేసి, ఈ వ్యవహారంలో సూటబుల్ సజెషన్స్ వచ్చిన తరువాత నిర్ణయం తీసుకోవాలి.

శ్రీ టి. వెంకటరమణా రెడ్డిః అధ్యక్షా, ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ విషయంలో యాజమాన్యం కరపత్రం విడుదల చేసి, రైతులను నిరుత్సాహపరిచింది అని మంత్రిగారు ఒప్పుకున్నారు. ధన్యవాదాలు. ఫ్రెష్ కరపత్రం విడుదల చేసి క్రషింగ్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తారా? ఈ ఫ్యాక్టరీని ప్రయివేటుపరం చేస్తామంటున్నారు. చెయ్యరాదని కోరుతున్నాను. ఇన్ని సంవత్సరాలు రైతులను ఆదుకున్నారు. దీనిపై మంత్రిగారు స్పందించాలి.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, ఈ ఫ్యాక్టరీ యూనిట్స్‌ను బ్లాంకెట్ ఆర్డర్‌లో అమ్మడానికి పెట్టారు. రాష్ట్రంలో గల చెరకు రైతాంగం వీధిన పడే ప్రమాదం ఉంది. ప్రయివెటైజ్ చేస్తే, రైతాంగాన్ని ఆదుకుంటామని మంత్రిగారు అనడం ఆశ్చర్యంగా ఉంది.

కేంద్రప్రభుత్వం ప్రకటించే మద్దతు ధరలకు ఎఫ్ సి ఐ కొనుగోలు చేసే అవకాశం ఉంది. అయినా, వడ్లకి కానీ వేరే వాటికి కానీ మద్దతు ధరను అమలుచెయ్యలేకపోతున్నారు.

మేడమ్ స్పీకర్ః క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ టి. జీవన్ రెడ్డిః ఇటువంటి పరిస్థితులలో షుగర్ ఫ్యాక్టరీస్ అమ్మకానికి పెట్టి, ప్రకటించిన కేన్ ప్రైస్‌ను అమలుచెయ్యడం ఎట్లా సాధ్యమో, ఏ రకంగా అమలు చేస్తారో అర్థం కావడం లేదు. ఇంత సమర్థత కలిగిన ముఖ్యమంత్రిగారు, బాధ్యతతో పని చేస్తున్నామంటారు కానీ వీటిని అమ్మకానికి పెడుతున్నారు.

మేడమ్ స్పీకర్ః స్పీచెస్ ఇస్తారు కానీ క్లారిఫికేషన్ అడగడానికి ఇంట్రెస్ట్ లేదు. క్లారిఫికేషన్స్ ఎందుకు అడగరు? రెండున్నర గంటలయింది ఇది మొదలయి. ఎంత టైం తీసుకుంటారు? ప్రతి వారూ మాట్లాడాలని అనుకుంటారు. ఇది మంచి పద్ధతి కాదు.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అయిపోయింది. ఇంత సమర్థవంతంగా పని చేసే ముఖ్యమంత్రిగారు ఈ ఫ్యాక్టరీలను అమ్మకానికి పెడుతునారు. ఇంత కంటే అక్కడ సమర్థవంతంగా పని చేసే అవకాశం ఉందా? వారిపై ప్రభుత్వానికి ఏ విధంగా అదుపు ఉంటుంది? సురేష్ రెడ్డిగారు అడిగినట్లు హవుస్ కమిటీ వెయ్యమనండి. ఫ్యాక్టరీవైజ్ ఎగ్జామిన్ చెయ్యవచ్చును.

(అంతరాయం)

రెండు నెలల టైం ఇవ్వండి. నష్టాలకు పోయే యూనిట్స్‌ను లాభాలు వచ్చే విధంగా చెయ్యండి. 5 సంవత్సరాల కోసం ఎన్నికయిన ప్రభుత్వం వందల కోట్ల రూపాయల విలువ గల ఆస్థులను అమ్మకం చెయ్యడం సమంజసం కాదు. హవుస్ కమిటీ వెయ్యమనండి. పంతాలకు పోకండి. లేనట్లయితే ప్రజాస్వామ్యం పైనే విశ్వాసం పోతుంది. ప్రపంచ బ్యాంకు సూచనలతో ముఖ్యమంత్రిగారు కేవలం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గానే మిగిలిపోయే ప్రమాదం ఉంది అని హెచ్చరిస్తున్నాను.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః మంత్రిగారూ సమాధానం చెప్పండి.

శ్రీ ఇ. పెద్దిరెడ్డిః మేడమ్, ఇప్పటి వరకూ యూనిట్‌వైజ్‌గా రైతులకు రావలసిన బకాయిలు చెల్లించే విషయంలో గౌరవసభ్యులు కోరారు. షక్కర్ నగర్‌కి సంబంధించి 4,33,000 టన్నుల కేన్ క్రష్ చేశారు. మధునగర్‌లో 3.98 వేలు, మెట్‌పల్లిలో 1.59 వేలు, మెదక్‌లో 2.65 వేలు, అచ్చుయ్యపేటలో 2.18 వేల టన్నులను క్రష్ చేశారు. టోటల్‌గా 14.73 వేల టన్నులు క్రష్ చేశారు. ఎస్.ఎ.పి క్రింద రు. 20 కోట్లు , ఇన్‌సెన్టివ్స్ క్రింద రు. 10 కోట్లు డ్యూస్ ఉన్న విషయం చెప్పారు. రు. 91 కోట్ల 57 లక్షలు పేమెంట్‌ను ఎఎస్‌ఎపి క్రింద చెయ్యడం జరిగింది. ఇంకా ఎస్‌ఎపి క్రింద రు. 20 కోట్లు , ఇన్‌సెన్టివ్ క్రింద రు. 10 కోట్లు, మొత్తం రు. 30 కోట్లు ఇవ్వాలి. ఎప్పుడు ఇస్తారని అడిగారు. ఈ నెలలో 70 శాతం ఇచ్చి, వచ్చే నెలలో మిగతాది ఇస్తాము. ఫ్యాక్టరీ పరంగా ఒక్క రూపాయి కూడా వచ్చే అవకాశం లేదు. రిస్క్ తీసుకుని ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇప్పటికే రైతులను ఆదుకోవడంలో ఆలస్యం అయినందుకు బాధగా ఉంది. జీరో బీస్డ్ బడ్జెట్ వల., సెషన్ ప్రొలాంగ్ కావడం వల. ఆలస్యం అయినందుకు బాధపడుతున్నాను. రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గుమ్మడి నర్సయ్య గారు చెప్పారు. అది రిలేటెడ్ కాదు. రత్నాకర రావుగారు కూడా పేమెంట్ గురించి అడిగారు. సమాధానం చెప్పాను. కృష్ణారెడ్డిగారు కూడా ఈ

విషయంలో ఆందోళన చెందారు. ప్రయివేటు అయినా, కోఆపరేటివ్ సొసైటీ అయినా, పబ్లిక్ సెక్టార్ అయినా, ఎవరయినా కానీ ఎస్ఎంపి, ఎస్ఎపి అనేది స్టాట్యుటరీ ప్రైస్ కనుక ధిక్కరించే అవకాశం లేదు. 8.5 శాతం రికవరీ ఉండాలి. తరువాత 1 శాతం పెరిగినా 0.66 శాతం ప్రకారం ధర పెరుగుతుంది.
ఎం.2.20

ఆ విధంగా వారితో 10 శాతం, 11 శాతం రికవరీ బేస్ చేసుకుని పేమెంట్ చేయవలసిందే తప్ప అందులో ఎక్స్‌ప్లాయిటేషన్‌కు స్కోప్ లేదని చెప్పి నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. జీవన్ రెడ్డి గారు అడిగారు. ఇది సమర్థవంతమైన ప్రభుత్వం కనుకనే అసమర్థులు చేసిన తప్పును ఈ ప్రభుత్వం సమర్ధవంతంగా చేయాలని ఆలోచన చేస్తున్నది అని మనవి చేస్తున్నాను. ఈ జరిగిన తప్పుకు మేము కారణం కాదు. ఇది మొదలే చెప్పాను. డేట్స్‌తో సహా చెప్పాను. గవర్నమెంట్ నిర్ణయాలు కూడా చెప్పాను. మేము ఇప్పటికీ క్లోజ్ చేయడం లేదు. డోర్స్ ఓపెన్ చేశాము. అయినా సరే ఈ విధంగా మాట్లడడం సరయినది కాదు. మీ అందరి సూచనలు తీసుకుంటాను అని చెబుతున్నాను. గౌరవ సభ్యులు సూచనలు ఇవ్వండి. నేను సమర్థవంతంగా ఏ విధంగా చేస్తే బాగుంటుందో చెప్పండి. వీలయితే ఎక్స్‌ప్లాన్ చేయడానికి, అవసరం అయితే ప్రతి ఒక్కరితో మాట్లాడడానికి మేము సిద్ధంగా ఉన్నాము. దీనికి కమిటీ అవసరం లేదు. హౌస్‌లో ఉన్న ప్రతి ఒక్కరితో మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాము. సంబంధించిన గౌరవ శాసన సభ్యులతో సమావేశం ఏర్పాటు వారి సూచనలు తీసుకుని, సలహాలు తీసుకుని ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయం ప్రకారమే ముందుకు పోతాము తప్ప ప్రతి దానికి హౌస్ కమిటీ అవరం లేదు. 6 సంవత్సరాల తరువాత రిపోర్టు వస్తుంది. దీని విషయంలో వచ్చే నెలలో నిర్ణయం తీసుకోకపోతే ఈ ఆఫర్ కూడా పోతుంది. సెన్సిటివ్ సబ్జెక్ట్. కాజ్యుయల్‌గా ఎలిగేషన్స్ పైన హౌస్ కమిటీ వేయవచ్చు గానీ ఒక ఇండస్ట్రీ పైన, ఒక సెన్సిటివ్ సబ్జెక్టు పైన ప్రతి దానికి హౌస్ కమిటీ వేయవలసిన అవసరం లేదు. సంబంధించిన గౌరవ శాసన సభ్యులతో తప్పకుండా సమాశం ఏర్పాటు చేయడమే కాకుండా ముఖ్యమంత్రి గారితో సమావేశం ఏర్పాటు చేసి మీ సూచనలు తీసుకుని, ఆ సూచనల మేరకు ముందుకు నడుస్తాము. ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఈ సీజన్ నడుస్తుంది. వచ్చే సీజన్ కూడా కేన్ ప్లాంటేషన్ కొరకు రికమెండ్ చేస్తున్నాము అని ఈ సభలో చెబుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- మంత్రి గారు మేము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అంటున్నారు. సర్వ రోగ నివారిణి జిందా తిలిస్మాత్ అన్నట్లు, privatisation is the only answer అనడం ఎక్కడి న్యాయమో అర్థం కావడం లేదు.

ఒక పాలకపక్ష సభ్యుడు: మన్‌మోహన్ సింగ్ గారి ఆర్థిక విధానాల వల్లే ఇది వచ్చింది

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, మామూలుగా వ్యక్తులకు మధుమేహ వ్యాధి వచ్చి ఉంటే షుగర్ వ్యాధి వచ్చింది అంటారు మామూలు టెర్మనాలజీలో. అది మధుమేహ వ్యాధి కాదు. డయాబిటిస్ అంటారు. ఈ ప్రభుద్వానికే ఆ డయాబిటిస్ వ్యాధి వచ్చినట్లు ఉంది. మేము అడిగేది దయచేసి అన్నిటినీ జనరలైజ్ చేయవద్దండి. ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి 5 షుగర్ ఫ్యాక్టరీలు, 4 డిస్టిలరీస్ ఉన్నాయి. కనీసం ఏవైతే లాభాలలో ఉన్నాయో అవైనా ప్రభుత్వం నడపడానికి ఉన్న ఇబ్బంది ఏమిటి? హౌస్ కమిటీ వేయండి. శాసన సభ్యులు అటూ ఇటూ అందరూ కూడా ఉంటారు. శాసన సభ్యులను చూడమని చెప్పండి. తప్పని సరిగా ఏవైతే ఫ్యాక్టరీలు లాభాలలో ఉన్నాయో ఆ ఫ్యాక్టరీలను గవర్నమెంట్ రన్ చేయండి. ఏవి పూర్తి నష్టాలు ఉన్నాయో లాభం లేదో వాటిని తూకానికి అమ్మేయాలన్న పరిస్థితులు ఉంటే దాని గురించి ఆలోచన చేద్దాము. కనుక హౌస్ కమిటీ కాన్‌స్టిట్యూట్ చేయడం చాలా అవసరం. సభ్యులందరూ చాలా గట్టిగా అడిగారు. దయచేసి రీ కన్సిడర్ చేయండి. మొత్తం హోల్‌సేల్‌గా లాక్ స్టాక్ అండ్ బ్యారెల్ అంటారే ఆ విధంగా కాకుండా లాభాలలో ఉన్న ఫ్యాక్టరీలను ఉంచండి. ఎప్పటి నుంచో బాగా

వారసత్వంగా ఉన్న ఫ్యాక్టరీ – నిజాం గారి వారసత్వం ఉంది. 60, 65 సంవత్సరాల పాత ఫ్యాక్టరీ. రాష్ట్రం యొక్క ప్రగతితో ముడిపడ్డ ఫ్యాక్టరీ. దయచేసి రీ కన్సిడర్ చేయమని కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్ది రెడ్డి:– అధ్యక్షా, ప్రభుత్వం ఏ మాత్రం కూడా హేస్టీ డెసిషన్ తీసుకోలేదు. ఉన్న పరిస్థితుల్లో సంస్థ యొక్క ఆర్థిక స్థితి గతులు దృష్టిలో పెట్టుకుని, కంటిన్యుయస్‌గా, క్యూమిలేటివ్‌గా వస్తున్న నష్టాలను దృష్టిలోపెట్టుకుని భవిష్యత్తులో రాబోయే నష్టాలను అంచనా వేస్తే ప్రభుత్వ పరమైన డబ్బు, ప్రజల డబ్బును కేవలం కొన్ని యూనియన్లకు, మధ్యవర్తుల యొక్క అసమర్థతకు పణంగా పెట్టడం సరయినది కాదు. దీని వల్ల రైతులకు, కార్మికులకు లాభం జరగడం లేదు. అందుకని ఆ గవర్నమెంట్ నుంచీ ఈ గవర్నమెంట్ వరకు అన్ని గవర్నమెంటులలో వ్యవస్థ ఏవిధింగా జరిగిందో గమనిస్తున్నాము కనుక నిర్ణయాలు ఎన్ని తీసుకున్నప్పటికీ కూడా ఈ పరిస్థితి వచ్చింది. రైతులకు, కార్మికులకు న్యాయం జరిగే పద్ధతిలో సంస్థ యొక్క మనుగడకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా, సంస్థలు మూత పడకుండా, సంస్థను నడపడం కోసం ఉద్దేశించిన నిర్ణయం తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఈ సీజన్ కూడా ప్రభుత్వమే నడుపుతున్నదని మరొకసారి మనవి చేస్తున్నాను. సంవత్సర కాలం అంతా సీజన్ అంతా ప్రభుత్వమే నడుపుతున్నది. సంవత్సర కాలంలో సంబంధించిన గౌరవ శాసన సభ్యులను పిలిచి అందరితో సమావేశం ఏర్పాటు చేసి వారి సూచనలు తీసుకుని ప్రతి యూనిట్ పెర్‌ఫార్మెన్స్ కూడా మనం చర్చ చేసుకుని రైతుల ఒపీనియన్, కార్మికుల ఒపీనియన్ తీసుకుని ఏ నిర్ణయం తీసుకుంటే మనకు లాభసాటిగా ఉంటుందో ఆ విధంగా తీసుకోవడానికి పూర్తి అవకాశం ఉంటుంది. ఎమర్జన్సీ నిర్ణయం తీసుకుని, డోర్స్ క్లోజ్ చేసుకుని రేపు ప్రొద్దున టెండర్స్ పిలిపించి ఇమీడియట్‌గా దీనిని మేము ఎవరికో అప్పచెప్పి బాధ్యత లేకుండా తప్పుకోవాలని మేము అనుకోవడం లేదు అన్న విషయం కూడా గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను. సమస్య సీరియస్‌నెస్‌ను బట్టి అవసరం పడుతుంది. ఈ సమస్య సీరియస్‌నెస్ ఇమీడియట్‌గా లేదు. సంవత్సర కాలం అంతా ప్రభుత్వమే నడుపుతున్నది కాబట్టి ఈ నడిపే కాలంలో మీనుంచి సూచనలు తీసుకుంటాము. గతంలో కూడా సూచనలు తీసుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేయడం జరిగింది. అన్ని పార్టీల వారితో మాట్లాడడం జరిగింది. వారికి కూడా ఎక్స్‌ప్లెయిన్ చేయడం జరిగింది. ఇప్పుడు కూడా డీటెయిల్డ్‌గా డిస్కస్ చేద్దాము. మీ అభిప్రాయాలు ఇవ్వండి. సూచనలు ఇవ్వండి. తప్పకుండా వాటిని గౌరవించి నర్ణియం తీసుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. హౌస్ కమిటీ అవసరం లేదు అని మరొకసారి మనవి చేసుకుంటూ ఆ విధంగా మీరు సహకరించవలసినదిగా కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– మేడమ్. వుయ్ విల్ ప్రొటెస్ట్. ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన అన్ని పార్టీలు చాలా గట్టిగా చెప్పినా, మిత్రపక్షమైన బిజెపి కూడా చాలా గట్టిగా చెప్పినా ఏ మాత్రం ప్రభుత్వానికి మారు మనసు రావడం లేదు. ఇది రైతులకు వ్యతిరేకమైన ప్రభుత్వం. నిజంగా రైతులు ఎంతో కొంత ఇంకా బ్రతుకుతున్నారంటే ఇటువంటి ఫ్యాక్టరీల వల్ల బ్రతుకుతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం చూస్తే భారత దేశంలో ఎక్కడా లేని పరిస్థితి ఉంది. ఇంకా కూడా పెంచే పరిస్థితిలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఈ ప్రభుత్వ విధానాలకు నిరశనగా, నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటైజేషన్ చేసే విధానాలకు నిరస నగా కాంగ్రెస్ పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్సింహయ్య:– చాలా సమర్థవంతమైన ప్రభుత్వం అని చెప్పారు కానీ ఇక్కడ నాల్గవ తేదీన చర్చ చేశారు. తెల్లవారి అమ్మేస్తున్నట్లు పత్రికలలో వచ్చింది. ప్రైవేటు వారికి ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. హౌస్ మీద ఎంత గౌరవం ఉన్నదో తెలుస్తున్నది. అసలు ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ రీ స్ట్రక్చర్‌కు సంబంధించిన స్కీమ్స్ లో పబ్లిక్ సెక్టార్‌కు సంబంధించి కో ఆపరేటివ్ సెక్టార్‌కు సంబంధించి ఏవీ ఉండకుండా లాసెస్ చూపిస్తూ లాసెస్ లేకున్నా కృత్రిమంగా చూపిస్తూ అమ్మేయాలని అగ్రిమెంట్ ఉంది. ఆ అగ్రిమెంట్ ప్రకారం ప్రపంచ బ్యాంకు చెప్పిన షరతులకు ఒప్పుకున్న ప్రకారం జరుగుతున్నది. రెండు లక్షల మంది రైతులు,

అనేకమంది కార్మికులు ఇబ్బంది పడుతుంటే కో ఆపరేటివ్ రంగం మంచిగా లేదు అని ప్రైవేటు రంగానికి అప్పచెప్పడం జరుగుతోంది. మనం స్వతంత్రం తెచ్చింది ప్రైవేటు రంగం వద్దు అని. కానీ ఇంత దుర్మార్గమైన పద్ధతిలో ఉంది ఈ ప్రభుత్వం అంటే ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగు లబెట్టినట్లుగా ఉంది. దయచేసి ఈ పద్ధతి మార్చుకోండి. రైతులకు మేలు చేసేది ఉంది. రైతులను ఆదుకునేది ఉంది. కానీ సవతి తల్లి ప్రేమ తప్ప మరొకటి లేదు. రైతులకు వ్యతిరేక ప్రభుత్వంగా ఉంది. ఈ ప్రభుత్వం వెంటనే నిర్ణయం మార్చుకునే పద్ధతిలో లేకుండా ఉంది. కనుక ఇది సరయిన పద్ధతి కాదు అని సిపిఐ(ఎమ్) పార్టీ తరపునఈ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని నిరశిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ(ఎమ్) పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ టి. వెంకట రమణా రెడి:– అధ్యక్షా, ముత్యంపేట ఫ్యాక్టరీని లే ఆఫ్ చేస్తామని పేపర్లలో వచ్చింది. జిల్లా మంత్రి అయి ఉండి కూడా వారు స్పందించ లేదు. ఎటువంటి వాగ్దానం చేయలేదు. అదే విధంగా 60 సంవత్సరాల నుంచీ ఈ షుగర్ ఫ్యాక్టరీ లాభాల దృష్టిలో నడుస్తున్నది. రైతాంగానికి అన్యాయం చేస్తూ ఈ ఫ్యాక్టరీస్ అన్నీ కూడా రు.30, 40 కోట్లు ఖరీదు చేసే వాటిని రు. 3, 4 కోట్లకు అమ్మడానికి సిద్ధం అయింది . వీటిని అమ్మకుండా రైతులకు ఫ్రీ ఆఫ్ కాస్ట్ ఇవ్వాలని బిజెపి కోరుతున్నది. ఆ విధంగా స్పందించని తీరు బాగాలేదు. రైతులకు అన్యాయం చేసినట్లుగా ఉంది. కనుక మా పార్టీ నిరస న తెలియజేస్తున్నది..

శ్రీ గుమ్మడి నర్సయ్య:– ప్రతిపక్షాలు కానీ, మిత్రపక్షమైన బిజెపి కానీ ఎంత చెప్పినా ఇంత మొండిగా ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు, ప్రైవేటైజేషన్ కొరకు ఆలోచించడం చాలా విచారకరం. దీని వల్ల రైతాంగానికి పెద్ద నష్టం.. కనుక ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరస నగా వాకౌట్ చేస్తున్నాను.

(సిపిఐ (ఎమ్ఎల్) సభ్యుడు వాకౌట్ చేశారు)..

మేడమ్ స్పీకర్:– నేను సభను రేపు ఉదయం8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి 8.9.2000 ఉదయం 8.30 గంటలకు సమావేశం అగుటకు గాను మధ్యాహ్నం 2.30 గంటలకు వాయిదా పడినది)

,,,,